

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 118 పేజీలు : 10+4 వెల : 6.50

**జూన్ 10 తర్వాతే తెలుగు రాష్ట్రాల్లో రుతుపవనాలు**

**రాహుల్‌కు పాస్‌పోర్టు.. నేడు అమెరికా పయనం**

5లో

## వచ్చే పాతికేళ్లు అమృతకాలం

# పార్లమెంటు చరిత్రలో నవశకం



కొలువుదీరిన కొత్త పార్లమెంటు



### స్పీకర్ ఆసనం వద్ద రాజదండం

**న్యూఢిల్లీ, మే 28:** సెంట్రల్ విస్టాప్రాజెక్టులోభాగంగా సుమారు 20వేల కోట్ల వ్యయంతోనిర్మించిన నూతన పార్లమెంటుభవనాన్ని ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఉదయం ఏడు గంటలకు పాత పార్లమెంటు ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద పూజలతోప్రారంభోత్సవం మొదలయింది. 7.30 గంటలకు తొలుత గణపతి హోం నిర్వహించారు. అనంతరం తమిళనాడు మఠాధీశులనుంచి స్వీకరించిన చరిత్రాత్మక రాజదండానికి సాష్టాంగ ≫2

కొత్త ప్రజాస్వామ్య సౌధం జాతికి అంకితం

**రాజదండాన్ని స్పీకర్ ఆసనం వద్ద ప్రతిష్ఠించిన ప్రధాని మోడీ**

కొత్త పార్లమెంటు తీసుకొనే నిర్ణయాలు భవిష్యత్ భారతావనికి దోహదం: పిఎం

**ఆత్మనిర్భర్ భారత్‌కుప్రతీకగా కొత్త భవనం**

**నిర్మాణ కార్మికులను ఘనంగా సత్కరించిన ప్రధాని**

**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటుభవనం నవీనభారతావని ఆకాంక్షలకు అనుగుణంగా పూర్తిచేసుకుందని, ప్రతి భారతీయుడు ఈభవనం ప్రారంభోత్సవంతో గర్వంగా భావిస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ప్రధానిమోడీ ఆదివారం కొత్త పార్లమెంటు ≫2



## ఇది మోడీకి పట్టాభిషేకమా?

### ఏదో సింహాసనం అధిష్ఠిస్తున్నట్లు ఆ సంబరమేమిటి?: రాహుల్ ఎద్దేవా

**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని ప్రధాని మోడీ తనకు పట్టాభిషేక మహోత్సవంగా భావిస్తున్నారని ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్ గాంధీ ఎద్దేవాచేసారు. ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఏదో సింహాసనం అధిష్టిస్తున్నంతగా మోడీ హడావిడిచేస్తున్నారని విమర్శించారు. పార్లమెంటుభవనం అంటేనే ప్రజల వాణి కేంద్రం అని అర్థమన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమష్ తన తాజా ట్వీట్‌లో నియంతవైఖరిని సొంతంచేసుకున్న ప్రధానమంత్రి పార్లమెంటరీ వ్యవస్థ విధానాలనే ద్వేషించే నాయకుడు తానుమాత్రమే ఉండాలని భావిస్తున్నారని, రాజ్యాంగంలోనే అత్యున్నత స్థానంలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ప్రారంభోత్సవాన్ని అడ్డుకుని తానే స్వయంగా ప్రారంభించాలనుకోవడం తన నియంతృత్వ వైఖరికి నిదర్శనమని ≫2




## అహ్మదాబాద్‌లో భారీ వర్షం..

# ఫైనల్ రిజర్వుడే

### అదీ సాధ్యం కాకుంటే టేబుల్ టాపర్‌దే టోర్నీ

**అహ్మదాబాద్, మే 28:** ఐపిఎల్2023 సీజన్ ముగింపుదశలో ఫైనల్‌మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. నరేంద్రమోడీ స్టేడియంలో లక్షలాది మంది అభిమానులమధ్య ఉత్కంఠగా సాగే ఫైనల్ మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు చేసి మ్యాచ్ రెడీ అవుతున్నదనుకుంటున్న సమయంలో భారీ వర్షం కురిసింది. రాత్రి పదిన్నర గంటలు దాటినా వర్షం కురుస్తూనే ఉంది. వర్షం ఏమాత్రం తగ్గినా మ్యాచ్‌ను ప్రారంభించేందుకు నిర్వాహకులు కసరత్తులు చేస్తూనే ఉనాన సాయంత్రంనుంచి ≫7



# మహామనిషి ఎన్టీఆర్





ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తలసాని, బాలకృష్ణ

### శతజయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మంత్రి తలసాని, బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే28:** శకపురుషుడు ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకుని ఆయనకు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. తెలుగు ప్రజల రాముడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాళులర్పించారు. ఆదివారం ఎన్టీఆర్ ఘాట్‌లోని ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆదర్శనీయుడని, యుగపురుషుడని చెప్పారు. రాజకీయ నాయకుడిగా, సినీ నటుడిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న మహనీయులని కొనియాడారు. చరిత్రలో ఎన్నటికీ మరువలేని మహా మనిషి అని చెప్పారు. తెలుగుజాతి గొప్పదనాన్ని యావత్ ప్రపంచానికి చాటిన గొప్ప నేత ఎన్టీఆర్ అని తెలిపారు. ఆయన శతజయంతిని ఎంతో గొప్పగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెల్లవారు జామున ఎన్టీఆర్ ఘాట్‌కి చేరుకున్న బాలయ్య... ఘాట్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ శత జయంతిని తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకుంటున్నాం. ఆయన సినిమాల్లోనే కాదు... ≫2



గాంధీభవన్ వద్ద ఆదివారం కాంగ్రెస్ నేతల సత్యాగ్రహదీక్ష దృశ్యం

## ఆదివాసి బిడ్డకు అవమానమే!

### రాష్ట్రపతి ముర్మును కొత్త పార్లమెంటు ప్రారంభానికి పిలవకపోవడంపై నిరసన

**గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ నేతల సత్యాగ్రహ దీక్ష**

**హైదరాబాద్ మే 28 ప్రభాతవార్త:** ఆదివాసి బిడ్డ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి పిలువకుండా అమానించారని కాంగ్రెస్ నేతలు నిరసన దీక్ష చేపట్టారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి రాష్ట్రపతి ముర్మును అవమానించారని, ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు గాంధీభవన్ ముందు సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. మధ్యాహ్నం 1గంటకు బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ కాంగ్రెస్ ఆదివాసి సెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ దేశంలో ఏం జరుగుతుందన్ని ఈ రోజులు మనం ఆలోచింగలన్నార. కొత్త పార్లమెంటు భవన ప్రారంభం అనేది రాజ్యాంగ ప్రకారం చేయాల్సి ఉంటుందని, అలా జరగడం లేదన్నారు. పార్లమెంటు ప్రారంభోత్సవం చేసే హక్కు కేవలం రాష్ట్రపతికి ఉంటుందన్నారు. కానీ అలా చేయించటం లేదన్నారు. ఒక మహిళా అనే ఉద్దేశ్యంతోటో, ఒక గిరిజన మహిళా అవ్వడం చేతనో ఇలా చేస్తున్నారన్నారు. బిజెపి భారత రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని మను ధర్మశాస్త్రాన్ని అమలు చేస్తుందన్నారు. రాజదండం అనేది ప్రజాస్వామ్యానికి నిదర్శనం అవుతుందా అంటూ ప్రశ్నించారు. రాజరిక వ్యవస్థ వద్దు, ప్రజాస్వామ్యం కావాలని అని అందరూ ఒకే తాటిపై రావాలన్నారు. రాజదండం అనేది ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతుందన్నారు. అశోకచక్రం, అశోక సింబల్‌ను పక్కకు పెట్టి రాజదండం ఎందుకు తీసుకుని వస్తున్నారని ప్రశ్నించారు. బిజెపి, మోడి దేశాన్ని ఎటూ వైపుకు తీసుకుని వెళ్తున్నారన్నారు. దేశాన్ని పెట్టుబడిదారులకు, వ్యాపారవేత్తలకు కట్టబెడుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని తీసివేసి మెల్లిమెల్లిగా రాజరిక పద్ధతిలో తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాములు నాయక్ మాట్లాడుతూ గతంలో అంతరాని తనం, ఎస్సీలకు ఉంటుందని విన్నాం. అదికూడా ఊర్లలో, కానీ ఇప్పుడు చూస్తున్నామన్నారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు బిజెపి కూడా చేస్తున్నారన్నారు. పార్లమెంటు భవన్ ప్రారంభించడం అనేది రాష్ట్రపతి చేయాలి, కానీ రాష్ట్రపతి ఒక గిరిజన మహిళా అనే ఉద్దేశ్యంతో మీరు ఈ విధంగా చేస్తారా అన్నారు. 125 అడుగుల విగ్రహం పెట్టారని సంతోషం వ్యక్తం చేశామని, కానీ సచివాలయానికి వాస్తుకు బరువు ఉండాలన్న ఉద్దేశ్యంతో ≫2

## జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగం నేడే



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్

### షార్‌లో విజయవంతంగా కౌంట్‌డౌన్

**సోమనాథ్‌తో పాటు ఇస్రో శాస్త్రవేత్తలంతా షార్‌లోనే**

**శ్రీహరికోట (తడ), మే 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జిఎస్ఎల్‌వి రాకెట్‌ను గురితప్పకుండా ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం ఉదయం 10.42 గంటలకు జిఎస్ఎల్‌వి ఎఫ్12 పేరుతో నిర్మితమైన రాకెట్‌ను శాస్త్రవేత్తలు ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ద్వారా భారతీయ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 01ని అంతరిక్షంలోకి జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. 2021 ఆగస్టు 12న జిఎస్ఎల్‌వి ఎఫ్10 రాకెట్ వైఫల్యం చెందింది. అనంతరం ఇస్రో శాస్త్రవేత్తలు వివిధ రకాల రాకెట్లను తయారు చేసి శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. అయితే జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను మాత్రం 22 మాసాల అనంతరం ప్రయోగిస్తుండటం విశేషం. ఇస్రో శాస్త్రవేత్తలకు మొదటి నుంచి జిఎస్ఎల్‌వి తరహా రాకెట్లు కొంత ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. 2001లో మొదలైన ఈ సిరీస్ గత 22 ఏళ్లుగా కేవలం 15 రాకెట్లను మాత్రమే తయారు చేశారంటే ఇవి ≫2

# 'టాపర్ల' లోగుట్టు!




### ఎఇ, డిఎఒ, ఎఒ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరీక్షపై పోలీసులు నజర్

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో జనవరిలో జరిగిన నాలుగు పరీక్షల్లో ఎ క్కువ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన అభ్యర్థులపై ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు దృష్టి సారించారు. ఈ కేసు విచారణలో భాగంగా ఆర్థికశాఖలోని డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డిఎఓ) పరీక్షలో టాపర్లుగా నిలిచిన పలువురి పాత్రపై అందిన సమాచారంపై విచారణ చేయగా ఇందులో కొందరు నిందితులుగా తేలడంతో సిట్ అధికారులు ఆశ్చర్యపోయారు. ఈ పరీక్షలో టాపర్లుగా నిలిచిన వీరు సిట్ అధికారుల చిన్నపాటి ప్రశ్నలకు తత్తరపాటు సమాధానాలతో నీళ్లు మింగడంతో వీరిని నిందితులుగా తేల్చిన సిట్ అధికారులు పక్కా ఆధారాలతో అరెస్టు చేశారు. దీంతో ఈ స్కాం వెలుగు చూడక ముందు జరిగిన ఎఈ, డిఎఓ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, వ్యవసాయ అధికారుల (ఎఓ) భర్తీకి సంబంధించి పరీక్షరాసి అత్యధిక మార్కులు సాధించిన అభ్యర్థులను విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో కొందరు కచ్చితంగా నిందితులయి వుంటారని, వీరంతా ప్రశ్నా పత్రం స్కాంలో నిందితులుగా వున్న ఎవరో ఒకరి వద్ద నుంచి ప్రశ్నా పత్రాన్ని కొని బాగా చదివి పరీక్ష రాసివుంటారని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ స్కాంలో కొత్తగా తెరపైకి వచ్చిన వరంగల్‌కు చెందిన విద్యుత్ శాఖ డిఈ పాత్రపై సిట్ అధికారులకు కీలకఆధారాలు లభించినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఇతన్ని అరెస్టు చేసే వీలుందని తెలిసింది. చిక్కడపల్లిలో కోచింగ్ కేంద్ర నిర్వాహకుడు కూడా అయిన ఇతను డిఎఓతో పా టు ఎఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని తన కోచింగ్ కేంద్రంలో శిక్షణ పొందిన వారికి అందించినట్లు సిట్‌కు ఆధారాలు లభించినట్లు సమాచారం. రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలను చిదిమేసిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో నిందితుల జాబితా పోలీసులు ఊహించినదానికంటేఎక్కువగా వుండే ≫2

## ప్రభుత్వ కాలేజీలకు సెలవులు

# ప్రైవేటుకు 'అడ్మిషన్లు'

### ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు ఒకేసారి లాగిన్ ఇచ్చిన అధికారులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఆతెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు ఇచ్చారు.. కానీ ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఇది ఎలా ఉందంటే.. తాళం వేసితిని.. గొళ్లెం మరిచితిని అన్నట్టుగా ఉంది ఇంటర్ బోర్డు పరిస్థితి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ నెల 12న ఇంటర్ బోర్డు షెడ్యూల్‌ను జారీ చేసింది. ఈ నెల 15 నుంచి అడ్మిషన్లను ప్రారంభించుకోవడానికి అనుమతించింది. జూన్ 30 వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని షెడ్యూల్‌లో ఇంటర్ బోర్డు పేర్కొంది. అయితే ఇంటర్ బోర్డు షెడ్యూల్ ప్రకటించిన సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు కొనసాగుతున్నాయి. ఈ నెలాఖరు వరకు వేసవి సెలవులు కొనసాగుతాయి. ప్రస్తుతం వేసవి సెలవులు కొనసాగుతుండటంతో రాష్ట్రంలో ఉన్న 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు జరగడం లేదు.. కానీ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో మాత్రం అడ్మిషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మే 31 వరకు వేసవి సెలవులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ప్రిన్సిపాల్, లెక్చరర్లు, సిబ్బంది ఎవరు హాజరు కావడం లేదు. దీంతో ఎవరైనా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరాలనుకున్న అక్కడ అడ్మిషన్ ఇవ్వడానికి ప్రస్తుతం ఎవరూ లేరు కాబట్టి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు జరగడం లేదు. కానీ ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో మాత్రం అడ్మిషన్ల కోసం అదనంగా సిబ్బందిని నియమించుకొని మరీ అడ్మిషన్లను తీసుకుంటున్నారు. ప్రైవేటు కాలేజీలకు కూడా వేసవి సెలవులు ఉన్నప్పటికీ యాజమాన్యాలు చెప్పడంతో సిబ్బందితోపాటు కొందరు లెక్చరర్లు కూడా కాలేజీలకు అడ్మిషన్ల కోసం వస్తున్నారు. కానీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మాత్రం వేసవి సెలవులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీలతోపాటు.. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు కూడా అప్పుడే లాగిన్ ఐడీని ≫2





కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి హాజరైన మాజీ ప్రధాని దేవేగౌడ తదితరులు

# చరిత్రలో నవశకం

≫ భవనం ప్రారంభించిన రాజదండాన్ని లోక్‌సభ స్పీకర్ ఆసనం పక్కనే ప్రతిష్ఠింపచేసారు. అనంతరం కొత్తపార్లమెంటు భవనంలో హాజరయిన ప్రముఖులనుద్దేశించి ఆయన మాట్లాడారు. కొత్తపార్లమెంటుభవనం ముందు ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ప్రారంభించి అధికారికంగా భవనాన్ని ప్రారంభించినట్లుప్రకటించారు. భారత్ ప్రజాస్వామ్య దేశం మాత్రమే కాకుండాప్రజాస్వామ్యానికి తల్లివంటిదని ఆయన అన్నారు. కొత్త భవనం ఆత్మనిర్భర్‌భారత్‌కు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కొత్తభవనంలో తీసుకున్న నిర్ణయాలు ఇపుడు భవిష్యత్ భారతావని అభివృద్ధికి దోహదంచేస్తాయన్నారు. భారత్ అభివృద్ధి ఇకపై ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. నెమలితరహాలో రూపొందించిన పార్లమెంటు లోక్‌సభ హాలులో హాజరయిన ప్రముఖులనుద్దేశించి మోడీ మాట్లాడారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో దేశం కొన్ని అడ్డంకులు ఎదుర్కొందని, ఈరోజువాటన్నింటినీ అధిగమించి ముందుకుపోతున్నామన్నారు. దేశంలోని 140 కోట్ల ఆకాంక్షలకు ప్రతీకగా కొత్త పార్లమెంటుభవనం నిలుస్తుందన్నారు. భారత్ చిత్తశుద్ధి, అంకితభావం ఎలాంటిదో ప్రపంచానికి శక్తివంతమైన సందేశం ఇచ్చామని అన్నారు. భారత్ అభివృద్ధితోనే ప్రపంచ ప్రగతి ముడిపడి ఉంటుందన్నారు. రాజదండం అంశాన్ని ప్రస్తావించినమోడీ బ్రిటిషర్లనుంచి అధికారాలను బదలీకి ప్రతీకగా రాజదండం నిలిచిందని, ఇపుడు ఈ పవిత్ర దండానికి సముచిత గౌరవం లభించిందన్నారు. చోళుల పాలనలో రాజదండాన్ని కర్తవ్యబోధన మార్గదర్శిగా భావించేవారని, సేవా మార్గానికి ప్రతీకగాను, జాతీయతాభావానికి చిహ్నంగాను భావించేవారని మోడీ పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్యం మనకు స్ఫూర్తినిస్తుందని, మన రాజ్యాంగం మనకు పరిష్కారవేదికగా నిలుస్తుందని,పార్లమెంటు ఈ పరిష్కార వేదికగా నిలుస్తుందని మోడీ అన్నారు.పాతకొత్తల మేలుకలియకకు చిహ్నంగా ఈ కొత్త భవనం కాంప్లెక్స్ నిలుస్తుందన్నారు. పార్లమెంటుభవనంలో నిర్మాణం పరంగా సుమారు 60 వేలమందికి ఉపాధికలిగిందని, కాంప్లెక్స్‌లో నిర్మించిన డిజిటల్ గ్యాలరీని ఆ కార్మికులకే అంకితంచేస్తున్నట్లుప్రకటించారు. 1250 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో ఈభవనం రెండున్నరేళ్ల రికార్డు వ్యవధిలోనిర్మించడంజరిగిందని మోడీ ప్రకటించారు. పంచాయత్ భవనాలనుంచి పార్లమెంటు కాంప్లెక్స్ వరకూ మా అంకితభావం చిత్తశుద్ధిలో అదే తీరు ప్రస్ఫుటం అవుతుందనిమోడీ పేర్కొన్నారు. మనకు రాబోయే 25 ఏళ్లఅమృతకాలమని ఈ కాలంలోనే భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ భవనంలో తీసుకునే ప్రతి నిర్ణయం భారత్ ప్రకాశవంతమైన భవిష్యత్తుకు మార్గం వేస్తుందని, నిరుపేదలు,దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు, దివ్యాంగుల సాధికారతకు మార్గం వేస్తుందని మోడీ అన్నారు. ఈ భవనంలోని ప్రతి గోడ, ప్రతి ఇటు కూడా నిరుపేదల సంక్షేమానికి గుర్తుగా నిలుస్తాయన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనంగా నిలుస్తుందని మోడీ పేర్కొన్నారు.



**ముందుగా గణపతి హోమం**

అంతకుముందు ఉదయం ఏడు గంటలకే ప్రధానిమోడీ సాంప్రదాయ దుస్తుల్లో ఒకటవ నంబరు గేట్‌నుంచి లోపలికి రాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్వాగతం పలికారు. వేదమంత్రోచ్ఛారణలమధ్య కర్ణాటక శృంగేరి మఠం ఆచార్యులు వెంటరాగా ప్రధాని గణపతి హోమం నిర్వహించారు. తమిళనాడులోని వివిధ మఠాధీశులనుంచి ఆశీస్సులుపొందినతర్వాత రాజదండం వారినుంచి స్వీకరించారు ఆతర్వాతనే రాజదండాన్ని వెంటతీసుకుని ప్రదర్శనగా నాదస్వరం మేళతాళాలతో వేద మంత్రోచ్ఛారణలమధ్య కొత్త పార్లమెంటు భవనంలోనికి వెళ్లి స్పీకర్ ఛాంబర్‌కు కుడివైపున ఈ రాజదండాన్ని అమర్చారు. ఈ కొత్తభవనం సాధికారత, కలలకు సాధికారత లభించే దిశగా నిర్మాణం జరిగిందని, ఈ భవనంలో తీసుకున్న నిర్ణయాలన్నీ కూడా భవిష్యత్ భారత్ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ నిర్మాణంలో పాలుపంచుకున్న కొందరు కార్మికులు ప్రధానిని శాలువలతో సత్కరించారు. టాటాప్రాజెక్టున్స ఈ భవనాన్ని నిర్మించింది. పార్లమెంటులోనిర్మాణం అయిన రాజ్యాంగహాలు భారత ప్రజాస్వామ్య వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుంది.ఎంపిలాంజ్, లైబ్రరీ, వివిధ కమిటీల చాంబర్లు, భోజనశాలలు, విశాలమైన పార్కింగ్ ప్రాంతం అన్నింటినీ కట్టుదిట్టంగానిర్మించారు. ఈ భవనానఇన 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలోనిర్మించారు. మూడుప్రధాన గేట్లు, జ్ఞానద్వార్, శక్తిద్వార్, కర్మద్వార్‌లుగా నిర్మించారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:28/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 561362
2nd Prize Rs.7000/- 31081
3rd Prize Rs.3500/-
02632 23176 25141 28936 34522
52319 61635 80629 86389 93449
4th Prize Rs.200/-
0118 0617 0784 1874 3548 5181 5440
6355 8354 8870
5th Prize Rs.100/-
0028 1458 1572 2919 2944 2984 4600
6785 7612 9257
6th Prize Rs.50/-
0315 1576 2551 3748 4917 7239 8857
0424 1580 2578 3910 4951 7357 8886
0493 1732 2741 3965 5033 7488 8937
0524 1757 2841 4034 5454 7626 8995
0577 1768 2893 4070 5537 7959 9052
0584 1845 2929 4206 5763 8055 9055
0655 1883 3007 4340 5935 8195 9363
0812 1921 3271 4351 5990 8421 9375
0994 2052 3293 4368 6021 8439 9829
1015 2064 3319 4436 6196 8443 9960
1044 2159 3431 4446 6334 8497
1229 2190 3448 4500 6476 8578
1288 2368 3497 4549 7009 8720
1328 2432 3505 4574 7075 8765
1516 2460 3533 4621 7235 8787

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 489248
2nd Prize Rs.7000/- 80631
3rd Prize Rs.3500/-
09398 19852 21607 55415 59759
60098 65544 76430 78222 97281
4th Prize Rs.200/-
0057 0379 1824 1902 2893 5591 6806
7583 7596 9499
5th Prize Rs.100/-
0346 1347 1970 2506 6881 6944 7423
7911 8856 9342
6th Prize Rs.50/-
0014 1606 3431 4765 6302 7602 8698
0055 1756 3487 4839 6463 7615 8749
0251 1781 3495 4877 6578 7620 8894
0264 1836 3592 5073 6679 7630 9079
0439 2160 3709 5084 6704 7793 9133
0444 2376 3721 5132 6865 8014 9177
0669 2422 4049 5376 7005 8088 9244
0702 2598 4097 5479 7016 8097 9539
0756 2617 4238 5690 7123 8137 9775
0913 2722 4262 5699 7205 8149 9876
0939 2732 4278 5812 7262 8192
1164 3254 4291 5934 7360 8237
1289 3307 4328 6083 7462 8567
1440 3378 4606 6126 7549 8659
1498 3418 4693 6147 7553 8682

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:28/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 233954
2nd Prize Rs.7000/- 12303
3rd Prize Rs.3500/-
03349 16684 21110 22623 24841
61195 66437 69245 69458 95398
4th Prize Rs.200/-
1135 3901 4350 4594 5456 6403 6652
9234 9803 9897
5th Prize Rs.100/-
0220 0902 3634 4222 4494 6268 6714
7115 8425 9618
6th Prize Rs.50/-
0006 1420 2877 4593 6433 7852 8835
0062 1436 2939 4730 6439 7882 9001
0070 1642 3011 4762 6658 7996 9148
0094 1684 3264 4914 6845 8020 9167
0132 1819 3432 5135 6920 8062 9370
0806 1822 3546 5380 6966 8121 9390
0868 1918 3597 5469 7137 8213 9542
0869 2004 3700 5541 7166 8219 9609
0897 2069 3831 5762 7290 8351 9694
1027 2092 3878 6078 7314 8368 9938
1079 2169 3955 6080 7462 8414
1121 2355 4060 6169 7476 8442
1321 2363 4359 6217 7630 8468
1347 2632 4475 6240 7637 8650
1409 2833 4553 6281 7657 8780

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 512489
2nd Prize Rs.7000/- 03255
3rd Prize Rs.3500/-
11229 15392 17283 31430 35544
36275 44900 70710 87530 97765
4th Prize Rs.200/-
0490 0656 0942 2944 4124 5990 8240
8989 9488 9752
5th Prize Rs.100/-
0020 1182 1546 1910 2806 8060 8476
9509 9619 9872
6th Prize Rs.50/-
0117 1794 3923 5531 6623 7776 9310
0209 2007 3945 5702 6648 8065 9576
0212 2106 3954 5765 6668 8098 9625
0476 2329 3989 5856 6850 8211 9665
0765 2454 4098 5970 6931 8285 9712
0831 2699 4222 6003 6969 8308 9726
0849 2739 4257 6011 6977 8417 9784
1151 2753 4466 6039 7247 8468 9809
1197 2763 4628 6161 7250 8578 9879
1205 3025 4754 6277 7270 8673 9903
1275 3107 4781 6278 7469 8896
1410 3134 4930 6357 7513 8943
1499 3438 5026 6429 7540 9089
1643 3694 5293 6480 7561 9093
1747 3886 5363 6486 7643 9161

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:28/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 553370
2nd Prize Rs.7000/- 38902
3rd Prize Rs.3500/-
09042 26158 26799 34771 38017
45500 48554 68201 83513 97867
4th Prize Rs.200/-
0852 1245 4047 5127 5331 5379 5768
6782 7958 9715
5th Prize Rs.100/-
0407 0835 2315 3162 3441 3974 5901
8180 8776 9135
6th Prize Rs.50/-
0080 1705 3308 4720 5771 7192 8980
0178 1708 3320 4948 5866 7260 9102
0290 1761 3410 5073 5884 7294 9150
0403 1816 3424 5084 6022 7319 9195
0520 2171 3496 5102 6128 7388 9262
0541 2231 3673 5230 6233 7424 9294
0759 2286 3701 5318 6290 7456 9408
0761 2411 3769 5319 6296 7534 9433
0782 2463 3853 5342 6404 7726 9465
0851 2472 3916 5449 6435 7814 9709
0875 2501 3938 5534 6446 7950
0978 2881 4018 5604 6662 8569
1151 2912 4071 5632 7086 8654
1193 3149 4345 5741 7095 8660
1257 3230 4366 5770 7105 8700

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 138681
2nd Prize Rs.7000/- 52321
3rd Prize Rs.3500/-
11859 12937 22514 23401 36022
49740 84903 88293 94251 99035
4th Prize Rs.200/-
3197 4319 4343 5528 5616 6238 6786
7099 8921 9711
5th Prize Rs.100/-
0501 2807 3214 4008 4712 5091 5248
5546 8503 8924
6th Prize Rs.50/-
0045 1393 3131 5003 5920 7438 9222
0080 1443 3170 5066 5932 7489 9390
0347 1452 3266 5086 5981 7563 9447
0400 1477 3364 5253 6115 7571 9533
0497 1669 3438 5356 6265 7685 9630
0770 2316 3453 5406 6291 7690 9650
0854 2399 3748 5541 6448 7826 9695
0903 2424 4110 5544 6851 8136 9765
0922 2549 4140 5558 6894 8186 9773
0966 2603 4324 5631 7093 8387 9931
1028 2633 4447 5639 7187 8478
1125 2849 4451 5641 7258 8758
1279 2872 4701 5677 7322 8765
1305 3025 4777 5838 7323 8774
1367 3094 4781 5918 7404 9098

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:28/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 998183
2nd Prize Rs.7000/- 89906
3rd Prize Rs.3500/-
09463 24409 41150 44307 46541
50913 58116 58517 60674 74755
4th Prize Rs.200/-
0038 0434 2878 3646 4851 7441 8231
8387 9059 9814
5th Prize Rs.100/-
0874 0930 1804 2952 5135 5529 5597
6039 6656 9534
6th Prize Rs.50/-
0125 1631 2695 4547 6275 7967 9160
0140 1639 3053 4806 6300 8174 9181
0307 1707 3363 4952 6351 8259 9185
0444 1782 3416 5081 6424 8437 9348
0600 1794 3444 5131 6436 8478 9391
0862 1940 3469 5153 6524 8557 9443
0872 1950 3560 5198 6653 8574 9460
1060 2036 3583 5242 6765 8631 9613
1119 2153 3848 5461 6826 8771 9712
1137 2256 3854 5558 6857 8789 9796
1214 2286 3901 5665 6872 8826
1351 2335 3905 5707 7147 8898
1395 2581 3968 5840 7185 8923
1480 2611 4202 5968 7280 9040
1615 2636 4523 5986 7701 9042

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 639627
2nd Prize Rs.7000/- 93979
3rd Prize Rs.3500/-
05108 30425 31229 36814 37999
46009 68787 83846 88182 98720
4th Prize Rs.200/-
3612 4446 5134 5524 5905 6115 7775
8483 9080 9594
5th Prize Rs.100/-
0074 0819 1300 2948 4518 8735 9096
9368 9426 9936
6th Prize Rs.50/-
0066 1825 2753 4106 5987 7554 9115
0231 1886 2772 4322 6025 7853 9222
0241 1962 2815 4355 6038 8006 9223
0471 1998 2879 4783 6148 8091 9333
0522 1999 2981 4961 6268 8113 9442
0595 2059 3031 4980 6380 8199 9514
0924 2067 3079 5002 6907 8452 9536
1108 2097 3086 5074 6993 8456 9565
1260 2156 3221 5137 7052 8517 9797
1331 2364 3404 5172 7083 8613 9941
1333 2443 3424 5268 7120 8667
1554 2467 3539 5432 7164 8793
1646 2483 3680 5466 7333 8806
1712 2564 3714 5479 7464 8825
1737 2748 3905 5543 7544 8958

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:28/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 717547
2nd Prize Rs.7000/- 81895
3rd Prize Rs.3500/-
05007 10501 13815 22864 51411
53378 64488 66968 78516 85468
4th Prize Rs.200/-
0437 0997 1914 4524 5127 5217 5687
7023 7893 8979
5th Prize Rs.100/-
0312 1762 2666 4367 4474 4595 4739
7674 8758 9983
6th Prize Rs.50/-
0003 1775 3511 5050 6672 8065 9190
0282 2029 3516 5149 6777 8149 9298
0564 2176 3620 5165 7081 8182 9422
0689 2257 3912 5581 7094 8259 9430
0809 2365 3934 5664 7110 8469 9535
1024 2404 4182 5724 7160 8487 9538
1177 2538 4211 5860 7321 8524 9564
1216 2604 4385 5949 7338 8535 9636
1368 2736 4429 6260 7401 8645 9853
1415 2771 4479 6420 7600 8748 9989
1481 2810 4533 6434 7664 8801
1496 2950 4586 6614 7848 8827
1506 3164 4740 6621 7897 8844
1588 3240 4931 6660 7981 8861
1615 3351 4987 6662 7993 9128

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 943723
2nd Prize Rs.7000/- 59682
3rd Prize Rs.3500/-
24566 28301 33604 39366 40870
47569 52694 67730 67883 93255
4th Prize Rs.200/-
0387 1350 1374 2810 2916 4549 4727
5377 6565 7206
5th Prize Rs.100/-
0090 0436 2579 3334 3409 3537 4642
5732 7414 7537
6th Prize Rs.50/-
0188 1885 2971 4544 6315 7571 8908
0373 1920 3034 4579 6360 7579 8919
0388 1987 3049 4745 6568 7628 9161
0491 2061 3143 4897 6575 7646 9170
0665 2102 3224 4900 6586 7678 9217
0804 2178 3240 4902 6602 7704 9504
1119 2208 3306 4923 6619 7940 9518
1213 2297 3624 5013 6698 8009 9532
1229 2323 3732 5187 6849 8400 9562
1247 2470 3784 5194 6865 8496 9736
1356 2548 3982 5437 7062 8498
1589 2682 4143 5569 7136 8504
1639 2775 4144 5616 7194 8775
1654 2931 4514 5914 7390 8799
1663 2948 4528 6040 7505 8809

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:28/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 672128
2nd Prize Rs.7000/- 83436
3rd Prize Rs.3500/-
15226 26105 26644 37378 48965
59430 61424 72841 83721 94393
4th Prize Rs.200/-
2798 3638 3955 6424 7248 7758 7948
8087 9144 9914
5th Prize Rs.100/-
0694 0819 0847 1878 5982 6185 6320
6698 7706 8371
6th Prize Rs.50/-
0018 1125 3036 4271 5379 6585 8694
0162 1396 3253 4272 5438 6956 8836
0243 1582 3524 4516 5446 6974 8969
0295 2129 3584 4527 5647 6994 9042
0312 2187 3614 4812 5783 7052 9213
0402 2194 3631 4833 5999 7066 9512
0483 2246 3775 4841 6011 7194 9631
0497 2310 3853 4852 6178 7249 9652
0576 2429 3890 5129 6260 7694 9732
0657 2492 3911 5130 6284 7792 9781
0722 2688 3931 5158 6418 7993
0751 2761 4084 5212 6426 8042
0776 2896 4131 5287 6427 8140
0843 2941 4179 5338 6465 8414
1038 3006 4205 5345 6472 8563

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 214854
2nd Prize Rs.7000/- 47353
3rd Prize Rs.3500/-
14478 25745 36497 47934 58110
58682 69612 71872 82418 93401
4th Prize Rs.200/-
0318 1289 1549 2697 3033 4701 7183
7507 7843 8548
5th Prize Rs.100/-
0526 2843 4290 5136 5480 5822 5905
6350 9252 9379
6th Prize Rs.50/-
0085 2137 3532 5139 6001 7811 9161
0258 2146 3656 5150 6078 7911 9351
0739 2305 3810 5162 6492 8010 9373
0741 2376 3872 5164 6578 8099 9382
0853 2679 4086 5237 6695 8124 9465
0912 2769 4227 5240 6856 8366 9798
1195 2841 4229 5314 7073 8382 9802
1283 2933 4234 5461 7086 8407 9807
1339 3012 4473 5482 7092 8511 9890
1473 3036 4477 5572 7185 8653 9961
1649 3074 4616 5717 7535 8732
1760 3216 4849 5730 7581 8752
1857 3303 4885 5765 7621 9003
1952 3433 4985 5808 7773 9034
2087 3444 5039 5892 7783 9112

# 'టాపర్ల' లోగుట్టు!

≫ అవకాశాలు కని పిస్తున్నాయి. ఈ స్కాంలో ఇప్పటి వరకు 43 మందిని అరెస్టు చేయగా మరికొందరు అనుమానితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు. తాజాగా వెలుగులోకి వస్తున్న సమాచారం ప్రకారం ఈ స్కాంలో పేపర్ లీక్ వ్యవహారం బయటపడక ముందు ఆర్థిక శాఖలోని డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డిఎఓ)తో పాటు పలు విభాగాల్లోని ఎఈ, డ్రగ్ కంట్రోల్ బోర్డులోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్, వ్యవసాయ శాఖలోని వ్యవసాయ అధికారుల (ఎఓ) పోస్టుల కోసం గత జనవరిలో పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో ప లువురు అభ్యర్థులు 90 శాతం అంతకు పైగా మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఒకవేళ ఈ స్కాం వెలుగుచూడకుండా వుంటే వీరందరు సర్కారు కొలువులు పొ ందేవారు. అయితే ఈ స్కాంలో సూత్రధారులైన టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగులు ప్రవీణ్, రాజశేఖర్‌లు తమకు పరిచయస్తులైన రేణుకా రాథోడ్, ఆమె భర్త డాక్యా నాయక్‌లకు ఎఈ, డిఎఓ, ఏఓ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పరీక్ష ప్రశ్నా పత్రాలు అమ్మినట్లు తేలింది. మొదట ఎఈ ఆ తరువాత డిఎఓ ఆ తరువాత మిగతా పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు తేలడం సంచలనం రేపింది.

అయితే ఇప్పటి వరకు ఎఈ, డిఎఓ ప్రశ్నా పత్రాలే లీక్ అయినట్లు అధికారికంగా ప్రకటించినా మిగతా రెండు పరీ క్షల ప్రశ్నా పత్రాలు కూడా లీక్ అయినట్లుగా తేలిందని సమాచారం. ఈ క్రమంలోనే డిఎఓ, ఎఈ పరీక్షల్లో టాపర్లుగా వున్న కొందరిని అనుమానంతో విచారించగా వా రు నిందితులుగా తేలడం సిట్ అధికారులను షాక్‌కు గురిచేసింది. దీంతో మిగతా రెండు పరీక్షల్లో టాపర్లుగా వున్న వారిని సైతం ఇదేరీతిన విచారించేందుకు వారు సిద్ద మవుతున్నారు. వీరిలో కచ్చితంగా కొందరు నిందితులుగా వుండే అవకాశాలున్నాయని సిట్ అధికారులు భావిస్తున్నారు,

**విద్యుత్ శాఖ డిఈ అరెస్టుకు రంగం సిద్ధం**

ఇదిలావుండగా ఈ స్కాంలో కొత్తగా తెరమీదకు వచ్చిన మరో వ్యక్తి వరంగల్‌కు చెందిన విద్యుత్ శాఖ డిఈ. ఇతను చిక్కడపల్లిలో కోచింగ్ కేంద్రాన్ని నడుపుతూ నిరు ద్యోగులకు సర్కారీ కొలువులు సాధించేందుకు శిక్షణ ఇస్తున్నాడు. ఈ క్రమంలో ఇతను ఈ స్కాంలో మొదట అరెస్టయిన కొందరు నిందితుల నుంచి డిఎఓ, ఎఈ పరీక్షల ప్రశ్నా పత్రాలను కొనుగోలు చేసి, తన వద్ద శిక్షణ పొందుతున్న వారిలో కొందరికి డబ్బులు తీసుకుని ప్రశ్నలను ముందుగానే చెప్పి వారికి మంచిగా తర్ఫీదు ఇచ్చాడని సి ట్ అధికారులు తేల్చినట్లు సమాచారం. ఇతని కోచింగ్ కేంద్రంలో శిక్షణ పొంది డిఎఓ పరీక్ష రాసిన కొందరు ఈ స్కాంలో తాజాగా అరెస్టవదంతో డిఈ కూడా అరెస్టు చేసే వీలుందని తెలిసింది.

# కాలేజీలకు సెలవులు ప్రైవేటుకు 'అడ్మిషన్లు'

≫ ఒకేసారి ఇచ్చారు. దీంతో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో చేరిన విద్యార్థుల వివరాలను వెంటనే వారు ఇంటర్ బోర్డుకు పంపించనున్నారు. అలా విద్యార్థుల వివరాలను ఇంటర్ బోర్డుకు పంపిస్తే .. ఆ విద్యార్థి ఒకవేళ కాలేజీ మారాలనుకున్న ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంది. విద్యార్థి తాను కాలేజీ మారాలనుకుంటున్నాను తన సర్టిఫికెట్లను ఇవ్వమని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలను అడిగితే వారు.. తాము అప్పుడే ఇంటర్ బోర్డుకు వివరాలను పంపించామని.. కాలేజీ మారడానికి వీలు లేదని చెబుతారు. దీంతో విద్యార్థులు తప్పనిసరిగా అదే కాలేజీలో కొనసాగాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో ముందుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల వారికి లాగిన్ ఐడీలు ఇచ్చే వారు. ప్రైవేటు కాలేజీలకు కొంత ఆలస్యంగా ఇచ్చే వారు.

ఎందుకంటే ప్రైవేటు కాలేజీల్లో చేరిన విద్యార్థులు ఇతర కాలేజీలకు వెళ్లాలనుకున్న వారు.. లేదా కాలేజీల్లో చేరిన తరువాత ఫీజులను చెల్లించలేని వారు అంతకంటే తక్కువ ఫీజు ఉన్న ప్రైవేటు కాలేజీల్లోనో లేదంటే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనో చేరే వారు.

కానీ ఈ ఏడాది ఒకేసారి ఇటు ప్రభుత్వ, అటు ప్రైవేటు జూనియర్ కాలేజీలకు లాగన్ ఐడీలు ఇవ్వడంతో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో చేరిన విద్యార్థుల వివరాలను వారు వెంటనే ఇంటర్ బోర్డు పంపిస్తే.. అక్కడి నుంచి తిరిగి వారి వివరాలను డిలిట్ చేయాల్సి న పరిస్థితులు ఉంటాయి. ఇంత ప్రాసెస్ చేయడానికి ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ఇష్టపడవు. దీంతో ప్రైవేటు కాలేజీల్లో చేరిన విద్యార్థులు తప్పనిసరిగా అదే కాలేజీల్లో కొనసాగాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రభుత్వ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదు..

రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమై 2 వారాలు గడిచినా ఇప్పటి వరకు ఒక్క అడ్మిషన్ కూడా అయినట్టు లేదు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎన్ని అడ్మిషన్లు అయ్యాయని ఇంటర్ విద్య కమిషనర్‌ను వార్త ప్రతినిధి ఫోన్‌లో సంప్రదించగా.. సంక్షిప్త సమాచారం ద్వారా ప్రశ్నించినప్పటికీ సమాధానం ఇవ్వలేదు.

# ఇది మోడీకి పట్టాభిషేకమా?

≫ పేర్కొన్నారు. ఇక రాహుల్‌తోపాటే అనేకమంది ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా మోడీ వైఖరిని దుయ్యబట్టారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవంపై మోడీ వైఖరిని విమర్శించారు. రాష్ట్రీయ జనతాదళ్ అధినేతలు మాట్లాడుతూ కొత్తపార్లమెంటుభశనం మొత్తం ఒక శవపేటికలా రూపొందించారని ఆరోపించారు. దీనిపై బిజెపి తీవ్రంగా ప్రతిఘటిస్తూ 2024లో ప్రజలు ఆపార్టీని పూర్తిగా శవపేటికలోనికే మార్చేసారని దుయ్యబట్టింది.

ఈ ట్విట్టర్‌పోస్టుచేసిన వారిని దేశద్రోహంనేరం కింద అరెస్టుచేయాలని డిమాండ్‌చేసారు. సమాజ్‌వాదిపార్టీ నేత స్వామిప్రసాద్‌మౌర్య మాట్లాడుతూ కేవలం మతఛాందసవాదంతో ఉన్న బ్రాహ్మణ గురువులను మాత్రమే ఈ రాజదండం ప్రతిష్టాపనకు ఆహ్వానించారని దుయ్యబట్టారు. అధికార బదలీకింద ఈ రాజదండాన్ని చివరి గవర్నర్‌జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ నాటిప్రధానికి ఇచ్చారన్న లిఃతపూర్వక సాక్ష్యం ఏదైనా ఉందా అని పట్టుబట్టారు. సిరాజగోపాలాచారి, జవహర్‌లాల్‌నెహ్రూ, సిరాజగోపాలాచారిలమధ్య జరిగిన అధికారబదలీ రాజదండం ఇవ్వడంద్వారానే జరిగిందనడానికి ఆధారాలు ఏమీలేవన్నారు.

# మహామనిషి ఎన్టీఆర్

≫ రాజకీయ రంగంలోనూ అగ్రగామిగా వెలుగొందరాని తెలిపారు. ఆయన కుమారుడిగా జన్మించడం నా అదృష్టంగా భావిస్తున్నా అని ఆయన పేర్కొన్నారు. అనంతరం సుమారు ఆరున్నర గంటలకి ఘాట్‌కి చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్... ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి కొద్దిసేపు కూర్చున్నారు. నందమూరి రామకృష్ణ, తారకరత్న కుటుంబ సభ్యులు, దగ్గుబాటి పురందేశ్వరి, వెంకటేశ్వరరావు దంపతులు ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనుడని కొనియాడారు. ప్రజాసేవ కోసం పదవిని స్వీకరించిన మహనీయుడు ఎన్టీఆర్ అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నటుడు రాజేంద్రప్రసాద్ సైతం ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులు సమర్పించారు. ఎన్టీఆరన గొప్ప నాయకుడు,రాజకీయవేత్త, కళాపోషకుడంటూ కొనియాడారు. నిర్మల్ జిల్లాలో రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వవిఖ్యాత నట సార్వభూముడు సినీ జీవితంలో నుంచి రాజకీయ చదరంగంలోకి అడుగుపెట్టిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు వినమ్ర నివాళులు తెలియజేశారు. తెలుగు జాతి కీర్తిని ఉన్నత స్థితిలో నిలబెట్టిన మహనీయుడు తెలుగు జాతి ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు అని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు కొనియాడారు. మళ్లీ ఎన్టీఆర్ జన్మించి ఈ తెలుగు గడ్డపై తన పరిపాలన కొనసాగించాలని కోరుకున్నారు.

# జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగం నేడే

≫ ఎంత క్లిష్టమైనవో ఊహించుకోవచ్చు. దీనికితోడు గత ప్రయోగం సక్సెస్ కాకపోవడంతో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. ప్రత్యేకించి మూడవ దశ అయిన క్రయో ఇంజన్‌ను అత్యంత భద్రంగా తయారు చేశారు. అతి శీతల ఇంధనం కలిగిన ఈ దశ పలుమార్లు శాస్త్రవేత్తలకు తలనొప్పి తెచ్చిపెట్టింది. మూడు దశల నిర్మాణం కలిగిన జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్‌లో మొదటి దశతో పాటు దాన్ని అంటిపెట్టుకున్న నాలుగు స్ట్రాపాన్లు ఘన ఇంధనంతో నిర్మితమయ్యాయి. రెండవ దశలో ద్రవ ఇంధనం కూరుస్తున్నారు.

**నిర్ణీత సమయానికి మొదలైన కౌంట్‌డౌన్**

శ్రీహరికోటలో ఆదివారం ఉదయం సరిగ్గా 7.12 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. 27 గంటల 30 నిమిషాల కౌంట్‌డౌన్ అనంతరం రాకెట్ అంతరిక్ష ప్రయాణం చేయనుంది. ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండవ దశలో ద్రవ ఇంధనం నింపడంతో పాటు అన్ని సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకుంటున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు దేశంలోని ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు షార్‌లోనే ఉన్నారు.

**నావిగేషన్ ఉపగ్రహం ఎంతో అవసరం**

మన దేశానికి స్వదేశీ నావిగేషన్ సేవలు అత్యంత అవసరంగా ఉన్నాయి. అంతరిక్షంలోకి నావిక్ ఉపగ్రహాల శ్రేణిని ఉపయోగించి వాటి ద్వారా భూ, జల మార్గాలలో వాహనాలు మార్గం చూసుకునే సౌకర్యం ఈ ఉపగ్రహాలకు ఉంది. మనం నిత్యం చెప్పుకునే జిపిఎస్, గూగుల్ వంటి సేవలే ఈ స్వదేశీ నావిగేషన్ సేవలు. మన దేశంతో పాటు చుట్టూ విస్తరించిన ఎటు చూసినా మరో 1500 కిలోమీటర్ల దూరం ఈ నావిక్ పసిగడుతుంది. అందుచేతనే శత్రువుల నుంచి రక్షణకు కూడా నావిక్ ఉపగ్రహాలు ఉపయోగపడతాయని స్పష్టమవుతోంది. పైగా ఈసారి ప్రయోగిస్తున్న 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌విఎస్ 01 ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలను అమర్చినందున భూమి మీద వాతావరణం, సముద్రంలోని మత్స్యసంపద ఉనికి వంటివి కూడా పసిగట్టడానికి అవకాశం ఉంటుంది.

## వారం - వర్జ్యం

**29-5-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
నవమి ఉ.08-34; ఉత్తర రా.01-53
వర్జ్యం ఉ.07-38 ల 09-22
రా.కా.ఉ.7-30 – 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**వృషభం:** పనులు పూర్తి చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** చర్చలు వాయిదా పడతాయి. ఉద్యోగులకు అధికారుల వత్తిడి ఉంటుంది.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** సంతోషంగా గడుస్తుంది. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. అనుకోని సంఘటనలు జరిగే అవకాశం.

**మకరం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** వృథా ఖర్చులు చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** చిరు వ్యాపారులకు యథాతథం. పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది.

– పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేటి నుండి 6 రోజుల పాటు వర్షాలు

## ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఎండల నుండి ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ఈ నెల 29వ తేదీ నుండి రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. సోమవారం నుండి 6 రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మొస్తరు వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్రంలో ఎల్లో అలర్ట్‌ను కూడా జారీ చేసింది. బుధ, గురు, శుక్రవారాల్లో 30 నుండి 40కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులుకూడా వీస్తాయని హెచ్చరించింది. ఉరుములు,మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు కురియనున్నట్లు తెలియచేసింది.

# ఆదివాసి బిడ్డకు అవమానమే!

≫ కట్టారన్నారు. భవిష్యత్తులో ఆదివాసి గర్జన చేపడతామన్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశంలోని అన్ని వర్గాల వారిని హక్కున చేర్చుకునేది అన్నారు. బిజెపి పార్టీ అన్ని వెనుక బడిన వర్గాల వారికి హక్కులను హరిస్తుందన్నారు. దేశానికి ఎన్నో త్యాగాలను గాంధీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రానున్న రోజుల్లో బిజెపికి కాంగ్రెస్ పార్టీ బుద్ధి చెప్తుందన్నారు.

# స్పీకర్ ఆసనం వద్ద రాజదండం

≫ ప్రమాణంచేసారు. స్పీకర్ అధీనంలతోకలిసి పార్లమెంటుభవనంలోకి ప్రవేశించిన నరేంద్రమోడీ లోక్‌సభలో సభాపతి ఆసనం పక్కనే ఆ రాజదండాన్ని ప్రతిష్టాపనచేసారు. భవన నిర్మాణంలోపాల్గొన్న కార్మికులు, సిబ్బందిని మోడీ ఘనంగా సత్కరించారు. వారికి శాలువలు కప్పి జ్ఞాపికలు అందచేసారు. ఆ తర్వాత అక్కడ నిర్వహించిన సర్వమత ప్రార్థనల్లోప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోకేంద్ర మంత్రులు ముఖ్యనేతలు ఎంపిలు పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత జాతీయ గీతం ఆలపించడంతో మరో కార్యక్రమం ఉంటుంది. పూజాకార్యక్రమాలు పూర్తయిన తర్వాత అందరూ లోక్‌సభ రాజ్యసభ ఛాంబర్లను సందర్శించారు.

# జిఒ 111 క్యాచ్‌మెంట్ ఏరియా పరిధిలో 22 ఎస్‌టిపిల నిర్మాణం

## వచ్చే 30 యేళ్ల వరకు ప్రణాళిక సిద్ధం: జలమండలి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని అందిస్తున్న జలమండలి ఇప్పటికే నగర వ్యాప్తంగా ఎస్‌టిపిల నిర్మాణాలను చేపడుతుంది. అయితే ఇటీవలే ప్రభుత్వం జి.ఓ.నెంబరు.111ను ఎత్తేసింది. అయితే జి.ఓ.111 పరిధిలోని ప్రాంతాలలో జలమండలి 22 ఎస్‌టిపిలను నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. మొత్తం 22 ఎస్‌టిపిలలో ప్రధానంగా నాలుగు ఎస్‌టిపిలను రూ.82.23కోట్లతో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తుంది. పురపాలక శాఖ దీనికి సంబంధించిన పరిపాలన పరమైన అనుమతులను ఇప్పటికే జారీ చేసింది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లోకి నీరు వచ్చి కలుషితం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే మొత్తం 22 ఎస్‌టిపిలను ప్రాధాన్యత క్రమంలో నిర్మాణం చేపట్ట నుంది. నీటి నాణ్యతలో ఏమాత్రం తేడా రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.

ఉస్మాన్‌సాగర్ పరిధిలోని 129 ఎకరాలలో 337.73 మిలియన్ గాలన్ల లీటర్ల నీటిని రోజుకు, హిమాయత్‌సాగర్ పరిధిలో 229 ఎకరాలలో 607.78 మిలియన్‌గ్యాలన్ నీటిని రోజుకు శుద్ధి చేశాలచర్యలు తీసుకుంటుంది. ఉస్మాన్‌సాగర్ క్యాచ్‌మెంట్ ప్రాంతంలో 9 ప్రాంతాలలో, హిమాయత్‌సాగర్ పరిధిలోని 13 క్యాచ్‌మెంట్ ఏరియాలలో ఈ ఎస్‌టిపిల నిర్మాణాలను చేపడుతున్నారు. ఎన్‌సిపిఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా లిమిటెడ్‌దీనికి సంబంధించి కాంప్రహెన్సీవ్ నివేదికను సిద్ధం చేసింది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో వచ్చే 30 సంవత్సరాలలో నీటి కాలుష్యం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై నివేదికను సిద్ధం చేసింది. ఈ రెండు రిజార్వయర్లలోకి వచ్చే నీటిని ఎలాంటి కాలుష్యం లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు జలమండలి అధికారులు పేర్కొన్నారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్‌లకు వచ్చే నీరు కలుషితం కాకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మొత్తం ఈ రెండు రిజార్వయర్ల పరిధిలో 22 సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టి కలుషితంకాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు.

నిజామాబాద్‌లో దారుణం..

## తల్లిని రోకలిబండతో కొట్టి చంపిన కుమార్తె

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. కుటుంబ కలహాల కారణంగా ఒక మహిళ తన తల్లిని రోకలి బండతో కొట్టి చంపిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలు ఇలావున్నాయి. నిజామాబాద్‌లోని నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామానికి చెందిన నాగం నర్సు (52) కూలి ప నులు చేసుకుంటూ జీవిస్తోంది. ఆమె భర్త 20 ఏళ్ల క్రితం చనిపోవడంత ఉమ్మెడ గ్రామంలో ఒంటరిగా వుంటోంది. కాగా ఆమె ఇంట్లోనే ఒక గదిలో పెద్ద కుమార్తె నా గం హరిత (28)గా వేరుగా వుంటోంది. తల్లీ కూతుళ్ల మధ్య కొంతకాలంగా కుటుంబ విషయాలలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 26వ తేదీన (శ నివారం నాడు) మధ్యాహ్నం నర్సు రెండవ కుమార్తె అరుణ ఇంట్లో ఓ ఫంక్షన్ జరిగింది. ఈ ఫంక్షన్‌కు వచ్చిన వారితో నర్సు గొడవపడి వారిని తిట్టింది. ఈ విషయమై నర్సు పెద్ద కుమార్తె హరిత తన తల్లితో ఇంటికి వచ్చి గొడవ పడింది. ఇదికాస్త ముదరడంతో హరిత సంయమనం కోల్పోయి ఇంట్లో వున్న రోకలి బండతో తల్లి త లపై, ముఖంపై, మెడపై పలుమార్లు కొట్టింది. ఆ తరువాత తల్లిని ఓ గదిలో వేసి తాళం వేసింది. మరుసటి రోజు అంటే ఆదివారం నాడు ఈ విషయాన్ని హరిత తన చెల్లితో పాటు ఇతర కుటుంబ సభ్యులకు చెప్పింది. వారంతా వచ్చి తాళం వేసిన గదిని తెరిచిచూడగా అప్పటికే ఆమె చనిపోయింది. కాగా దీనిపై హతురాలు నర్సు మే నల్లుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చే శారు. హత్యకు గురైన నర్సు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. తల్లిని రోకలిబండతో కొట్టి చంపిన హరితను పోలీసులు అరెస్టు చేశారు.

## మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌ను పరామర్శించిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఈడీ అరెస్టు చేసిన ఢిల్లీ మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ ఆరు వారాల మధ్యంతర బెయిల్‌పై బయటకు వచ్చి ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. జైన్‌ను ఆదివారం నాడు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ పరామర్శించారు. తీహార్ జైల్లో గత ఏడాది మే నెల నుంచి వున్న జైన్ ఇటీవల అనారోగ్యంతో బాత్‌రూంలో కుప్పకూలడం, ఈ సందర్భంగా ఆయన తలకు గాయాలు తగలడం సంచలనం రేపింది. దీంతో ఆసుపత్రిలో చేరి మెరుగైన వైద్యం చేయించుకునేందుకు వీలుగా జైన్‌కు సుప్రీం కోర్టు ఆరువారల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. జైన్‌ను పరామర్శించేందుకు కేజ్రీవాల్ ఆసుపత్రికి వచ్చినపుడు ఆప్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని, ప్రధాని మోదీ, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రాజకీయాలు, సినీ జగత్తులో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారు: ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** శక పురుషుడు నందమూరి తారక రామారావు కోట్లాది ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. 101వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని.. శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్‌కు వినమ్రపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటించారు. రాజకీయాలతోపాటు చిత్ర రంగంలో తన ప్రతిభతో ఆ మహనీయుడు చెరగని ముద్ర వేశారని కొనియాడారు. తన నటనా కౌశలంతో ఎన్నో చారిత్రాత్మక పాత్రలకు ఎన్టీఆర్ జీవం పోశారనాన్నరు. 'బహుముఖ ప్రజ్ఞతో ఎన్టీఆర్ సినీరంగంలో ఖ్యాతి గాంచారు. కోట్ల మంది హృదయాల్లో నిలిచిపోయారు. 300కి పైగా చిత్రాల్లో నటించి అలరించారు. రాముడు,కృష్ణుడు పాత్రల్లో ఎన్టీఆర్ నటనను ఇప్పటికీ స్మరిస్తారు' అని మోడీ వ్యాఖ్యానించారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ వైతాళికుడు సురవరం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారి సేవలను స్మరించుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి,తెలంగాణ వైతాళికుడు సురవరం అని సిఎం కెసిఆర్ కొనియాడారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతి ఉత్సవాలను ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. సురవరం 'స్ఫూర్తి'ని కొనసాగిస్తామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన సివిల్స్ ప్రిలిమ్స్-2023

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ) నిర్వహించే సివిల్స్ ప్రిలిమ్స్-2023 పరీక్ష ఆదివారం దేశ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. దేశ వ్యాప్తంగా సుమారు 10 లక్షల మందికిపైగా అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ ఏడాది 1105 పోస్టులను సివిల్స్ ద్వారా భర్తీ చేయనున్నారు. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షను రెండు సెషన్‌లలో నిర్వహించారు. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు జనరల్ స్టడీస్ పరీక్షను నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు సీ శాట్ పరీక్షను నిర్వహించారు. తెలంగాణ నుంచి 45,611 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఉదయం సెషన్‌కు 27,458 మంది(60.20 శాతం) మంది హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌కు 27,132 మంది(59.49 శాతం) మంది హాజరయ్యారు.

## జూన్ 4న కెసిఆర్ నిర్మల్ జిల్లా పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జూన్ 4న నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాకు వస్తున్న సిఎం కెసిఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అటవీ, పర్యావరణ,న్యాయ,దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి,సంబంధిత జిల్లా అధికారులతోమ కలిసి, నూతన సమీకృత కలెక్టరేట్ సముదాయం, కొత్తగా నిర్మించిన బిఆర్ఎస్ కార్యాలయాన్ని బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని,హెలిప్యాడ్‌ను పరిశీలించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో లక్ష మందితో నిర్వహించే భారీ బహిరంగ సభలో సిఎంమ కెసిఆర్ పాల్గొననున్నారని తెలిపారు. గత 9 సంవత్సరాలుగా ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి సిఎం కెసిఆర్ ప్రసంగిస్తారని మంత్రి తెలిపారు.

## గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు ముమ్మరం

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** తెలంగాణలో జూన్ 5వ తేదీ నుండి తలపెట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గొర్రెల యూనిట్ల పంపిణీ చేపడుతున్నారు. ఇందుకుగాను వివిధ జిల్లాల్లో మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించారు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుండి గొర్రెల కొనుగోలు చేస్తున్నారు. ఇన్‌చార్జిలు లబ్దిదారులను ఆయా రాష్ట్రాలకు తీసుకెళ్లి వారికి నచ్చిన గొర్రెలు కొనుగోలు చేయనున్నారు. అక్కడే వాటికి బీమా ప్రక్రియను కూడా పూర్తి చేసి తదుపరి జిల్లాలకు తరలించే కార్యమ్రం జరుగుతోంది. గతంలో కొన్ని యూనిట్లను కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేశారనే ఆరోపణలు రావడంతో ట్రాన్స్‌పోర్ట్ లారీలకు జీపీఎస్ ఏర్పాటు చేసి ప్రస్తుతం గొర్రెలను తరలించాలని నిర్ణయించారు. కొనుగోలు చేసిన గొర్రెలతో పాటు, వాటికి సంబంధించిన లబ్దిదారులను కూడా ఉంచి 30 సెకన్ల వీడియోను రికార్డు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లాలో పశుసంవర్ధక శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ ప్రారంభించనున్నారు, అన్ని నియోజక వర్గాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

# అడ్డగోలుగా సైరన్‌లు వాడేవారిపై ఎట్టకేలకు చర్యలు

● జంట నగరాల్లో నాలుగు వేల వాహనదారులపై కేసులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రహదారులపై సాధారణ వాహనాలు వెళుతున్న సమయంలో పోలీసు వాహనాలు కాకుండా, రోగులు లేని అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు ఇష్టానుసారం సైరన్లు మోగిస్తూ సాటి వాహనదారులకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై పోలీసు శాఖ ఎట్టకేలకు చర్యలకు ఉపక్రమించింది. జంట నగరాలే కాకుండా వాహనాల రద్దీ ఎక్కువగా వుండే రహదారులపై కొందరు వాహనదారులు అనధికారికంగా తమ వాహనాలకు సైరన్లు ఏర్పాటు చేసుకుని ఇష్టానుసారం మోగిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తూ వేగంగా వెళ్లిపోతుంటారు. ఈ తరహా వ్యవహారాలను సిటీ పోలీసు శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. నెల రోజులుగా అనధికారికంగా సైరన్లు వాడుతున్న అనేక వాహనదారులపై జరిమానాలు విధించడంతోపాటు నాలుగు వేల వరకు వాహనా దారులపై కేసులు నమోదు చేయడం గమనార్హం.



దాదాపు అన్ని ప్రధాన మార్గాలతోపాటు సమాంతర రహదారులు ఆఖరుకు గల్లీ రోడ్లపైనా వాహనాలు క్రిక్కిరిసి ఉంటున్నాయి. లక్షల సంఖ్యలో వాహనాలు రహదారులపై తిరుగుతుండడం ఇందుకు ప్రధాన కారణమనేది విదితమే. కొన్ని వాహనాలు తమకన్నా ముందువున్న వాహనాలను దాటివెళ్లేందుకు ఎంచుకుంటున్న పద్ధతులు సాటి వాహనదారులతో పాటు సమీపంలోని బస్తీల ప్రజలకు కొన్నిసార్లు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండడం విశేషం. ఉదాహరణకు అంబు లెన్స్‌లకు దారి ఇవ్వాలని నిబంధన వుండడంతో ఆ వాహనాలు సైరన్లు మోగిస్తూ ముందున్న వాహనదారులు కాస్త దారి ఇచ్చేలా చూసుకుంటూ రోగుల ప్రాణాలను కాపాడేందుకు వెళుతుంటాయి. అంబులెన్స్‌లలో రోగులు లేని పక్షంలో దాని డ్రైవర్ సైరన్‌లు మోగిస్తే సదరు డ్రైవర్‌పై కేసు నమోదవుతుంది. ఇక వివిఐపిలు, విఐపిలు రహదారులపై వెళుతున్న సమయంలో కాన్వాయ్‌లోని వాహనాలు సైరన్లు మోగిస్తూ రహదారులపై వెళ్లే ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తుంటాయి. అయితే ప్రముఖులు తమకు సర్కారు కేటాయించిన వాహనాలలో లేని సమయంలో అందులో వారి బంధువులు లేదా ఇతరులు వుంటే సైరన్లు మోగించడం చట్ట విరుద్ధం. ఇక పోలీసు వాహనాలు కూడా రోడ్లపై వెళుతున్న సమయంలో అనవసరంగా సైరన్లు మోగించరాదని ఆదేశాలున్నాయి. కానీ సైరన్లను చాలా మంది అనధికారికంగా వాడుతూ ఓవైపు రహదారులపై సాటి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేయడంతోపాటు సమీపంలోని బస్తీ వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. దీనిపై అనేకసార్లు పోలీసులకు ఫిర్యాదులు అందినా ఇప్పటి వరకు పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇటీవల షేక్‌పేట్ రహదారిపై ఓ మంత్రి సతీమణి తన భర్తకు సర్కారు కేటాయించిన కారులో అనధికారికంగా అదేపనిగా సైరన్ మోగిస్తూ వెళుతుండడం, ఆ వాహనం వెనకాల వున్న పోలీసు కాన్వాయ్ కూడా సైరన్ మోగించడం వివాదానికి దారితీసింది. కొందరు నేరుగా పోలీసు ఉన్నతాధికారులను ట్రోలింగ్ చేశారు. దీని తరువాత ఈ తరహా ఘటనలపై వరుసగా పోలీసులకు ఫిర్యాదులు రాసాగాయి. అనధికార సైరన్ల వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా ట్రాఫిక్ పోలీసులు మొదట నగరంలోని ఆసుపత్రుల నిర్వాహకులతోపాటు అంబులెన్స్‌ల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంబులెన్స్‌ల వాడకంపై పోలీసులు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అంబులెన్స్‌లలో రోగులు లేని సమయంలో సైరన్లు మోగించరాదని పోలీసు అధికారులు ఆదేశించారు. అనధికారికంగా సైరన్లు మోగిస్తూ రహదారులపై వా హనదారులను ఇబ్బందులకు గురిచేసే అంబులెన్స్ డ్రైవర్లపై ఇకముందు చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు. గడచిన నెల రోజుల వ్యవధి లో నాలుగు వేల వరకు వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ప్రముఖులు కూడా తమ ప్రయాణాల సమయంలో సైరన్ల వినియోగాన్ని వీలైనంత తగ్గించుకోవాలని పోలీసు అధికారులు సూచించారు.

# దేశంలోకి కెసిఆర్ ఇజం రావాలి: బిఆర్ఎస్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** ముఖ్యమంత్రి కెసిఆర్ గురించి మాట్లాడేటప్పుడు బిజెపి నాయకులు ఆలోచించి మాట్లాడాలని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. బిజెపి ఎంపీలు తెలంగాణకు ప్రత్యేకంగా ఏమి తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా అని ప్రశ్నించారు. ఆదివారం బిఆర్ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్‌లు గొంగిడి సునీత, గువ్వల బాలరాజు బిజెపి నేతలపై మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిపై బిజెపి నేతలకుమ చిత్తశుద్ధి లేదని సునీత దుయ్యబట్టారు. దేశాన్ని బాగు చేసేందుకే తాము పక్క రాష్ట్రాలకు పోతున్నామని,బిజెపి యేతర పార్టీల ప్రభుత్వాలను కూల్చేందుకు బిజెపి వెళ్తుందని సునీత ఆరోపించారు. బిజెపి పాలనలో ధరలు,మతోన్మాదం బాగా పెరిగాయన్నారు. కిషన్‌రెడ్డికి కెసిఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈరోజు రాష్ట్రాలు తమ రాష్ట్రం కోసం చేసిన అప్పులలో తెలంగాణ రాష్ట్రం 11వ స్థానంలో ఉందని, ఆ అప్పులు కూడా కేవలం కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులలో పెట్టుబడికి ఉపయోగించుకోవడానికి చేసిన అప్పులు మాత్రమే అని తెలిపారు.

ఉద్యోగాలు ఇస్తామని 9 ఏళ్ల క్రితం చెప్పారని, ఇప్పటికీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో మీరు శ్వేతపత్రం విడుదల చేస్తారా? అని ప్రశ్నించారు. నీతి అయోగ్ కార్యక్రమానికి కెసిఆర్ ఒక్కరే కాదు, 10 మంది ముఖ్యమంత్రులు హాజరు కాలేదంటే మీ నీతి అయోగ్ సమావేశం ఎలా ఉందో తెలుస్తోందన్నారు. పార్లమెంట్ ప్రారంభోత్సవానికి ఎన్ని పార్టీలు... ఎంత మంది ఎంపీలు వచ్చారో కేంద్ర మంత్రి చెప్పాలని గువ్వల బాలరాజు డిమాండ్ చేశారు. మోదీకి వ్యతిరేకంగా సోషల్ మీడియా కదం తొక్కుతుందని మీరు తవ్విన గుంతలో మీరే పడ్డారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీని సాగనంపడం ఇక ఆలస్యం కాదని అనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. రాచరిక పాలన వైపు మళ్లించే కుట్రలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. దేశంలోకి కెసిఆర్ ఇజం రావాలని పేర్కొన్నారు.

# మిర్చి, పత్తి, వరి 'నకిలీ'లే ఎక్కువ

## ప్రముఖ బ్రాండ్‌ల పేరుతో అమ్మకాలు
## యేటా భారీగా నష్టాలపాలవుతున్న అన్నదాతలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** వానాకాలం (ఖరీఫ్) సీజన్ త్వరలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెలంగాణలో నకిలీ విత్తనాల వ్యాపారం జోరుగా సాగుతోంది. నప్రతీ ఏటా నకిలీ, నాసిరకం విత్తనాలతో భారీగా నష్టాలను చవిచూస్తున్న పలువురు రైతులు గత్యంతం లేక, చేసిన అప్పులు తీరే మార్గం లేక చివరకు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతీ ఏటా నకిలీ, నాసికరం మిర్చి, పత్తి, వరి తదితర విత్తనాలను కొనుగోలు చేసి రైతులు మోసపోతుండడం సర్వసాధారణమైంది. ప్రైవేట్ మార్కెట్‌లో ఐఆర్ 64 పేరుతో వరి విత్తనాలను అమ్ముతున్నారు. 30 కేజీల బ్యాగుల్లో అమ్ముతున్న ఈ విత్తనాలు నాసికరం కావడంతో ఇది తెలియక కొనుగోలు చేసిన రైతులు భారీగా నష్టపోయే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు. ఒక్క బ్యాగు వరి విత్తనాల ద్వారా ఎకరంన్నర పొలంలో సాగు చేయవచ్చని, అయితే ఈ బ్యాగులను కొనుగోలు చేసి వేస్తే అవి అర ఎకరాకు కూడా సరిపోయే పరిస్థిది లేదని అంటున్నారు. మరోవైపు నాసిరకం, నకిలీ మిర్చి, పత్తి, కూరగాయలు ముఖ్యంగా టమాటా, బెండ, వంకాయ, క్యాప్సికం నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి వస్తున్నట్లు తెలియవచ్చింది.



వ్యాపారులు నాణ్యత కలిగినవని చెప్పి అమాయక రైతులతో వాటిని కొనుగోలు చేయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అనుమతి లేని హైబ్రీడ్ మిర్చి విత్తనాలను బహిరంగంగా అమ్మి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. అలాగే తెలంగాణలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ, జగిత్యాల, ఆదిలాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో బెంగుళూరు నుండి వీటిని తెస్తున్న దళారులు కొన్ని షాపుల ద్వారా రైతులకు అమ్మినట్లు చెబుతున్నారు. ఈ విత్తనాలను పది గ్రాములు చొప్పున ప్యాకెట్లను తయారు చేస్తున్నారు. 341 హైబ్రీడ్ మిర్చి, 5531 బాడిగ రకం, ఎండామ్5 రకాలను అనుమతి లేకుండానే ఇటీవల కొందరు వ్యాపారులు రైతులకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఎవరికి అనుమానం రాకుండా వ్యాపారులు మిర్చి విత్తనాలను గిఫ్ట్ ప్యాక్‌ల్లో అమ్మినట్లు పలువురు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్, జగిత్యాల, సిద్దిపేట్, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్ తదితర జిల్లాల్లో నకిలీ విత్తనాల అమ్మకం జరుగుతునట్లు తెలియవచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో విత్తనాల దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. లైసెన్సులు లేకున్నా దళారులు గోదాముల్లో క్వింటాళ్ల కొద్ది విత్తనాలను నిల్వలు పెట్టుకుని విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం. కొందరు దళారులు రంగ ప్రవేశం చేసి నకిలీ, నాసిరకం విత్తనాలకు తెరతీశారు. ప్రభుత్వం విత్తనాలను సరఫరా చేస్తున్నా వాటికంటే తక్కువ ధరలకు లభ్యం కావడంతో పలువురు రైతులు ప్రైవేటు కంపెనీల వైపే మొగ్గు చూపుతున్నారు. రైతుల నుండి డిమాండ్ రావడంతో వారి అవసరాల దృష్ట్యా దళారులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో తెచ్చి నిల్వ చేస్తున్నారు. ప్రధాన కంపెనీలకు చెందిన బ్రాండ్ల పేరుతో నకిలీ విత్తనాలను తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిని తమకు అనుకూలంగా ఉన్న డీలర్ల ద్వారా రైతులకు సరఫరా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన కొందరు వ్యక్తులు తక్కువ ధరకు కిలో 150 నుండి 250 రూపాయల వరకూ నాసిరకం పత్తి విత్తనాలు కొనుగోలు చేసి వాటిని తెలంగాణ రాష్ట్రానికి చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. పత్తిని ఎక్కువగా సాగు చేస్తున్న గద్వాల, ధరూర్, అచ్చంపేట్, కల్వకుర్తి, షాద్‌నగర్, భూత్పూర్ తదితర ప్రాంతాల్లోని కొందరు డీలర్లకు అప్పగించినట్లు సమాచారం. బహిరంగ మార్కెట్‌లో ఎక్కువగా అమ్ముడు పోయే కావేరి, జాదు, వసంత సీడ్స్, నూజివీడు సీడ్స్ వంటి కంపెనీల పేర్లతో నకిలీ విత్తనాలను మార్కెట్‌లో సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సీడ్ విత్తనాలను ప్యాకింగ్ చేసి అమ్మేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు పొందిన కొన్ని కంపెనీలు తప్పుడు చిరునామాతో అధికారులను బురిడీ కొట్టిస్తూ నకిలీ విత్తనాలను తయారు చేస్తున్నారు. కొందరు వ్యక్తులు హైదరాబాద్, మహబూబ్‌నగర్, గుంటూరు, కర్నాటక వంటి ప్రాంతాలలోని చిరునామాతో ప్యాకింగ్ అండ్ మార్కెటింగ్‌కు అనుమతులు పొందుతున్నట్లు తెలియవచ్చింది.

## ముగిసిన గురుకుల పోస్టుల దరఖాస్తు ప్రక్రియ

ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలంటున్న నిరుద్యోగ అభ్యర్థులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లోని వివిధ పోస్టుల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. వివిధ గురుకులాల్లోని వివిధ రకాలైన 9210 పోస్టుల భర్తీ కోసం గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు 9 నోటిఫికేషన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో అత్యధికంగా 4006 పోస్టులున్న ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ) పోస్టులున్నాయి. టీజీటీ పోస్టుల దరఖాస్తు ప్రక్రియ కూడా శనివారంతో ముగిసింది. వివిధ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ గత నెల(ఏప్రిల్) 24 నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే టీజీటీలో ఎక్కువ పోస్టులు ఉండటంతోపాటు.. ఈ పోస్టులకే ఎక్కువ మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే మిగిలిన 8 పోస్టులకు సంబంధించిన దరఖాస్తు గుడువు ముగిసింది. టీజీటీ పోస్టుల దరఖాస్తు గడువు కూడా ముగిసంది. ఈ నేపథ్యంలో టీజీటీ పోస్టులతోపాటు ఇతర పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు అభ్యర్థులు టీఎస్‌పీఎస్‌సీ మాదిరిగా ఎడిట్ ఆప్షన్‌ను ఇవ్వాలని కోరుతున్నారు. మొత్తం 9 నోటిఫికేషన్లకు కూడా ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని అలా ఇవ్వడంతో తాము దరఖాస్తులో చేసిన తప్పులు, పొరపాట్లను సరి చేసుకుంటామని అభ్యర్థులు గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులను కోరుతున్నారు.

## ఆర్జేడికి స్టాండ్ అంటూ ఏదీ లేదు

'శవపేటిక' వ్యాఖ్యలపై అసదుద్దీన్ ఓవైసీ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** కొత్త పార్లమెంట్ భవనం శవపేటికలా ఉందంటూ రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. 'వాళ్లు (ఆర్జేడీ) పార్లమెంట్‌ను శవపేటిక అని ఎందుకు పిలుస్తున్నారు? వాళ్లు ఇంకేమైనా మాట్లాడి ఉండొచ్చు. ఇంకేదైనా ఉదాహరణ చెప్పి ఉండొచ్చు. ఈ యాంగిల్ ఎందుకు తీసుకురావాలి? అని ప్రశ్నించారు. ఆర్జేడీకి స్టాండ్ అంటూ ఏదీ లేదని ఎద్దేవా చేశారు.

కొన్నిసార్లు వాళ్లు లౌకికవాదం గురించి చెబుతారని, మరికొన్ని సార్లు బిజెపితో తెగదెంపులు చేసుకుని బయటికి వచ్చిన నితీశ్‌కుమార్‌ను ముఖ్యమంత్రిని చేస్తారని మండిపడ్డారు. ఇదే సమయంలో పాత పార్లమెంటు భవనంపైనా ఓవైసి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

పాత పార్లమెంట్ భవనానికి ఢిల్లీ ఫైర్ సర్వీస్ నుంచి క్లియరెన్స్ కూడా లేదని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత ప్రచారం కోసం ప్రధాని ప్రారంభిస్తున్నారని విమర్శించారు.




## గిరిజనులకు బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

మంత్రి సత్యవతిరాథోడ్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** తెలంగాణలో బిఆర్ఎస్ పాలన గిరిజనులకు స్వర్ణయుగమని ఆ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ న్నారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన బంజారా మీట్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలో 3,144 తండాలను గ్రామం పంచాయితీలుగా చేయడంతో పాటు, 2 వేల కోట్ల రూపాయలతో గిరిజన అవాసాలకు రోడ్లు వేయించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ల అమలుతో విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని చెప్పారు. వీటితో పాటు అదనంగా మ ఎడికల్, ఇంజనీరింగ్ సీట్లు వచ్చాయన్నారు. హైదరాబాద్‌లో మాదిరిగా ఢిల్లీలో బంజారా భవన్‌ను నిర్మించాలని, సేవలాల్ జయంత్యుత్సవాలను దేశ వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ మాదిరిగా దేశంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెంచాలన్నారు. కాగా దేశ వ్యాప్తంగా బంజారా భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, దేశంలోని బంజారాలను గిరిజనులుగా గుర్తించి ఎస్టి రిజర్వేషన్లు వర్తింప చేయాలని, నేషనల్ తాండా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంతో తీర్మానించారు.

## మొండి రుణాల నిర్వహణలో అత్యుత్తమ బ్యాంక్‌గా బిఓఎం

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** మొండి రుణాల నిర్వహణలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీఓఎం) అత్యుత్తమ బ్యాంకుగా నిలిచింది. ఈ ఏడాది మార్చి నెలతో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో నికర నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 0.25 శాతానికి తగ్గించడంలో ఇది సాధ్యపడింది.

వార్షిక బ్యాంకు డేటా ప్రకారం, ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే కాకుండా 3 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యాపారం కలిగి ఉన్న అన్ని బ్యాంకుల కంటే ఇది తక్కువ కావడం గమనార్హం. ప్రభుత్వ రంగ సంస్థల బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తర్వాత దేశీయ ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నికర నిరర్థక ఆస్తులు 0.67 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 0.89 శాతంతో ఉన్నాయి. రుణాల వృద్ధికి సంబంధించి వార్షిక ప్రాతిపదికన 29.49 శాతం వృద్ధితో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 21.28 శాతంతో రెండో స్థానంలోను, 21 శాతం పెరుగుదతో ఇండస్‌ఇండ్ బ్యాంక్ మూడో స్థానంలో ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 15.38 శాతం వృద్ధిని సాధించింది.

ఇక మొండి రుణాలకు సంబంధించి ప్రైవేటు బ్యాంకుల విషయానికి వస్తే పూణెకు చెందిన హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ నికర నిరర్థక ఆస్తులు 0.27 శాంతో రెండో స్థానంలో, 0.37 శాతంతో కోటక్ మహీంద్రా బ్యాంక్ మూడవ స్థానంలో ఉన్నాయి. డిపాజిట్ల వృద్ధి విషయంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 20.80 శాతంతో మొదటి స్థానంలోను, ఫెడరల్ బ్యాంక్ 17 శాతం, కోటక్ మహీంద్రా బ్యాంక్ 16.49 శాతం వృద్ధిని కలిగి ఉన్నాయి.

వార్త

మార్పు లేకుండా ఉండడం ప్రకృతికి, జీవితానికి విరుద్ధం.

-ఆల్డస్ హక్స్లీ

# సంక్షోభం అంచున బైడెన్ పయనం!

ప్రపంచదేశాలకు దిశా నిర్దేశం చేసే అగ్రరాజ్యం ఇపుడు అప్పుల ఊబిలో కూరుకుపోతోంది. రుణభారం పెరుగుతోంది. వ్యయం పెరగడంతో అవసరమైన ప్రభుత్వ వ్యయాలకు నిధులు నిండుకుండటంతో అమెరికా ఇపుడు రుణ పరపతిని పెంచుకునే స్థితికి చేరింది. అమెరికా ఆర్థికశాఖ వివరాల ప్రకారం చూస్తే ఈ వారంలోనే నగదు నిల్వలు 38.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2017నుంచి చూస్తే అత్యంత తక్కువగా ఉన్నట్లు లెక్క. అంతకు ముందు రోజు 49.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే ఈనెల 12వ తేదీతో ముగిసిన వారంలో చూస్తే 140 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ట్రెజరీ ఖాతా ఇప్పటికీ విపరీతమైన ఒత్తిడిలో కొనసాగుతోంది. 31.4 లక్షలకోట్ల రుణపరపతి సీలింగ్‌ను పెంచుకోని పక్షంలో ఆర్థిక సంక్షోభం, మాంద్యం దిశగా వెళ్లిపోతుందని ఆర్థిక మంత్రి మాజీ ఫెడ్‌రిజర్వు ఛైర్‌పర్సన్ జాన్నెట్ ఎల్లెన్ హెచ్చరించారు కూడా. ఇప్పటికీ ఈ రుణపరపతి సీలింగ్‌ను పెంచుకునేందుకు సెనేట్‌లో ఆమోదం పొందినప్పటికీ ప్రతినిధుల సభలోనే చిక్కులు వచ్చిపడుతున్నాయి. వ్యయంలో కోత విధించాలని, ఇతర దేశాలకు ఆర్థికసాయంలో మరింతగా ఆచితూచి వ్యవహరించాలని, అలా ఎందుకు చేయడం లేదని ప్రతినిధుల సభలోని రిపబ్లికన్లు వాదిస్తూ వస్తున్నారు. రానున్న అధ్యక్ష ఎన్నికల్లో ఈ అస్త్రం తమకు ఉపకరిస్తుందన్న లక్ష్యంతో రిపబ్లికన్లు రుణపరపతి సీలింగ్‌ను ఎత్తివేసేందుకు మద్దతు ఇవ్వడాన్ని కావాలనే తాత్సారంచేస్తున్నారు. రుణపరపతి పరిధులు ఎప్పుడో దాటిపోవడంతో ఇపుడు ఆర్థిక మంత్రి తనకున్న విచక్షణాధికారాలను ఉపయోగించక తప్పదు. 67 బిలియన్ డాలర్ల ప్రత్యేక తక్షణావసర వ్యయం కింద చేపట్టేందుకు ఆర్థికమంత్రికి విచక్షణాధికారాలున్నాయి. రిపబ్లికన్లు మరీ మొండిపట్టుతో కొనసాగితే ఇపుడు అదే చర్యలకు ఉపక్రమించేందుకు డెమొక్రాట్ల ప్రభుత్వం నిర్ణయించింది. ఇదేవిధానం నిరంతరం కొనసాగడం కష్టమని రుణపరపతి సీలింగ్ పరిమితిని పొండిగింపు జూన్‌లోపే పరిష్కరించుకోని పక్షంలో ఆర్థిక మాంద్యంలోకి వెళ్లకతప్పదని అమెరికా ఆర్థికమంత్రి చేస్తున్న హెచ్చరికలు ఇపుడు బైడెన్ ప్రభుత్వంపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. నెలాఖరులోపు బైడెన్ ప్రభుత్వం రిపబ్లికన్లతో ఒక డీల్‌కు వచ్చి పరిష్కరించుకోని పక్షంలో అమెరికా రేటింగ్స్ పరంగా కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే ట్రెజరీ బాండ్ల రాబడులు ఆరుశాతం కంటే దిగువకు పడిపోయాయి. విక్రయించుకోడానికే ఇన్వెస్టర్లు మొగ్గుచూపిస్తే ఆర్థికశాఖ ఈ చెల్లింపుల్లో బకాయిదారుగా నిలిచిపోక తప్పదు. రిపబ్లికన్ల వైపునుంచే ఎన్నికైన స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ నిర్ణయాలపైనే ఇపుడు డెమొక్రాట్ల భవిష్యత్తు ఆధారపడింది. డీల్ కుదిరేందుకు సానుకూల వాతావరణం కనిపిస్తోందని ఇప్పటికే స్పీకర్ ప్రకటించినా ఇంతవరకూ ఎటూతేలలేదు. జనవరి మధ్యస్తంనాటికి అమెరికా ఫెడ్ ప్రభుత్వం రుణ పరపతి 31 లక్షలకోట్ల డాలర్లకంటే అధిగమించి వెళ్లింది. పరిమి తులు పొడిగించకుండా ఇక ముందుకు వెళ్లడానికి అవకాశమే లేకుండాపోయింది. జూన్ 15 నాటికి ట్రెజరీ శాఖ నిధులు 100 బిలియన్ డాలర్ల కొరతతో ఉంది. పన్ను రాబడులు ప్రభుత్వ వ్యయం కంటే అత్యంత తక్కువ మొత్తంలో ఉన్నాయి. దీనివల్లనే ఇపుడు బైడెన్ ప్రభుత్వం అత్యవసరంగా రుణసీలింగ్‌ను పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. రానున్న అధ్యక్ష ఎన్నికలకు రిపబ్లికన్లు ఈ అస్త్రాన్ని ప్రయోగించి విస్తృత ప్రచారం చేసుకోడానికే అన్నట్లు ఇప్పటికీ సీలింగ్‌ను పొడిగించే అంశంపై ఎటూ తేల్చకుండా నాన్చుతున్నారు. ఇపుడున్న పరిస్థితులు అధిగమించాలంటే ఆర్థికశాఖ ఆధ్వర్యంలో ప్లాటినమ్ కాయిన్ జారీ చేయాల్సిన అవసరం ఉందని, 1997 నాటి కరెన్సీ చట్టంప్రకారం ఏకారణం అయినా చూపించి ఎంత పెద్ద విలువతో అయినా ప్లాటినమ్ కాయిన్ ముద్రించుకోడానికి ఆర్థికమంత్రికి అధికారం ఉంది. ఇపుడు ఈ విచక్షణాధికారాలతోనే బైడెన్ భవిష్యత్తులో గండం నుంచి గట్టెక్కాలని చూస్తున్నారు. అంతేకాని రిపబ్లికన్లకు తలొగ్గితే భవిష్యత్తులో డెమొక్రాట్లు ప్రజల్లోకి వెళ్లడమే కష్టం అవుతుందన్న భావన కూడా ఆపార్టీ ఎంపిల్లో నెలకొని ఉంది. ఇపుడు రాజకీయాలను పక్కనపెడితే అమెరికాకు అత్యవసర బిల్లుల చెల్లింపుల కోసం అయినాసరే నిధులు అవశ్యకత ఎంతో ఉంది. గతంలో 2011లో బరాక్ ఒబామా హయాంలో కూడా ఈ ట్రిలియన్ డాలర్ నాణెం ముద్రణ అంశం చర్చకు వచ్చింది. అయితే ఆచరణకు రాలేదు. ఇపుడు ఈ ట్రిలియన్ డాలర్ నాణెం అంశం పక్కనెడితే జూన్ 1లోపు రిపబ్లికన్లతో డీల్‌కు రాకపోతే బైడెన్ సర్కారుకు చెల్లింపులు చేయలేనంతగా ఆర్థిక సంక్షోభం ఎదురవుతుంది. ఫలితంగా దేశానికి వచ్చే పెట్టుబడులు తగ్గుతాయి. అంతర్జాతీయ రేటింగ్ తగ్గుతుంది. విదేశీ చెల్లింపులు సైతం వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. బైడెన్ సర్కారు మీనమేషాలకు పోకుండా, భేషజాలను పక్కన పెట్టి ముందు రుణపరపతి సీలింగ్‌ను ఎత్తివేయించుకోకుంటే అమెరికా ఆర్థిక భవిష్యత్తు అంధకారమే అవుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. గత ప్రభుత్వాల్లో కూడా ఇదేపరిస్థితి వచ్చింది. ఒబామా హయాంలో అయితే అమెరికా షట్‌డౌన్‌కు గురయింది. అత్యవసర చెల్లింపులు మినహా మరే ఇతర చెల్లింపులు చేసే పరిస్థితి లేదు. క్రమేపీ ఆరోజు గండాన్ని ఒబామా గట్టెక్కగలిగారు. అక్కడినుంచి ట్రంప్ సర్కారులో కూడా ఆర్థిక మూలాలు కొంతవరకూ దెబ్బతిన్నాయి. అదే పరిస్థితి ఇపుడు బైడెన్ సర్కారు సైతం ఎదుర్కొంటున్నది. సత్వరమే పరిష్కారం లభించని పక్షంలో అమెరికా ఆర్థికమాంద్యంవైపుదూసుకు పోగలదనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు.కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవటం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మనిషి విలువ అతని మాటలనుబట్టి, చేతలను బట్టికాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

## ప్రజావాక్కు



### బలహీనస్థితిలో న్యాయవ్యవస్థ!

జార్ఖండ్ రాష్ట్ర హైకోర్టు భవనాన్ని ప్రారంభిస్తూ న్యాయస్థానాల తీర్పులు అమలు కావడం లేదని భారత రాష్ట్రపతి ఆవేదన వెలిబుచ్చారు.నిజానికి ఇది మన ప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాద సూచిక! మనరాష్ట్రంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కోర్టు తీర్పుల ఉల్లంఘన కేసులు ఇప్పటికే నాలుగువేల పైచిలుకు ఉన్నాయి. అసలు తీర్పులు రావడానికే చాలా కాలం పడుతుంది.ఇక వచ్చిన తీర్పులు కూడా అమలు కావడం లేదు. మరల తీర్పు అమలుకు బాధితులు కోర్టులనే ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది.ఈ విపరిణామం పాలకులకు న్యాయవ్యవస్థ పట్లఏమాత్రం గౌరవం లేకపోవడమే! తీర్పులకు వక్రభాష్యాలుచెప్పడం,జడ్జీలకు ఉద్దేశాలుఆపాదించడం,చట్టసభల్లో తీర్పులపై వెలికివ్యాఖ్యలు చేయడంచూస్తున్నాం. మరో బాధాకరమైన అంశం.ఈ వికృతాలపై ఏ మేధావీ నోరు విప్పడు. చట్టాలపై గౌరవం లేని వారికి అధికారం ఇస్తే ఇలాంటి పరిణామాలే చోటుచేసుకుంటాయి. అంతిమంగా ప్రజల్లోనే మార్పు రావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వాలి

ఎన్టీఆర్ సినిమా రంగానికి చెందిన వారే కానీ దేశనాయకుడు కూడా. ఆయన స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనలేదు. ఆయన దేశానికి సేవ చేసింది కూడా చాలా తక్కువ. అయితే తెలుగు భాషాభివృద్ధికి ఆయన ఎంతోకృషి చేశారు.దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కి పేరుప్రఖ్యాతులను గుర్తింపును తీసుకొచ్చారు. నేషనల్ ఫ్రంట్‌తో జాతీయరాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ కారణాలతో ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వవచ్చునా! సినిమా రంగానికి చెందిన వారికి భారతరత్న వంటి అత్యున్నత పురస్కారం ఇవ్వరని తెలిసికూడా ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాల్సిందేనంటూ పట్టుబట్టడం ఎందుకు? ఇంతకన్నా దాదా సాహెబ్ ఫాల్కే రఘుపతి వెంకయ్య వంటి అవార్డుల కోసం ప్రయత్నాలు చేయడం సముచితంగా ఉంటుంది.

-మిథునం, హైదరాబాద్

### పటిష్ట కార్యాచరణ అవసరం

విద్యారంగంలో అభ్యసనా సంక్షోభం దేశాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని పాలకులు గుర్తించాలి. చిన్నారుల విద్యాప్రమాణాల పెంపుదలకు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణను తక్షణం పట్టాలెక్కించాలి.పాఠశాల విద్యావ్యవస్థను గాడిన పెడితేనే ఈ బృహత్కార్యం సాధ్యమవుతుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి తగిన బోధన సిబ్బందిని,మౌలిక వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### ప్లాస్టిక్ ముప్పు

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌ను నియంత్రించాలని నిరంతరం ప్రభుత్వం కృషిచేస్తున్నా కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు ప్లాస్టిక్‌వాడకం పెరిగిపోతున్నది. ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని అధికారులు వ్యాపార వర్గాల్లో నిత్యం అవగాహన కల్పిస్తున్నా వారిలో ఎటువంటి మార్పు రావడం లేదు. దీంతో రోజురోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతున్నది. రోడ్లపై ప్రజలు చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలను పారేస్తుండడంతో మినీడంపింగ్ యార్డులా మారుతున్నది. వాటిని మూగజీవాలు చిందరవందర చేస్తూ రోడ్లపైకి ఈడ్చుకువస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి.ఎక్కడపడితే అక్కడప్లాస్టిక్ కవర్లు పారవేయడంతో దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతోంది. అంతేగాకుండా పర్యావరణానికి ఇబ్బంది కలుగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులునిఘా పెట్టి,ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చర్యలు తీసుకోవాలనిపలువురుకోరుతున్నారు.ప్రభుత్వపరంగాప్లాస్టిక్ ప్రత్యామ్నాయవస్తువులకు పెట్టుబడులు పెంచి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాలి.చేనేతరంగానికిఊతంఇస్తే ప్లాస్టిక్‌వాడకం తగ్గించవచ్చు.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### నిండా మునిగిన రైతులు!

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. మే మాసం ముగుస్తున్నా రైతుభరోసాఊసేలేదు.గతమార్చి,ఏప్రిల్ మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు రైతులు పూర్తిగా నష్టపోయారు. రైతులను పరామర్శించింది లేదు. అనుకున్నది లేదు. ఇంత వరకు పంట నష్టం అంచనాలు పూర్తి చేయని దౌర్భాగ్యస్థితి. మరోవైపు వివిధ పథకాలకు తీసుకున్న భూములకు పరిహారం ఇవ్వకుండా రైతులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అడిగితే పోలీసులుజులుం. ఎదురు కేసులు! రైతులను ఇలా ఏడిపిస్తున్న పాలకులకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుంది.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### వైద్యసదుపాయాలు కల్పించాలి

మన తెలంగాణ రాష్ట్రంలో బాసర, యాదగిరిగుట్ట, ధర్మపురి, వేములవాడ, కాళేశ్వరం,ఆలంపురం భద్రాచలం,బీచ్‌పల్లి కొండగట్టు, మద్దిమడుగు,ఉమామహేశ్వరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అందువలన భక్తులకు జబ్బు చేస్తే ఇబ్బందులు రాకుండా పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాన్-షెడ్యూల్డ్ ఆదివాసీలకు దిక్కెవరు?

*5వ షెడ్యూల్డు ప్రాంతంలో ప్రధానంగ భూమిసమస్య షెడ్యూల్డు ఏరియాలో అమలయ్యే1/70 వంటి చట్టాలున్నప్పటికీ ఈ ప్రాంతాలలో 7.50లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమై ఉన్నది. షెడ్యూల్డు హోదాలేని ప్రాంతాలలో ఆదివాసీ భూముల పరిస్థితి అగమ్యగోచరం.ఈ చట్టం అమలులో లేనందున ఆదివాసీలు నష్టపోతున్నారు. కొన్నివేల ఎకరాల భూములు భూస్వాముల చేతులలోకి వెళ్లాయి. భూ వివాదాలు సివిల్ కోర్టు పరిధిలోకి వస్తున్నందున భూస్వాములు, ధనికులు, గిరిజనే తరులు అమాయక ఆదివాసీలను కోర్టులచుట్టూ తిప్పుతూ ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారు. అధికరణలు 330, 332,334 ప్రకారం పార్లమెంటు నుండి కిందిస్థాయి వార్డుసభ్యుల వరకు షెడ్యూల్డు ఏరియాలో ఆదివాసీలకే చెందుతాయి. కానీ నాన్- షెడ్యూల్డు ఏరియాలోని వీరు పరుల పాలనలో మగ్గుతున్నారు.*

గుమ్మడి లక్ష్మీనారాయణ

వజ్రోత్సవ భారతావనిలో సమస్త ప్రజానీకం అభివృద్ధి పేరుతో ముందుకు సాగుతుంటే రాజ్యాంగ రక్షణలు ఉండి అమలుకు నోచుకోని ఆదివాసీలు మరోపక్క అటవీ ఫలసాయంపై నిర్బంధాన్ని ఎదుర్కొంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. స్వాతంత్ర్య ఫలాలకు సుదూరంలో 5వ షెడ్యూల్డు హోదా పొందని ఆదివాసీ గూడెలు ఉమ్మడి రాష్ట్రంలో 805 దాకా ఉన్నాయి. అసలు వీరి జీవనానికి భరోసా ఏది? వీరికి కనీస హక్కులేమిటి? వీరిపై పాలకుల వైఖరేమిటి? ప్రజాస్వామిక పాలనలో వీరికి ఏపాటి న్యాయం జరుగుతోంది? అనేవి సమాధానం లేని ప్రశ్నలు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 59,18,073 మంది గిరిజనులు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 6.6 శాతం. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసించే తెగలు 30. మైదాన ప్రాంతాలలో నివసించే తెగలు 5 కలిపి మొత్తంగా 35 ఉన్నాయి. గిరిజనులలో 70 శాతం మంది షెడ్యూల్డ్‌ఏరియా ప్రాంతంలో నివసిస్తుండగా, మరో 30శాతం మైదాన ప్రాంతాలలో నివసిస్తున్నారు. రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతం 31,485 చ.కి.మీ. పరిధిలోని ఆదిలాబాద్, విజయనగరం, వరంగల్, ఖమ్మం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్ (9) జిల్లాలోని 107 మండలాల్లో విస్తరించి ఉన్నది. వాటిలో 46 మండలాల్లో పూర్తిగాను, 61 మండలాల్లో పాక్షికంగానూ ఆదివాసీలు నివసిస్తున్నారు. ఇందులో 5,948 గ్రామాలు రాష్ట్రపతి గెజిట్‌లో గుర్తించబడినవి. ఇంకా నాన్ -షెడ్యూల్డు గ్రామాలుగా మిగిలినవి 805. వీటికి షెడ్యూల్డ్ గుర్తింపు లేదు. 1950 రాజ్యాంగ గెజిట్లో షెడ్యూల్డు గ్రామాలను గుర్తించే ప్రభుత్వ అధికారులు దట్టమైన అటవీ ప్రాంతాలలోకి వెళ్లేమార్గం లేక గుర్తించలేదు. అది ఒక కారణమైతే సాంకేతిక లోపంగా భావించిన ప్రభుత్వం 1980దశకంలో అప్పటి ప్రభుత్వ గిరిజన జిల్లాల్లో సర్వే చేయించింది. ఈ 805 గ్రామాలను 5వ షెడ్యూల్డులో చేర్చమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఫైలు పంపించినప్పటికీ ఆమోదం పొందలేదు. ఇలా 72 ఏళ్ల నిరీక్షణలో రాష్ట్రంలో 78.24 శాతం గ్రామాలకు నేటికీ కరెంటు సౌకర్యం లేదు. 68.8 శాతం గిరిజన విద్యార్థులు ప్రాథమిక విద్యలోను, ఉన్నత విద్యలోను వెనుబడి ఉన్నారు. షెడ్యూల్డు ఏరియా విద్యార్థుల అక్షరాస్యత శాతం పురుషులది 17 శాతం, మహిళలది 8.68 శాతంగా ఉంది. నేటికీ 90శాతం గిరిజనులు కనీస వసతి సౌకర్యాలు లేక జీవిస్తున్నారు. 49 శాతం గిరిజనులు పౌష్టికాహార లోపంతో జీవిస్తున్నారు. 65 శాతం గిరిజనులు దారిద్ర్యపు రేఖకు దిగువన జీవిస్తున్నారు.ఆదివాసీ మహిళలలో ప్రతి వెయ్యి మందికి 80 మంది ప్రసవ సమయంలో బిడ్డతోసహా తల్లి కూడా మృత్యువాతపడుతున్నారు. రాష్ట్రంలో ప్రసవ సమయంలో చనిపోయే మహిళల సగటు 3.65 శాతంగా ఉంది. శిశుమరణాల రేటు రాష్ట్రంలో 53 శాతంగా ఉండగా, ఒక్క ఆదిలాబాద్ ఏజెన్సీలలోనే 63శాతంగా ఉంది. రాష్ట్రంలో 90శాతం మంది ఆదివాసీ గిరిజనులు రక్తహీనతతో బాధపడుతున్నారు. రాష్ట్రంలో 9జిల్లాల్లో ఆదివాసీల అభివృద్ధికై సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ)లు పనిచేస్తున్నా నేటికీ నాన్-షెడ్యూల్డు గూడెలకు ఐటిడిఏల నుండి ఆర్థిక ఫలాలు అందక సతమతమవుతున్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో దేశంలోని ఆదివాసీ సామాజిక పరిస్థితిని మెరుగుపరుచుటకు ప్రత్యేక పరిపాలన విధానాన్ని ఏర్పాటుచేశారు. రాజ్యాంగ నిర్మాణంలో గిరిజనుల కోసం నిర్దేశించిన 5వ షెడ్యూల్డ్‌లో ప్రత్యేక విధివిధానాలు, షెడ్యూల్డు ప్రాంతాల పరిపాలన విధానం రాజ్యాంగంలో షెడ్యూల్డు కింద పేర్కొనబడిన రాజ్యాంగ అధికరణం244 వివరిస్తుంది. గిరిజన సంక్షేమ, అభివృద్ధి విషయాలపై సలహాలు ఇచ్చేందుకు గిరిజన శాసన సభ్యులతో కూడిన సలహా మండలి



ఏర్పాటు జరుగుతుంది. పార్లమెంటు లేదా శాసనసభ్యులు చేసే చట్టాలు ఏజెన్సీ ప్రాంతాలలో అమలు చేసే విషయంలో రాష్ట్ర గవర్నర్‌కు అధికారం ఉంటుంది.గవర్నర్ ఆమోదించిన నిబంధనలు రాష్ట్రపతి ఆమోదంపై అమలులోకి వస్తాయి. గవర్నరును సంప్రదించిన తరువాత ఏ ప్రాంతాన్ని అయినా షెడ్యూల్డు ప్రాంతాలుగా ప్రకటించవచ్చు.అలా ప్రకటించకపోవడం వలన సుమారుగా రెండు లక్షల మంది ఆదివాసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ,సంక్షేమ అభివృద్ధి ఫలాలను పొందలేకపోతున్నారు. 1939 సంవత్సరాల ముందు షెడ్యూల్డు ప్రాంత ఆదివాసీ గిరిజనులు ఎలాంటి పరిస్థితుల్లో ఉండే వారో స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లకు కూడా నాన్-షెడ్యూల్డు ఆదివాసీలు అదే స్థితిలో ఉన్నారు. నాన్ షెడ్యూల్డు ఆదివాసీ గిరిజనులకు స్వాతంత్ర్యం ఇంకా రాలేదేమో? వారికి రాజ్యాంగం ఇంకా అమలు కావలసిఉంది. షెడ్యూల్డు ఏరియాలలో గత 31 సంవత్సరాలుగా 805 గ్రామాలలో రెండు లక్షల మంది ఆదివాసీలు తమ హక్కుల గురించి పాలకుల దృష్టికి తెచ్చినా ఫలించడం లేదు. 2005లో ప్రభుత్వం నియమించిన కోనేరు రంగారావు కమిటీ సూచనలు (74) ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.నెం 1049సైతం నాన్-షెడ్యూల్డు గ్రామాలను షెడ్యూల్డు ప్రాంతంలో కలపాలనే చూపుతున్నాయి. ఇన్నాళ్లుగా 5వ షెడ్యూల్డు సాధన కమిటి,వామపక్ష ఇతర రాజకీయ పార్టీలు, సంస్థలు ఒత్తిడి తేగా కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మేల్కొంది. 2001 జనాభా వివరాలు రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం ఫైలును తిరిగి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖకు పంపింది. ఈలోగా ఎన్నోసార్లు మంత్రి మండలి సమావేశాలు జరిగాయి.కానీ ఆ ప్రతిపాదన మాత్రం కేబినెట్ మంత్రి మండలి ఆమోదానికి పెట్టడం లేదు. ఎందుకంటే 5వ షెడ్యూల్డులోని నాన్-షెడ్యూల్డు గూడెంలలో అపారమైన ఖనిజ సంపద, బొగ్గు నిక్షేపాలు, అల్యూమినియం బాక్సైట్, సున్నపురాయి గ్రానైట్స్, ఇసుక మొదలగు ఖనిజ సంపదతో నిండి ఉన్నాయి. అందువలన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఆదివాసీ గూడెలను షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించినట్లయితే 5వ షెడ్యూల్డు ఏరియాలోని ఆదివాసులకు సర్వహక్కులు ఉంటాయి. కనుక అక్కడి ఖనిజ సంపదను వెలికి తీయాలంటే పెసా చట్టం ప్రకారం ఆదివాసీలతో గ్రామసభ నిర్వహించి ఆ సభల తీర్మానం పొందిన తరువాతనే ఖనిజాలను వెలికి తీసే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ఈ రాజ్యం నాన్ షెడ్యూల్డు ప్రాంతాలను షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించడం లేదని అనుకోవచ్చు. ఆదివాసీల సంక్షేమం కోసం పాటుపడవలసిన ఈ రాజ్యం ఆదివాసీల మనుగడను పూర్తిగా అంతం చేసే విధంగా వ్యవహరిస్తుంది.అంటే ఆదివాసీ ప్రజానీకం ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగం కాదా?వారిపట్ల ఈ రాజ్యాంగానికి ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకు? 5వ షెడ్యూల్డు ప్రాంతంలో ప్రధానంగ భూమిసమస్య షెడ్యూల్డు ఏరియాలో అమలయ్యే1/70 వంటి చట్టాలున్నప్పటికీ ఈ ప్రాంతాలలో 7.50 లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమై ఉన్నది.షెడ్యూల్డు హోదాలేని ప్రాంతాలలో ఆదివాసీ భూముల పరిస్థితి అగమ్యగోచరం.ఈ చట్టం అమలులో లేనందున ఆదివాసీలు నష్టపోతున్నారు. కొన్నివేల ఎకరాల భూములు భూస్వాముల చేతులలోకి వెళ్లాయి.భూ వివాదాలు సివిల్ కోర్టు పరిధిలోకి వస్తున్నందున భూస్వాములు, ధనికులు, గిరిజనేతరులు అమాయక ఆదివాసీలను కోర్టులచుట్టూ తిప్పుతూ ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారు. అధికరణలు 330, 332,334 ప్రకారం పార్లమెంటు నుండి కిందిస్థాయి వార్డుసభ్యుల వరకు షెడ్యూల్డు ఏరియాలో ఆదివాసీలకే చెందుతాయి. కానీ నాన్-షెడ్యూల్డు ఏరియాలోని వీరు పరులపాలనలోమగ్గుతున్నారు. వీరు ప్రత్యేకమైన సంస్కృతి, ఆచార, సంప్రదాయాలు, జీవన విధానం కలిగి ఉంటారు. స్థానికేతరుల పాలనలోదోపిడికీ గురవుతున్నారు. కేవలం అటవీ ఫలసాయం,పరస్పర వస్తుమార్పిడితో సహజీవనం సాగించే ఆదివాసీలు నేటికీ నాన్-షెడ్యూల్డు ఏరియాలలోఉండడం సవరించిన చట్టాలవల్ల అటవీ అధికారుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయి. ఆదివాసీలు షెడ్యూల్డు ఏరియా హక్కులకు నోచుకొనేది ఎప్పుడు?కనీసం ప్రజాసమస్యలపై పోరాడేప్రజాసంఘాలు, మానవ హక్కుల, పౌరహక్కుల సంఘాలు,ప్రధాన ప్రతిపక్ష, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు దీనిని గురించి మాట్లాడే పరిస్థితి లేదు. షెడ్యూల్డు హోదా కోసం నాన్ షెడ్యూల్డు ఏరియా గ్రామాల ఆదివాసీలు సంఘటితమై మరో చారిత్రక పోరాటానికి సన్నద్ధం కాకపోతే ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకమే! ●

# మానవత్వాన్ని మంటగలుపుతున్న మూఢనమ్మకాలు!

పూసాల సత్యనారాయణ

మూఢనమ్మకాల వలన మానవీయ విలువలు మానవత్వం మంట కలుస్తున్నాయి. ఇది అక్షరాలా నిజం. దయ్యాలు, భూతాలు క్షుద్రపూజలు అతీతశక్తుల గురించి టీవీ సిరియల్స్, ఇతర వినోద కార్యక్రమాల్లో ప్రసారం చేయడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అబద్ధాలని నిజమని ప్రచారం చేయడం కూడా సాంఘిక నేరమే అవుతుంది. చదువు అజ్ఞాన అంధకారాన్ని తరిమి కొడుతుందా లేదాదగ్గరకు చేస్తుందా తెలుస్తూనే ఉంది. పండితులు, మేధావులు పట్టాలు పుచ్చుకున్న వారు, పిహెచ్‌డి చేసిన ఉద్దండులు కూడా గుడ్డిగా నమ్మడం వారి అజా నానికి అద్దంపడుతుంది. అసలే భారత దేశం మూఢనమ్మకాలకు పుట్టినిల్లు. దానికితోడు బాబాలు, మాఠాధిపతులు, స్వామీజీలు, ఆధ్యాత్మికవేత్తలు అగ్నికి ఆజ్యం పోసినట్లు అశాస్త్రీయమైనవి, సనాతన సంప్రదాయం పేరిట ప్రవచనాలు చేసి ప్రజలను పక్కదారులు పట్టిస్తున్నారు. విజ్ఞాన స్పృహ లేని పాలకులు వారికే ఎర్రతివాచీలు పరచి స్వాగతం పలికి సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారు. దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుందో ప్రజలు గమనించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మూఢనమ్మకాలు మనిషిని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి అంటే మనమే దాన్ని పెంచి పోషించి తలపై పెట్టుకొని ఊరేగుతున్నాం. 'నీ ఆలోచన రూపమే నీవు' అన్న పరమార్థం తెలియక తాను కూర్చున్న కొమ్మనే గొడ్డలితో నరుకుతున్నాడు. ఇది మూర్ఖత్వం కాకుండా మరేమీ అవుతుంది. రుజువుగాని అతీతశక్తుల కొరకు ఆరాటపడి అసలే చిన్నదైన అమూల్య జీవితాలను మరింత చిన్నదిగా చేసుకొంటున్నారు. ఆకును నలిపినప్పుడే అసలు వాసన బయటపడుతుంది. విషయాన్ని హేతువాదం అన్న పాదరసంతో కడిగితే అసలు రంగు తెలుస్తుంది. ప్రశ్నించే తత్వంలేని మనిషి వాస్తవాన్ని తెలుసుకోలేడు. ఈ సూత్రం ఆధారంగానే నికోలస్ కోపర్నికస్ సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని రూపొందించాడు. దానిని రుజువు చేసింది గెలీలియో భౌతిక శాస్త్రవేత్త. ప్రశ్నించే తత్వంతోనే సర్ఐజాక న్యూటన్ ఖగోళ శాస్త్రవేత్త గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విశ్వరహస్యాలు చేధించారు.విజయ సంకేతం ఎగురవేశారు. ముందు తరానికి వెలుగుబాట చూపారు. వైజ్ఞానిక స్పృహతో వారిని స్పూర్తిగా తీసుకొని ప్రసారమాధ్యమాలు సమాజంలో ఉన్న కుళ్లను ఎండగట్టాలి.కానీ వాటిని బలోపేతం చేయడం సరైనది కాదు. సినీ, టివి రచయితలకు ప్రజలకు మంచి సందేశం ఇచ్చే ఇతివృత్తం దొరకడం లేదా? క్షుద్రపూజలు, చేతబడులు, పిశాచాలు తప్ప. వీటి విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఏమి ప్రయోజనం లేదు. మతాలు,సంస్కృతి సంప్రదాయాల ముసుగులోప్రాణాలు కోల్పోతున్నారు.ఒక చోట కోయదొర చెప్పాడని భార్య ఆరోగ్యం కోసం పసికందును నరబలి ఇచ్చాడో భర్త.మరోచోట మంత్రాలు, బాణామతి నెపంతో స్త్రీని నగ్నంగా ఊరేగించి చెట్టుకు కట్టేసి రాళ్లతో కొట్టి చంపారు. ఇది మనిషి చేసే పనేనా? మానవత్వం ఉందా? ఎంత ఘోరం, పౌరహక్కులకు భంగం కలుగుతుంది.హేతుబద్ధమైన నమ్మకం వలన సదాచారాలు పుడుతాయి. అర్థంలేని ఆచారాల వలన సతీసహగమనం బాణామతి,అంటరానితనంపుట్టింది. పాతుకొనిపోయిన మూఢనమ్మకాలను రూపుమాపుటకు నడుం బిగించిన వారిలో కందుకూరి వీరేశలింగం,ఈశ్వరచంద్ర, విద్యాసాగర్, డాక్టర్ అంబేద్కర్,జోత్యిరావుఫూలే, రాజా రామ్మోహన్ రాయ్, మొదలైన సంఘసంస్కర్తలు ఉన్నారు. బ్రిటిష్ వారితో పోరాటం చేసి చట్టాలు తీసుకొచ్చారు. వారి జీవితాలను త్యాగం చేసి సమాజంలో మార్పును తీసుకొచ్చారు. నేటి విద్యావంతులు వాటిని పట్టుకొని వేళ్లాడుతున్నారు.ఆలోచనా విధానం మారాలి. మానవీయ విలువలు కాపాడాలి.ప్రసార మాధ్యమాలు, వ్యాపార కేంద్రాలుగా మారవద్దు. రాజకీయాలకు అతీతంగా శాస్త్రీయ దృక్పథంతో నిజాయితీగా పనిచేసినప్పుడే సమాజంలో పెనవేసుకొనిపోయిన మూఢనమ్మకాలను కూకటివేళ్లతో పెకిలించవచ్చు. అందరు నిర్మాతలు,రచయితలు ఆ దిశగా అడుగులువేయాలి.●

# వివాదాలలో చిక్కుతున్న విశ్వవిద్యాలయాలు

జి.వి.ఆర్

సమాజానికి దిక్సూచిగా నిలవాల్సిన తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ వర్సిటీల ఉపకులపతులు (వీసీ) ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. కొందరు ప్రభుత్వ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా తెలంగాణ వర్సిటీ వ్యవహారం ముదిరి రోడ్డున పడి, ఉపకులపతి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఢీ అంటే ఢీ అంటున్నారు. ఒకరు నియమించిన రిజిస్ట్రార్‌ని మరొకరు తొలగించి కొత్త వారిని నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తుండటంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. తెలంగాణ వర్సిటీలో అనధికార పదోన్నతులు, అక్రమ నియామకాలు, నిధుల దుర్వినియోగం తదితర అంశాల్లో వీసీపై విజిలెన్స్, ఎసిబికి ఫిర్యాదు చేయాలని విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశంలో తీర్మానించడం గమనార్హం. దీంతోపాటు పలు ఇతర వర్సిటీల్లోనూ పాలన గాడి తప్పింది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రస్తుత ఉపకులపతులు అందరూ పలువురు ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్నారు.దీనికి ప్రధాన కారణం అలసత్వం,అసమర్థత, అనుభవం లేకపోవడం. రాష్ట్ర యూనివర్సిటీల నేటి ఉపకులపతులు 2021 సంవత్సర మధ్యకాలంలో పదవీ బాధ్యతలు తీసుకున్నారు. దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఇంతవరకు యూనివర్సిటీల ప్రధాన సమస్యలైన అధ్యాపకుల కొరత, నిధులలేమి, అంతర్జాతీయ, జాతీయస్థాయిల్లో యూనివర్సిటీ గుర్తింపుకి కావలసిన పనితనం, విద్యార్థుల ఉపాధి, నైపుణ్యాలను మెరుగుపరచడం లాంటి ప్రధాన సమస్యలను వదిలేసి ఇష్టం వచ్చినట్లు అక్రమ నియామకాలు, పదోన్నతులు, కక్ష్య సాధింపులు, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం లాంటి అంశాల వల్ల ప్రస్తుత ఉపకులపతులు అసమర్థంగా ఉంటూ ప్రధాన సమస్యలను ఫోకస్ చేయకుండా, యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలనే భావనను కోల్పోతున్నట్లు తెలుస్తున్నది. విశ్వవిద్యాలయాల వీసీలపై తరచూ ఆరోపణలు వస్తుండటం ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోంది. వారి నియామకాల సమయంలో ఉదాసీనంగా వ్యవహరించడమే ఇందుకు కారణమని విద్యావేత్తల, విద్యార్థి నాయకుల అభిప్రాయం. ఉపకులపతుల నియామకం కోసం 2021లో జరిగిన సెర్చ్ కమిటీల సమావేశాల సమయంలోనే పలువురి పేర్లపై ఆరోపణలు వచ్చాయి. విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలతో మూడేళ్లపాటు ఓ ఆచార్యుడి గైడ్ షిప్ విశ్వవిద్యాలయం రద్దు చేసింది. ఆ విషయం సర్కారు దృష్టికి వెళ్లినా ఆయన్ను ఒక వర్సిటీకి ఉపకులపతిగా నియమించారు.ఇప్పుడు ఆయనే ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. మరికొందరు రాజకీయ నాయకుల సిఫార్సుతో వీసీలుగా నియమితులయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ప్రొఫెసర్‌గా పదేళ్ల అనుభవం లేని వారిని, గతంలో అవినీతి ఆరోపణలు ఉన్న వారికి, నిబంధనల ప్రకారం ఎక్కువ వయస్సు ఉన్నవారికి, మొదటి దఫాలో పెద్దగా పనిచేయకున్నా మళ్లీ రెండోసారి ఇవ్వడం లాంటి అంశాలే వారి నియామక ప్రక్రియ ఎలా జరిగిందో అర్థమవుతుంది. రాష్ట్రంలో రెండో అతిపెద్దదయిన కాకతీయ విశ్వవిద్యాలయంలో పదవీ విరమణ పొందిన ఆచార్యుడుని రిజిస్ట్రార్ కొనసాగిస్తుండడం విమర్శలకు తావిచ్చింది. ఆయన పదవీకాలాన్ని మరో యేడాది పొడిగిస్తూ సర్కారు జీవో ఇవ్వడం విడ్డూరం. ఇంతకుముందు ఎప్పుడూ రెండు తెలుగు రాష్ట్రాల్లో విశ్రాంత ఆచార్యుడిని రిజిస్ట్రార్‌గా నియమించిన దాఖలాలు లేవు. కాకతీయ యూనివర్సిటీలో అధ్యాపకుల మీద కక్ష్యసాధింపు చర్యలు జరుగుతున్నాయని స్వయంగా అధ్యాపకుల సంఘం వినతులు ఇవ్వడం విచారకరం. తమ అనుమతి లేకుండా ఏ ఒక్క ఉద్యోగినీ నియమించరాదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా, కొద్ది రోజుల క్రితం జెన్టీయూహెచ్‌లో పొరుగు సేవలకింద పలువురిని నియమించడం చర్చనీయాంశంగా మారింది. ఓవైపు కళాశాలలు స్వయంప్రతిపత్తి దిశగా అభివృద్ధి చెందాలని యూజీసీ చెబుతుండగా, ఈ వర్సిటీలో ఓ విభాగానికి అటానమస్ హోదా రద్దు చేసి ఇంజినీరింగ్ కళాశాలలో విలీనం చేయాలన్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. వర్సిటీ పరిధిలో డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లను పదవీకాలం ముగియకముందే మారుస్తూ ఉన్నారన్న రిజిస్ట్రార్ పదవీకాలాన్ని తరచూ పొడిగిస్తుండడం గమనార్హం. వర్సిటీలో పలు నిర్ణయాల అమలులో పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు ఉన్నాయి. బాసర ఆర్జీయూకేటీలో భోజనం బాగుండటం లేదని, మెస్ గుత్తేదారును మార్చాలని తొమ్మిది నెలల క్రితం విద్యార్థులు ఆందోళన చేశారు. వారం రోజుల్లో కాంట్రాక్టు రద్దుచేస్తామని అప్పట్లో వీసీ ప్రకటించారు.తర్వాత ఐటిమంత్రి సైతం ఆరా తీశారు. అయినా ఇప్పటికీ పాత కాంట్రాక్టరే కొనసాగుతున్నారు. ఇటీవలి వరకు డైరెక్టరు రూ.5 లక్షల వరకు చెక్ పవర్ ఉండేది. కొన్ని రోజుల క్రితం దాన్ని తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇక ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి ఫీజును రూ.2,500 నుంచి ఏకంగా ఇప్పుడు రూ.25వేలు పెంచడం విమర్శలకు తావిచ్చింది. పరిశోధన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఫెలోషిప్‌లు ఇవ్వడానికిబదులు, పేద విద్యార్థులు పరిశోధనకు దూరం చేసేలా అధిక ఫీజులు పెంచడం సరికాదని విద్యార్థుల అభిప్రాయం. శాతవాహన వర్సిటీ ఉపకులపతి రాగానే 12-బి స్టేటస్ తీసుకురావడంలో కృషి చేసినా అక్కడ కూడా క్రీడా విభాగంలో ఒక అధ్యాపకుని ఆధ్వర్యంలో నిధులు దుర్వినియోగం జరిగిందని, ఆయనను తొలగించాలని విద్యార్థి సంఘాలు ఆయనను తొలగించాలని విన్నవించినా ప్రయోజనం లేదు. ఆయన పదవీ విరమణ పొందినా ఇప్పటికీ ఆయన పెత్తనమే నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూనివర్సిటీలను అభివృద్ధి చేయమని పలు వివాదాలు ఉన్నప్పటికీ వారి పనితనంతో యూనివర్సిటీలు అభివృద్ధి చేస్తారని ప్రభుత్వం నియమిస్తే ఇష్టం వచ్చినట్లు ఉపకులపతులు ప్రవర్తిస్తున్న తీరు విద్యార్థులకు, అధ్యాపకులకు నచ్చటం లేదు.వారి గుణాత్మక నిర్ణయాలు, పరిపాలన అనుభవం, మాత్రమే యూనివర్సిటీకి దోహద పడతాయి. రెండు సంవత్సరాలు పూర్తి అయిన రెగ్యులర్ అధ్యాపకుల నియామకాలను ఉపకులపతులు కృషి చేయట్లేదు. కొత్త కోర్సుల ప్రస్తావన లేదు. ఉన్న కొన్ని కోర్సుల నిర్వహణ కూడా సరిగా లేదు. సకాలంలో పిహెచ్‌డి ప్రవేశాలు కూడా చేయట్లేదు. పిజి.పిహెచ్‌డి శాస్త్రీయ బద్ధంగా లేకుండా, ఫీజులను అధికంగా పెంచారు. ఇలా చాలా వివాదాల్లో ప్రస్తుత ఉపకులపతులు సమయాన్ని వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా ఉపకులపతులు అందరు యూనివర్సిటీల అభివృద్ధికై, అంతర్జాతీయ గుర్తింపులకై, విద్యార్థులు ఉపాధి, నైపుణ్యాల పెంపుకై కృషి చేయాలి. కనీసం మిగిలిన యేడాది పదవీకాలంలో అయినా వర్సిటీలలో వివాదాలకు తావులేకుండా పనిచేస్తారని ఆశిద్దాం. ●

# ఒక్కరోజులో కరోనా కేసులు 400, మృతులు 2

## దేశంలో మొత్తం బాధితులు 4,49,89,744

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 400 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,89,744కిచేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,52,908మంది కోలుకోగా 4972 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,864కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,152కి చేరగా, 80,20,262మంది వరకు కోలుకున్నారు. 1,48,552 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,05,864కి చేరింది. అందులో 68,31,994మంది కోలుకున్నారు. 71,927మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 40,88,265కి చేరింది. అందులో 40,47,779మందికోలుకున్నారు. 40,355మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 36,10,475కి చేరింది. అందులో 35,72,315మంది కోలుకున్నారు. 38,079 మంది మరణించారు.

# మూడేళ్ల పరిమితితో రాహుల్‌కు పాస్‌పోర్టు జారీ

## నేడు అమెరికా పయనం

**న్యూఢిల్లీ, మే 28:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి స్థానిక కోర్టు నిరభ్యంతర ధ్రువపత్రం జారీచేసిన రెండు రోజుల తర్వాత ఆదివారం కొత్త ఆర్డినరీ పాస్‌పోర్టు అందుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాహుల్‌గాంధీకి పాస్‌పోర్టు జారీ చేస్తున్నట్లు పాస్‌పోర్టు కార్యాలయం ఆదివారం ఉదయం హామీ ఇచ్చింది. మధ్యాహ్నంలోపు రాహుల్ పాస్‌పోర్టు అందుకున్నారని కార్యాలయం అధికారులు తెలిపారు. మూడు నగరాలపర్యటన నిమిత్తం అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోకు సోమవారం సాయంత్రం వెళ్లడానికి రాహుల్‌గాంధీ సిద్ధమయ్యారు. తాను ఎంపీగా కొనసాగినప్పుడు తనకు జారీ చేసిన పాత దౌత్య పాస్‌పోర్టును రాహుల్‌గాంధీ సరెండర్ చేసిన తర్వాత సాధారణ పాస్‌పోర్టు కోసం ఆయన దరఖాస్తు చేసుకున్నారు. మోడీ ఇంటిపేరుకు సంబంధించి రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో దాఖలైన పరువునష్టం కేసులో గుజరాత్‌కోర్టు ఆయనను దోషిగా నిర్ధారించి రెండేళ్ల శిక్ష విధించగా తదనంతరం ఆయన ఎంపీగా అనర్హుడైన విషయం తెలిసిందే. శాన్‌ఫ్రాన్సిస్కో పర్యటనలో భాగంగా ప్రతిష్ఠాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలోని విద్యార్థులతో రాహుల్‌గాంధీ సంభాషిస్తారు. అలాగే అక్కడ నిర్వహించే మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించనున్నారు. వాషింగ్టన్ డిసిలోని మేధావులు, చట్టసభ్యులతో రాహుల్‌గాంధీ సమావేశాలు నిర్వహిస్తారు. అమెరికాలో వారం రోజులపాటు సాగే పర్యటనలో భాగంగా భారతీయ అమెరికన్‌లనుద్దేశించి రాహుల్‌గాంధీ ప్రసంగించే అవకాశం ఉంది. అలాగే చట్టసభ్యులతో, మేధావులతో, వాల్‌స్ట్రీట్ అధికారులతో, యూనివర్సిటీ విద్యార్థులతో భేటీ కానున్నారు. వచ్చే నెల న్యూయార్క్‌లో భారీ బహిరంగసభలో పాల్గొనడంతో రాహుల్‌గాంధీ పర్యటన ముగియనున్నది. న్యూయార్క్‌లోని జేవిట్స్ సెంటర్‌లో ఈ భారీ బహిరంగసభ జరగనున్నది. రాహుల్‌గాంధీకి పదేళ్లకు బదులు మూడేళ్ల కాలానికి సాధారణ పాస్‌పోర్టు జారీకి సంబంధించిన శుక్రవారం ఢిల్లీలోని కోర్టు నిరభ్యంతర సర్టిఫికెట్ మంజూరు చేసింది. పాస్‌పోర్టుకాలపరిమితిపై బిజెపి నేత సుబ్రమణియన్‌స్వామి లేవనెత్తిన అభ్యంతరం దృష్ట్యా రాహుల్‌గాంధీకి పాస్‌పోర్టు పదేళ్లకు బదులుగా మూడేళ్లకే ఇచ్చారు. నేషనల్ హెరాల్డ్ కేసు పెండింగ్‌లో ఉన్నదని, దీనికి సంబంధించి రాహుల్‌గాంధీ కోర్టుకుక్రమం తప్పకుండా స్వయంగాగాని, ఆయన న్యాయవాది కాని హాజరుకావాల్సి ఉన్నదని, కేసు విచారణకు ఆటంకం కాని, ఆలస్యం కానీ కాకూడదని కోర్టు పేర్కొంది. కాగా, ఈ కేసులో సుబ్రమణియన్‌స్వామి ఫిర్యాదిదారుడు కాగా రాహుల్‌గాంధీ నిందితుడు. మామూలుగానైతే సాధారణ పాస్‌పోర్టు పెద్దవాళ్లకు పదిసంవత్సరాల కాలపరిమితికి జారీ చేస్తారు. రాహుల్‌గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం ఖాళీ అయినట్లు గత మార్చి 24న ప్రకటించారు. రాహుల్‌గాంధీపై పరువునష్టం కేసు దాఖలై ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష పడటంతో లోక్‌సభ సభ్యత్వానికి ఆయన అనర్హుడైన సంగతి విదితమే. కాగా, తనకు పాస్‌పోర్టు నిమిత్తం నిరభ్యంతర సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ మంగళవారం రాహుల్‌గాంధీ కోర్టును ఆశ్రయించారు.



# ప్రపంచదేశాల్లో 76.69 కోట్లకు చేరిన వైరస్ రోగులు

## 69.36 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 28:** ప్రపంచదేశాల్లో కరోనా రోజురోజుకూ పెరుగుతూ పోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకూ 76.69 కోట్లమందికరోనాసోకి వారిలో 69.36 లక్షలమంది చనిపోయినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకూ మాస్క్ 1335కోట్ల 52 లక్షల 64 వేల 024 డోసులు టీకాలు వేసినట్లు సంస్థ వెల్లడించింది. కాగా కొత్తగా 2,65,656 కేసులు వెలుగులోకి వచ్చాయి. యూరోప్ దేశాల్లో 27.64 కోట్లకేసులు వెలుగులోకిరాగా పశ్చిమ పసిఫిక్ దేశాల్లో 20.37 కోట్లకేసులు నమోదు అయ్యాయి. ఉత్తర,దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 19.27 కోట్లవరకూ కేసులు వెలుగులోకి రాగా ఆగ్నేయాసియా దేశాల్లో 6.12కోట్లకేసులు నమోదయ్యాయి. తూర్పుమధ్యధరా ప్రాంత దేశాల్లో ఇప్పటివరకూ 2కె33,74,172 కేసులునమోదయినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. ఇక ఆఫ్రికా దేశాల్లో మొత్తం 95,30,267 కేసులు ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇవన్నీ కూడా ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ కేంద్రాలనుంచి సేకరించిన గణాంకాలే. ఇక అమెరికా పరంగాచూస్తే ఇప్పటివరకూ 10.34కోట్లకేసులు వెలుగులోకి వచ్చాయి. అదే చైనాలోఅయితే ఆదేశం చూపిస్తున్న లెక్కలప్రకారం 9.92 కోట్లకేసులు నున్నట్లు తేలింది. భారత్‌లో 4,50 కోట్లకేసులు వెలుగులోకి రాగా మరణాలు 5,31,843వరకూ నమోదయ్యాయి. అలాగే ఫ్రాన్స్‌లో 3.90కోట్ల కేసులు, జర్మనీలో అయితే 3.84కోట్లకుపైగా నమోదయినట్లు వెల్లడించింది. ఇక బ్రెజిల్‌లో కూడా3.75కోట్ల కేసులు వెలుగులోకివచ్చాయి. జపాన్‌లో 3.38కోట్లు, కొరియాలో 3.15కోట్లు, ఇటలీలు 2.58కోట్లు, బ్రిటన్‌లో 2.46 కోట్లు, రష్యా సమాఖ్యలో 2.29కోట్లు, తుర్కియేలో 1.70 కోట్లవరకూ కేసులు నమోదయినట్లు వెల్లడించింది.

# ఆడపిల్ల పుట్టిందని ఏనుగుపై ఊరేగింపు



## ఆకుటుంబంలో సంతోషాల సంబరం

**కొల్హాపూర్, మే 28:** తమ కుటుంబంలో 35 సంవత్సరాల తర్వాత ఆడపిల్ల పుట్టిందని, లక్ష్మీదేవితో సమానమని చెపుతూ ఆ కుటుంబంమొత్తం అంగరంగ వైభవంగా వేడుకలునిర్వహించింది. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌జిల్లా పచ్‌గావ్‌లోనివసించే గిరీష్‌పాటిల్‌కు ఐదునెలల క్రితం కూతురుపుట్టగా ఆయన సంతోషంతో పట్టలేకపోయారు. ముద్దుగా ఆమెకు ఐరా అని పేరుపెట్టుకున్నాడు. 35ఏళ్లుగా తమ కుటుంబంలో ఆడ సంతానమే లేదని, అటువంటిది ఇపుడు బాలిక జన్మించడంతో తన బిడ్డను ఇంటికి ఆహ్వానించేందుకు ఘనంగా ఏర్పాట్లుచేసాడు. అంతేకాకుండా ఏనుగు అంబారీపై ఊరేగింపుగా ఇంటికి తీసుకువచ్చాడు. డప్పు వాయిద్యాలమధ్య తన బిడ్డను అందరికీ చూపిస్తూ ఘనంగా గిరీష్‌పాటిల్ తీసు కువచ్చాడు. ఎంతోకాలంగా ఆడపిల్ల కోసం తమ వంశం ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. ఇంతకాలం తర్వాత తమకు ఆడపిల్ల పుట్టడం ఎంతో సంతోషం కలిగించిం దన్నారు. ఆడపిల్ల పుట్టిందంటే ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో వివక్ష కొనసాగుతూనే ఉంది. ఆడబిడ్డ కడుపులో ఉందని తెలియగానే బలవంతంగా అబార్షన్లు చేయిస్తున్న వారు కూడా లేకపోలేదు. అలాంటి తరుణంలో తన ఇంటికి వారసురాలిగా వచ్చిన బాలికను భారీ ఊరేగింపుతో ఇంటికి తీసుకు వచ్చిన వైనం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# ఢిల్లీలో రెజ్లర్ల నిరసనపై పోలీసుల అణిచివేత

## మహాప్రదర్శన నిర్వహిస్తున్న రెజ్లర్లను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీస్, ఘాజీపూర్ సరిహద్దు వద్ద రైతునేతల అడ్డగింత





**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటు భవనానికి రెండు కిలో మీటర్లలోపే 35 రోజులుగా నిరవధిక నిరసన చేస్తున్న మహిళా రెజ్లర్లను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని బస్సుల్లోకి ఎక్కించారు. కొత్త పార్లమెంటుభవనం ప్రారంభోత్సవ సందర్భంలోనే టాప్ రెజ్లర్లు వినేష్ పొగట్, సాక్షిమాలిక్, భజరంగ్‌పూనియా వంటివారు పార్లమెంటు భవనం వైపునకు ప్రదర్శన నిర్వహించేందుకు ముందుకు రావడంతో పోలీసులు వారిని నిబంధనలు ఉల్లంఘించారని అడ్డుకున్నారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ గేమ్స్ మెడల్ విజేతలు ఛాంపియన్లను సైతం పోలీసులు పట్టుకుని లాక్కుంటూ వెళ్లి బస్సుల్లో కుక్కారు. అథ్లెట్లు అందరూ కలిసి మహిళా సమ్మాన్ మహాపంచాయత్ నిర్వహించేందుకు నిర్ణయించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ అధికార బిజెపి ఎంపి కూడా అయిన సింగ్‌పై మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధిస్తున్నాడని, అనేకమంది మహిళా అథ్లెట్లు ఇతని దాష్టీకాలకు బలయ్యారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణలపైనే దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు కూడా నిర్వహించి బ్రిజ్‌భూషణ్‌ను ముందు అరెస్టు చేయాలన్న డిమాండ్ వచ్చింది.

జంతర్‌మంతర్‌వద్ద ఢిల్లీపోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంచేసారు. నిరసన తెలుపుతున్న ప్రాంతంలో మహాపంచాయత్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నారన్న సమాచారంతో మరింతగా భద్రతపెంచారు. అయితే రెజ్లర్లు మాత్రం తమ నిరసనప్రదర్శనను కొనసాగిం చేందుకు ముందుకు రావడంతోపోలీసులకు రెజ్లర్లకు మధ్య వాగ్వాదంపెరిగి ఉద్రిక్తతలకు దారితీసింది. వినేష్ ఫొగట్, సంగీతాఫొగట్‌లు భద్రతా బారికేడ్లను దాటుకుని ముందుకు వచ్చే ప్రయత్నంచేసారు. మొత్తం అందరినీ బస్సుల్లోకి ఎక్కించి అక్కడినుంచి తరలించామని, పరిస్థితి ప్రశాంతంగానే ఉందని ఢిల్లీ శాంతిభద్రతల విభాగం ప్రత్యేక కమిషనర్ దీపేంద్ర పాఠక్ పేర్కొన్నారు. అథ్లెట్లను అందరినీ నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను అదుపులోకి తీసుకున్నామని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, విచారణ తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గతనెల 23వ తేదీనుంచి రెజ్లర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నప్పటినుంచి పోలీస్ అధికారులు ఆ నిరసన ప్రాంతాన్ని క్లియర్‌చేయాలని శతవిధాలా ప్రయత్నించారు. పార్లమెంటు ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన 20 ప్రతిపక్ష పార్టీలనాయకులు పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించారు.

పోలీసుల అణిచివేత చర్యలు, దమననీతి వం టివి తమ నిరసనను అడ్డుకోలేవని, తమ నిరసన మరిం తగా కొనసాగిస్తామని ప్రకటించారు. ఇదిలా ఉంటే ఘాజి పూర్ సరిహద్దు వద్ద రెజ్లర్ల మహాపంచాయత్‌కు మద్దతుగా వస్తున్న కిసాన్‌నేత రాకేష్ తికాయత్ మరికొందరిని అడ్డుకున్నారు.

వారందరినీ ఢిల్లీకి వచ్చేందుకు అనుమతించలేదు. రెజ్లర్ల నిరసనను బలవంతంగా అణిచివేత చర్యలకు పాల్పడుతున్న పోలీస్ చర్యలపై సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్‌ఏచూరి, ఎఐసిసిప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్, ఇతర విపక్ష పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# 12న పాట్నాలో ప్రతిపక్షాల ఐక్య సమావేశం



**న్యూఢిల్లీ, మే 28:** ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా వచ్చేనెల 12వ తేదీ పాట్నాలో సమావేశం అయి 2024 సార్వత్రిక ఎన్నికలకుగాను ఒక నిర్దిష్టమైన వ్యూహం రూపొందించేందుకు నిర్ణయించాయి. సుమారు 18కిపైగా భావసారూప్యత కలిగిన ప్రతిపక్షాలు ఈ మహాసభకు హాజరవుతారని అంచనా. అయితే ఇది కేవలం సన్నాహక సమావేశం మాత్రమేనని, తర్వాత ప్రధాన కూటమి సమావేశం జరుగుతుందని ఒక పార్టీ నేత తెలిపారు. మొత్తం 20 మందిప్రతిపక్ష పార్టీలు సమైక్యంగా కొత్తపార్లమెంటుభవనం ప్రారంభోత్సవాన్ని బ్యాయ్‌కాట్‌చేసాయి. పార్టీలన్నీ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతులమీదుగా ప్రారంభోత్సవంజరిపించలేదని, దేశ ప్రథమ మహిళచేతులమీదుగానే ప్రజాస్వామ్య వ్యవస్థకు కేంంద్రం అయిన పార్లమెంటు ప్రారంబోత్సవం జరిపించాల్సి ఉండగా మోడీ ప్రారంభోత్సవం చేయడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనన్నారు. రాష్ట్రపతి ఒక్కరే ప్రభుత్వం, విపక్షాలు, ప్రతి దేశ పౌరుని రూపంలో ఆమె నిలుస్తారని భారత ప్రథమ పౌరురాలిగా రాష్ట్రపతి ఉంటారని గుర్తుచేసారు. ఆమె చేత పార్లమెంటు భవనం ప్రారంభిస్తే ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరూపితం అయ్యేదని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రాధాన్యత ఉండేదని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రధాన ప్రతిపక్షాలన్నింటితోనే భేటీ అయి విపక్ష ఐక్యతకు కృషిచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని పాట్నాలోనే తొలుత సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. నితీష్ ఖర్గేతోపాటు రాహుల్ గాంధీని కూడా ఢిల్లీలో కలుసుకున్నారు. మమతా బెనర్జీ, అరవింద్‌కేజ్రీవాల్, సమాజ్‌వాదిపార్టీలు కాంగ్రెస్‌పార్టీ పట్ల కొంతమేర విముఖంగా ఉంటే మమతా బెనర్జీ ఎవరికివారు సొంత వ్యూహంతో వెళ్లేందుకు అంగీకరించారు. ఇక ప్రాంతీయ పార్టీలన్నీ కూడా బిజెపిని 2024లో కట్టడిచేసేందుకు సమైక్యంగా ముందుకు కదలాలని నిర్ణయించారు. రాష్ట్రాల్లో తమ పార్టీలను గెలిపించుకోవడం, ఆపై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 200కిపైగా స్థానాలు సాధించేటట్లు కృషిచేయడం వంటి అజెండాతో ముందుకువస్తున్నారు.



# ఉక్రెయిన్ రాజధానిపై రష్యా డ్రోన్ దాడులు

**క్కీవ్, మే 28:** ఏడాదిన్నరకాలంగా ఉక్రెయిన్‌పై దండయాత్ర నిర్వహిస్తున్న రష్యా ఇపుడు తాజాగా రష్యారాజధానిపై డ్రోన్లతో దాడులునిర్వహిస్తోంది. ఆదివారం ఉక్రెయిన్ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో రష్యా ఏకంగా రాజధానిపైనే డ్రోన్లతో దాడులు, వైమానిక దాడులునిర్వహిస్తోంది. ఈనెలలోనే 14వ పర్యాయం క్కీవ్‌పై దాడులకు ఉపక్రమించింది. వైమానిక రక్షణ వ్యవస్థలతో ఈ విరివిగా దాడులు జరిపింది. సుమారు 40 డ్రోన్లు క్కీవ్ రాజధానినరగంపై ప్రయోగించినట్లు సమాచారం. ఒక వ్యక్తి ఈ దాడుల్లో చనిపోయాడని కూడా ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. 1541 ఏళ్లక్రితం అధికారికంగా ఈ దేశం ఆవిర్భావ దినోత్సవాన్ని జుపుకుంటున్న ఆదివారం రోజే రష్యా ఈ దాడులకు ఉపక్రమించడంపై ఉక్రెయిన్ తీవ్రనిరసన ప్రకటించింది. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వీధుల్లో ర్యాలీలు, జాతరలు, ప్రత్యేక వస్తుప్రదర్శనలు ఏర్పాటుచేసారు. రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత ఆదేశ వైమానిక దళాలు అతిపెద్దడ్రోన్ దాడులను నిర్వహించినట్లు క్కీయవ్ మిలిటరీ ప్రతినిధి సెర్హీ పాప్‌ఖో వెల్లడించారు. ఇరాన్‌తయారీ షహీద్‌డ్రోన్లను ఈ దాడుల్లోప్రయోగిస్తోందని ఆయన ఆరోపించారు. మానవ రహిత డ్రోన్‌దాడులతో మన శత్రువు మనల్ని పలకరించి అభినందిస్తోందని పాప్కో టెలిగ్రామ్ ఛానల్‌లోమాట్లాడుతూ విమిర్శంచారు. అనేక మార్గాల్లో ఈదాడులు నిర్వహించారని, వైమానికరంగపరంగా పూర్తిస్థాయిలో హెచ్చరికలు జారీచేసామని రష్యా వైమానిక డ్రోన్ దాడులు ఐదు గంటలపాటు కొనసాగాయని చెప్పారు. మేయర్ విటాలి క్లిట్చికో మాట్లాడుతూ 41 ఏళ్ల మిలిటరీ పాలన కేంద్రంలో పనిచేస్తున్న ఒకరు చనిపోయారని, మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలయినట్లు తెలిపారు. క్కీవ్‌ప్రాంతంలోని అనేక జిల్లాలు రాత్రివేళల్లో జరుగుతున్న ఈ దాడులతో తీవ్ర ఇబ్బందులు పాలయ్యాయని, మూడు మిలియన్ల జనాభాకు మించి ఉన్న జిల్లాలపైనే శత్రువు దాడులుచేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ శకలాలు పడటంవల్ల తొమ్మిది అంతస్తుల భవనంనుంచి దట్టమైన పొగలు కమ్ముకున్నాయని క్కీవ్ మిలిటరీ అధికారులు వెల్లడించారు.

# మణిపూర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

## 40మంది హతమయినట్లు సిఎం వెల్లడి

**ఇంఫాల్, మే 28:** మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండలో పారామిలిటరీ దళాలకు మిలిటెంట్లకు మధ్య పోరాటం ఉధృతం అయింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో గడచిన ఎనిమిది గంటల్లో ఉద్రిక్తతలు చెలరేగాయి. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాట్లాడుతూ ఇప్పటివరకూ 40 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదులు ఎం16, ఎకె47 తుపాకులు, స్నిపర్ తుపాకు లతో పౌరులపైకి విజృంభిస్తున్నారని, అనేకగ్రామాల్లోకి ప్రవేశించి ఇళ్లను తగుల బెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలను ఉపేక్షించదని కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్మీ, ఇతర పారామిలిటరీ సాయంతో అణిచివేస్తామన్నారు. ఇప్పటివరకూ అందిన సమాచారాన్ని బట్టి 40 మంది ఉగ్రవాదులు హతమయినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. నిరాయుధులైన పౌరులపై మిలిటెంట్లు కాల్పులు జరుపుతున్నారని సింగ్ అన్నారు. కేంద్రం సాయంతో నడుస్తున్న మణిపూర్‌ప్రభుత్వాన్ని నిర్వీర్యంచేసే కుట్రలోభాగంగానే ఉగ్రవాదులు ఈఘాతుకాలకు పాల్పడుతున్నారన్నారు. అలాగే అల్లర్లలో ఆం దోళనకారులు ఏకకాలంలో ఐదు ప్రాంతాల్లో విధ్వంసాన్ని సృష్టించినట్లు అధికా రులు వెల్లడించారు. సెక్మాయి, సుగ్ను, కుంబి, ఫాయేంగ్; సెరోవు ప్రాంతాల్లో తుపాకులమోత మోగుతున్నదన్నారు. వీధుల్లో గుర్తుతెలీని శవాలు పడి ఉన్నాయి. సెక్మాయిలో తుపాకులపోరు ముగిసిందని ఉగ్రవాదులను మట్టుపెట్టినట్లు పారా మిలిటరీ దళాలుప్రకటించాయి. ఫేయెంగ్‌ప్రాంతంనుంచి తీవ్రంగా గాయపడిన బాధితులు పది మంది తమ కేంద్రానికి వచ్చినట్లు రిమ్స్ డాక్టర్లు తెలిపారు. ఇంఫాల్ లోయ సరిహద్దుల్లో గడచిన రెండురోజులుగా మిలిటెంట్లు హద్దుమీరుతున్నారని అన్నారు. శాంతిచర్చలను ప్రారంభించేందుకు కేంద్ర సహాయ మంత్రి నిత్యానందరాయ్ మణిపూర్‌లో బసచేసిన సమయంలోనే ఈదాడులు విధ్వంసం జరిగాయి. మరోపక్క కేంద్రహోంమంత్రి అమిత్‌షా తాను మణిపూర్‌లోనే బసచేసి శాంతిస్థాపనకు కృషిచేస్తానని, ఇరు





పక్షాలతో చర్చలు జరుపుతానని ప్రకటించారు. ఆర్మీచీఫ్ జనరల్ మనోజ్‌పాండే కూడా మణిపూర్‌కు వెళ్లారు. రెండురోజులపాటు అక్కడే ఉండి శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించారు. మైయితీలు, కుకీ గిరిజన జాతులమధ్యనే ఈ ఉధృత పోరాటం జరుగుతోంది. మైతీలు తమను ఎస్‌టిల్లోనే చేర్చాలని సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నారు. ఈనెల 3వ తేదీనుంచి నిర్వహిస్తున్న నిరవధిక ఆందోళనలో ఇప్పటివరకూ 70 మంది చనిపోయారు. గడచిన 25 రోజులుగా మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేసారు.

# మరికొన్ని రైలు సర్వీసులు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 28 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న మరికొన్ని రైలు సర్వీసుల గడువును పొడిగించింది. హైదరాబాద్ నుంచి రక్సాల్ వెళ్లే నెంబర్07051 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 03, 10, 17, 24 తేదీల్లో ప్రతి శనివారాల్లో నిర్ణీత వేళల్లో బయల్దేరుతుంది. రక్సాల్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07052 వీక్లీ ప్రత్యేకఎక్స్‌ప్రెస్‌రైలు జూన్ 06,13,20,27 తేదీల్లో ప్రతి మంగళ వారాల్లోను, సికింద్రాబాద్‌నుంచి దాణాపూర్ వెళ్లే నెంబర్ 07419 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూన్ 03,10,17,24 తేదీల్లో ప్రతి శనివారాల్లోనూ, దాణాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07420 వీక్లీ ప్రత్యేకఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 05,12, 19, 26తేదీల్లో ప్రతి సోమవారాల్లో నిర్ణీత సమయంలో బయల్దేరుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

# సినీ,రాజకీయరంగాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర

## సామాజిక సమానత్వం కోసం పరితపించిన సావర్కర్: మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మే 28:** ప్రధానిమోడీ నెలవారీగా నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. రాజకీయాల్లో, సినీపరిశ్రమలో అద్భుతమైన ప్రతిభతో చెరగని ముద్రవేసారని కొనియాడారు. మరోవైపు వీరసావర్కర్ సేవలగురించి కూడా మోడీ ప్రస్తావించారు. స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా సామాజిక సమానత్వంకోసం సావర్కర్‌చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని అన్నారు. యువ సంగమం పేరుతో విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమంపై మోడీ మాట్లాడారు. ఆదివారం ఎన్టీఆర్ శతజయంతి అని రెండు తెలుగు రాష్ట్రాల్లోను పలుప్రాంతాల్లో ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్నారని చెపుతూ ప్రధాని మోడీ తన 101వ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్ ప్రత్యేకతలను ప్రస్తావించారు. బహుముఖ ప్రజ్ఞతో తెలుగు చిత్రసీమలో సూపర్‌స్టార్‌గా నిలవడమే కాకుండా కోట్లాదిప్రజల హృదయాలను కూడా గెలుచుకున్నారని చెప్పారు. తన నటన ఆధారంగా అనేక చారిత్రక పాత్రలకు జీవం పోసారు. భగవాన్‌శ్రీకృష్ణుడు, శ్రీరాముడు లాంటి అనేకపాత్రలలో ఎన్టీఆర్ నటనని ప్రజలు ఎంతగానో ఇష్టపడ్డారన్నారు. ప్రజలు ఇప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటారని వివరించారు. ఎన్టీఆర్ సినీరంగంతోపాటు రాజకీయాల్లోను తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారని మోడీ ప్రశంసించారు. ప్రజల నుంచి ప్రేమ ఆశీర్వాదాలుపొందారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షల ప్రజల హృదయాలను ఏలిన ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్నట్లు మోడీ తెలిపారు. దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం వచ్చే 25 ఏళ్లు చాలా కీలకమని మోడీ చెప్పారు. మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ చూసేందుకు ప్రపంచదేశాల్లో ప్రజలు ఆసక్తి చూపించారని, న్యూజిలాండ్‌లో వందేళ్ల వృద్ధురాలు తన ఫోటోను ఆశీర్వదించారని గుర్తు చేసారు. ప్రజలనుంచి నిర్మాణాత్మక సూచనలు, సలహాలు మన్‌కీబాత్ కార్యక్రమం ద్వారా వచ్చిన అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు. గడచిన పదేళ్లలో భారత్‌లో కొత్త వస్తుప్రదర్శన శాలలు, స్మారక చిహ్నాలనునిర్మించామని స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల పోరాటాలను వివరించే పది కొత్తప్రదర్శన శాలలు ఏర్పాటుచేయనున్నట్లుమోడీ తెలిపారు. గురుగ్రామ్‌లో ఉన్న మ్యూజియంలో కెమేరాలున్నాయని ఆయన గుర్తుచేసారు. ఇండియన్ మెమరీ ప్రాజెక్టు 2010లో స్థాపించారని గుర్తుచేసారు. ఇది ఒక రకమైన ఆన్‌లైన్ మ్యూజియంగా ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు మ్యూజియంల గురించి మోడీ ప్రస్తావించారు. కొత్తపార్లమెంటు ప్రారంభోత్సవం వేళ ఇటు మన్‌కీబాత్ ప్రసారం కూడా ప్రత్యేక ఆసక్తిని నింపింది.

# రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా

## గంటకు 131 బిలియన్ కిలో వాట్ వినియోగం

### పెరిగిన ఉష్ణోగ్రతలతో రాష్ట్రాల్లో డిమాండ్

### గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డేటా వెల్లడి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో అదే స్థాయిలో రాష్ట్రాల్లో విద్యుత్‌కు డిమాండ్‌ఏర్పడింది. దీంతో పవర్ పవర్ ఎక్స్ఛేంజ్‌లో రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రాల నుండి వచ్చిన డిమాండ్ మేరకు దేశ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మొత్తం విద్యుత్ సరఫరా గంటకు దాదాపు 131 బిలియన్ కిలో వాట్ చొప్పున సరఫరా చేసినట్లు గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా యొక్క డేటా వెల్లడించింది. దీనికి సంబంధించిన నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నుండి వచ్చిన వివరాలను క్రోడీకరించిన మీదట ఈ విషయాలు వెలుగు చూశాయి. విద్యుత్ ప్రసార నెట్ వర్క్ దాదాపుగా రికార్డు స్థాయిలో విద్యుత్‌ను సరఫరా చేసింది. అయితే రాష్ట్రాల నుండి వచ్చిన డిమాండ్‌ను అధికమించేందుకు కొంత గ్యాస్ ఆధారిత ఉత్పత్తి ఉపయోగపడిందని తెలిపింది. కానీ దేశంలోని చాలా ప్రాంతాలు ముందస్తుగా ఉష్ణోగ్రతలతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు గత సంవత్సరం ఇదే సమయంతో పోల్చితే గంటకు మొత్తం 2.3 బిలియన్ కిలో వాట్ కంటే -1.8 శాతం ఎక్కువ తగ్గిందని నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ డేటా పేర్కొంది. ముఖ్యంగా జన సాంద్రత ఎక్కువగా ఉన్న ఉత్తర మైదానంలో, న్యూఢిల్లీలోని తదితర రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సగటున 28.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. ఇది ఏడాది క్రితం ఇదే సమయానికి 33 సెల్సియస్‌తో పోలిస్తే గరిష్ట విద్యుత్ లోడ్ తగ్గినట్లయింది. కాగా అదే సమయంలో పెరిగిన డిమాండ్ మేరకు అదనపు ఉత్పత్తి సౌర క్షేత్రాలు, బొగ్గు ఆధారిత జనరేటర్ల (థర్మల్ పవర్ స్టేషన్లు) ద్వారా విద్యుత్ అందించినట్లు తెలియచేసింది. ఈ పెరుగుదలలు జల విద్యుత్ జనరేటర్లు, గ్యాస్ ఫైర్డ్ యూనిట్ల నుండి తగ్గిన ఉత్పత్తిలో కొంత భాగాన్ని భర్తీ చేయడంలో సహాయ పడినట్లు స్పష్టం చేసింది. గత సంవత్సరంతో పోలిస్తే గ్యాస్ ఫైర్ జనరేషన్ కూడా కొద్దిగా తగ్గింది. మార్చి నెలతో పోలిస్తే గంటకు 0.5 బిలియన్ కిలో వాట్ కంటే ఎక్కువ పెరిగిందని వెల్లడించింది. కానీ తక్కువ సగటు ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ గత సంవత్సరంతో పోలిస్తే గరిష్ట డిమాండన 4.2 శాతం పెరుగుదల నమోదైంది. మరోపక్క బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు 13 రోజుల వినియోగానికి సమానమైన నిల్వలను కలిగి ఉన్నాయి. గత ఏడాది ఇదే సమయానికి కంటే 8రోజులు పెరగడం విశేషం. ఇందుకు అనుగుణంగా దేశీయ బొగ్గు ఉత్పతనఇత 2023 మొదటి నాలుగు నెలల్లో 35 మిలియన్ టన్నులు చొప్పున 10 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. రైల్, రోడ్డుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు పంపించే బొగ్గు రవాణా 5 శాతం పెరుగుదలతో 12 మిలియన్ టన్నులకు పెరిగింది.

# జూన్ 10 తర్వాతే తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు

## 4 రోజుల పాటు ఆలస్యం కానున్న విస్తరణ

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు జూన్ 10వ తేదీ తర్వాతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రవేశించే అవకాశాలు ఉన్నాయి. ఈ తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించగానే రుతుపవనాలు పూర్తిగా విస్తరించడానికి మరో మూడు, నాలుగు రోజులు పట్టనున్నాయి. ఈ లెక్కన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు వ్యాపించి పూర్తి స్థాయిలో వర్షాలు పడేందుకుగాను జూన్ 13వ తేదీ వరకూ సమయం పట్టే వీలుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అప్పటి వరకూ ఎండల తీవ్రత ఉంటుందని స్పష్టం చేస్తోంది. కాగా సాధారణంగా ఈ నెల 30వ తేదీ నుండి జూన్ 1వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు తీర్నాన్ని తాకనున్నాయి. అయితే ఈ సారి కాస్త ఆలస్యంగా జూన్ 4వ తేదీన కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే ఈ సారి నైరుతి రుతుపవనాలు 4 రోజుల పాటు ఆలస్యం కానున్నాయి. కేరళ నుండి ముందుగా గోవా వైపు విస్తరిస్తూ తదుపరి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోకి రుతుపవనాలు రానున్నాయి. అందుకు ఒక వారం పడుతోంది. ఈ లెక్కన జూన్ 10వ తేదీ తదుపరే తెలుగు రాష్ట్రాల్లోకి నైరుతి రుతుపవనాల ఆగమనం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



మోండా మార్కెట్‌లో దోపిడీ జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న డిసిపి చందనా దీప్తి, పోలీస్ అధికారులు

## బంగారం షాప్‌లో దోపిడీ.. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 28, ప్రభాతవార్త:** సికిందరాబాద్ మోండా మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలోని బాలాజి జ్యూవెల్లర్ దుకాణంలో కోటి రూపాయల విలువ చేసే బంగారు అభరణాలను ఎత్తుకెళ్లిన దొంగలను పట్టుకునేందుకు మార్కెట్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేపట్టారు. ఈ నెల 27న పట్టపగలు బంగారం షాప్‌లో జరిగిన దోపిడి ఘటనను పోలీసులు సవాల్‌గా తీసుకొని ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. ఆదాయం పన్నుల శాఖ (ఐటీ) అధికారులమంటూ బంగారం దుకాణంలోకి ప్రవేశించిన 5 మంది దుండగులు షాప్‌లోకి వెళ్లి అందులో పనిచేస్తున్న వర్కర్ ్స ను ఓ గదిలో బందించి 1.700 గ్రాముల బిస్కెట్లతో పారిపోయిన విషయం తెలిసిందే. నిందితుల కోసం ఐదు ప్రత్యేక బృందాలు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బంగారం షాప్‌లో దొంగతనానికి పాల్పడిన నిందితులు మహారాష్ట్రకు చెందిన వారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని బృందాలు మహారాష్ట్రకు వెళ్లినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. దొంగతనం జరిగిన తరువాత నిందితులు ఆటోలో సికిందరాబాద్ జూబ్లీ బస్టేషన్ వైపు వెళ్లినట్లు సమాచారం. అక్కడి నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్లి నట్లు సీసీటీవి ఫ్యూటేజీలో గుర్తించారు. ఆ నిందితులు పటాన్ చెరువు మీదుగా మహారాష్ట్ర వైపు వెళ్లినట్లు అనుమానిస్తున్నారు. ఈ కేసులో షాప్ యజమాని మధుకర్‌ను కూడా విచారిస్తున్నారు.

# డిఎంహెచ్‌ఓ పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలి

### వైద్య, ఆరోగ్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి
### మంత్రి హరీశ్‌రావుకు వైద్య, ఆరోగ్య సంఘాల జెఎసి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన డీఎం హెచ్‌వో పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్, వైద్య, ఆరోగ్య సంఘాల జెఎసి నేతలు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశాయి. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ మరియు వైద్య, ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు ఆదివారం మంత్రి హరీష్ రావును కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం 38 డీఎంహెచ్‌వో పోస్టుల ఏర్పాటు, నూతనంగా 40 మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)ను, యూపీ హెచ్ సీ లను చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని వైద్యులు, వైద్య సిబ్బందికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సివిల్ సర్జన్ ప్రమోషన్స్ ఇస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన డీఎంహెచ్‌వో పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని కోరారు. పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న వైద్యులందరికీ సీఏఎస్ క్యాడర్‌తో పాటుగా డీసీఎస్, సీఏ క్యాడర్‌లకు కూడా మంజూరు చేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ కెరియర్ అడ్వాన్స్‌మెంట్ కొరకు టైమ్ అండ్ ప్రమోషన్లను కల్పించాలని కోరారు. పబ్లిక్‌హెల్త్ మేనేజ్‌మెంట్ క్యాడర్ను అమలు చేయాలని, డాక్టర్లకు మొబిలిటీ సపోర్ట్‌ను ఇవ్వాలన్నారు. పల్లె దవఖానాలో పనిచేస్తున్న ఎంబీబీఎస్ డాక్టర్లకు రూ. 52,000 వేతనం మంజూరు చేయాలన్నారు. కాంట్రాక్ట్‌లో పనిచేస్తున్న రెగ్యులర్ కాని వైద్య సిబ్బందికి రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌లో డాక్టర్ల నియామకాల తరహాలో ప్రాధాన్యతా నివ్వాలని మంత్రిని కోరారు. సెకండ్ ఏఎన్‌ఎంలకు పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల ఏరియర్స్ బకాయిలను విడుదల చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి రెగ్యులర్ ఎంప్లాయీస్ లాగా ఉద్యోగ భద్రత కల్పించాలని పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్ధన్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు?

- కెసిఆర్ పాలనలో రాష్ట్రం శతాబ్ది కాలం వెనకబాటు
- కాళేశ్వరం ప్రాజెక్టుతో అదనంగా ఒక్క ఎకరానికైనా సాగునీరు ఇచ్చారా?
- రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డపై రూ.1.25 లక్షల అప్పు భారం మోపినందుకా?: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో సిఎం కెసిఆర్ పూర్తిగా విఫలమ య్యారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాలలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు.
తెలంగాణ ఏర్పాటు నాటికి రూ.50 వేల కోట్లు ఉన్న అప్పు నేడు రూ.5.50 లక్షల కోట్లకు చేర్చి, పుట్టబోయే ప్రతిబిడ్డపై రూ.1.25 లక్షల భారం మోపారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని ఆర్భాటంగా చెప్పుకోవడమే తప్పా ఎక్కడ సాగు నీటి సౌకర్యం కల్పించారో చెప్పాలన్నారు. కేవలం జలాశయాలు నింపడం మినహాయించి, ఎక్కడ కూడా డిస్ట్రిబ్యూటరీ చానళ్ల నిర్మాణం చేపట్ట లేదన్నారు. ఇప్పటికి ఎస్‌ఆర్‌ఎస్పీ, శ్రీశైలం, నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టు, కృష్ణ, జలాలతో సాగు చేస్తున్నారు. విద్యుత్ వినియోగంతో అదనపుసాగు చేస్తున్నారు తప్పా కాళే శ్వరం ప్రాజెక్టుతో అదనంగా ఒక్క ఎకరం కూడా సాగు కావడం లేదన్నారు. రూ.40 వేల కోట్లతో మిషన్ భగీరథ చేపట్టారని, ఇప్పటికీ 50 శాతం ఇళ్లకు కూడా నీరు అందడం లేదని, ఎక్కడైనా మిషన్ భగీరథ నీరు అందినా తాగేందుకు వినియోగించలేని స్థితిలో ఉన్నాయన్నారు.
గతేడాది అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్క ఉద్యోగమైనా భర్తీ చేశావా అని ప్రశ్నించారు. .2022-23 లో ప్రతి నియోజకవర్గంలో 3000 ఇళ్ల నిర్మాణం చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పి బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయించినా ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేదన్నారు.

**నాలుగేళ్లుగా బిసి యాక్షన్ ప్లాన్ అమలు చేసింది శూన్యం**

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీతో పాటు, స్వయం ఉపాధి కింద ప్రతి సంవత్సరం యాక్షన్ ప్లాన్ అమలు చేయాల్సి ఉండగా, నాలుగేళ్లుగా యాక్షన్ ప్లాన్ అమలు నిలిచిపోయింది. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు నా చేతుల్లో లేదు. కేంద్రం చేతుల్లో ఉంది. కేంద్రం సహకరించడం లేదు అని చెప్పడం సిగ్గుచేటన్నారు.

**రాబోయే కాలంలో ఈ ప్రభుత్వాన్ని మార్చాలి**

తెలంగాణ రాష్ట్రం ఏ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటైందో ఆ ఆకాంక్షలు నెరవేర్చే లౌకిక తత్వానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఉద్ఘా టించారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఏ ఏడాది నిధులు ఆ ఏడాదే ఖర్చు చేసేలా, బలహీన వర్గాలు, మైనార్టీల యాక్షన్ ప్లాన్ రూపొందిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలుస్తారని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## దశాబ్ది ఉత్సవాల్లో ప్రగతి ప్రస్థానాన్ని పల్లెల్లో జనాలకు వివరించాలి

### ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**మెదక్ రూరల్ / మెదక్ అర్బన్, మే 28 ప్రభాతవార్త:** జూన్ 2 నుండి చేపట్టనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో గత తొమ్మిది సంవత్సరాల్లో రాష్ట్రం సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని పల్లెపల్లెన ప్రజలకు వివరించే విధంగా 21 రోజుల పాటు అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చక్కటి కార్యాచరణతో కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి వచ్చే జూన్ నాటికి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి అడుగిడిస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 21 రోజుల పాటు పండుగ వాతావరణంలో రోజు ఒక కార్యక్రమం చొప్పన జూన్ 22 వరకు వివిధ శాఖల ద్వారా అమలు పరుస్తున్న వివిధ కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టుటకు షెడ్యూల్ ప్రకటించిందన్నారు. దశాబ్ధి ఉత్సవాల్లో నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని అందరూ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రభుత్వం సూచించిన క్యాలెండర్ ప్రకారం పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించి సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ తొమ్మిదేండ్ల తెలంగాణ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదర్కొని నేడు దేశంలో గర్వించదగ్గ స్థాయిలో అన్ని రంగాల్లో పురోగమించామన్నారు. జూన్ 2న పతాకావిష్కరణ, దశాబ్ధి ఉత్సవ సందేశంతో ఉత్సవాలు ప్రారంభమై జూన్ 22న అమరవీరుల సంస్కరణ సభ, అమరవీరుల స్థూపం ఆవిష్కరణతో ముగిస్తుందన్నారు. 20 రోజుల పాటు నిర్వహించే దశాబ్ధి ఉత్సవాలు ఊరూరా పండుగ వాతావరణంలో నిర్వహించాలని, తెలంగాణ ప్రగతి ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఎలుగెత్తి చాటాలన్నారు. రాష్ట్రం రాక ముందు, వచ్చిన తరువాత అభివృద్ధిని మరొక్క సారి గుర్తు చేస్తూ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతు వేదికల వద్ద ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు రైతులతో కలిసి భోజనం చేయాలన్నారు. నూతన మండలాలు, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుతో పాలన మరింత దగ్గరైందన్న విషయాన్ని అవగతం చేయాలన్నారు. ఒక్కో గ్రామానికి అందుతున్న రైతుబంధు, రైతుభీమా, వివిధ రకాల పింఛన్లు, షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ, చెరువుల్లో చేప పిల్లలను వదలడం, గొర్రెల పంపిణీ అన్ని రకాల వివరాలతో గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా సాగునీటి చెరువుల పునరుద్ధరణ, గ్రామాల్లో చెక్‌డ్యాంలు, ఊట చెరువుల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. రాష్ట్రం వస్తే చీకటి అవుతుందని చెప్పిన చోట నేడు విద్యుత్ వెలుగులు చిమ్ముతూ తొమ్మిదేండ్లతో సాధించిన ప్రగతి గర్వంగా ప్రజలతో మమేకమవుతూ ప్రచారం చేయాలన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కింద మంజూరైన పనుల వివరాలతో పాటు అన్ని రకాల అభివృద్ధి నిధులు వివరాలు తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. ఆధునికతతో ఉపాధి కోల్పోయిన కులవృత్తుల వారికి అండగా నిలవాలని ప్రభుత్వం నిర్ణయించి 1 లక్ష రూపాయలు ఇవ్వనుందని అన్నారు. అదేవిధంగా అర్హులైన గిరిజనులకు పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వనున్నామని అన్నారు. అర్హత గల వారికి ఇంటి స్థలాల పట్టాలు అందజేయాలని తెలిపారు. జూన్ 19న జరిగే తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో గ్రామ గ్రామాన పెద్దఎత్తున మొక్కలు నాటాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్య కోసం జరుగుతున్న కృషిని, మన ఊరు మన బడి కింద పాఠశాల్లో వచ్చిన మార్పును నాడు నేడు ఫోటోలతో ప్రదర్శించాలన్నారు.
ఈ సమీక్ష సమావేశంలో మెదక్, సిద్ధిపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్లు హేమలత శేఖర్‌గౌడ్, రోజాశర్మ, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, మెదక్, సిద్ధిపేట జిల్లా కలెక్టర్లు రాజర్షిషా, ప్రశాంత్ జీవన్ పాటిల్, సంగారెడ్డి అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సిద్ధిపేట పోలీస్ కమిషనర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డిలో దారుణం..
## ఆస్తి కోసం తమ్ముడిని చంపిన అన్న

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా మద్నూర్‌లో దారుణం చోటుచేసుకు ంది. మద్నూర్ మండలంలోని సోనాల గ్రామంలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం విజయ్ పాటిల్ అతని అన్న రాజుకు మధ్య ఆస్తి చాలా కాలంగా తగాదాలు వున్నాయి. (వీరిద్దరు సొంత అన్నదమ్ములు కారు) ఈ నేపథ్యంలో విజయ్ పాటిల్ శనివారం రాత్రి తన ఇంట్లో నిద్రపోతున్న తరుణంలో రాజు కత్తితో దాడిచేసి దా రుణంగా చంపాడు. కాగా పదేళ్ల క్రితం రాజు, విజయ్ పాటిల్ పెద్దన్నను కూడా ఇదే రీతిన మహారాష్ట్రలో హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పుడు తమ్ముడిని కూడా హ త్య చేశాడని పోలీసులు తెలిపారు. కాగా నిందితుడు రాజు హైదరాబాద్‌లో ఒక కాలేజిలో ఇంగ్లీస్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. హత్యకు పాల్పడ్డ రాజును అరెస్టు చేసి, కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

# ధర రాక ధాన్యాన్ని తగులబెడుతోన్న రైతన్న

### కెసిఆర్ సర్కార్ సిగ్గుతో తలదించుకోవాలి
### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి విలువ కరువై, చేతులారా ఆ ధాన్యాన్ని తగలబెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీసుకుని వచ్చారంటూ కెసిఆర్ సర్కార్ సిగ్గుతో తలదించుకుని, ఉరివేసుకోవాలి కదా అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. మిల్లర్లు 10,12 కిలోల కోతలు పెట్టి దోపిడి చేస్తుంటే, ఈ దొంగ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వడ్లు కొనడం లేదని ఆవేదనతో రైతన్న గుండె చెరువై వడ్లు తగులబెడుతుంటే కనీసం కనికరం కూడా లేదన్నారు. నెల రోజులుగా అన్నదాతలు కొనుగోలు కేంద్రాల్లోనే ఉండి ప్రాణాలు పోతుంటే ఈ నియంత సర్కారుకు సోయి రావడం లేదన్నారు.
పక్క రాష్ట్రాల్లో మీటింగ్‌లు పెట్టి, కిసాన్ సర్కారు అని దిక్కుమాలిన ప్రచారం చేసుకునే కెసిఆర్ దొరకు, మన రాష్ట్రంలో రైతుల కోసం కనీసం సమీక్ష పెట్టే తీరిక కూడా లేదన్నారు. రైతులు రోడ్డెక్కినా, ఆత్మహత్యలు చేసుకుంటున్నా, కెసిఆర్‌కి దున్నపోతు మీద వానపడ్డటే యాసంగిలో 80లోల మెట్రిక్ టన్నులు కొంటామని టార్గెట్ పెట్టుకుంటే ఇప్పటి వరకు మీరు కొనుగోలు చేసింది 38.50లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అన్నారు. మీ దిక్కులమాలిన పాలనలో రైతు రుణమాఫీ నుంచి పంట కొనుగోలు చేసే వరకు అన్ని మోసాలే అన్నారు.

**కెసిఆర్ ముఖ్యమంత్రి కాదు, తాలిబన్లకు అధ్యక్షుడు**

కెసిఆర్ ముఖ్యమంత్రి కాదు, తాలిబన్లకు అధ్యక్షుడు అని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాస్వామ్యం కాదు, తాలిబన్ల పాలన అన్నారు. దొర అరాచకాలకు, ఆగడాలకు అంతే లేదన్నారు. ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులు జైల్లో పెట్టి చావబాదడాలు అన్నారు.. పట్టపగలే నడి రోడ్డుపై హత్యలు, శాంతి భద్రతలు అదుపులో లేవన్నారు. రాష్ట్రంలో ప్రజలను బతకనివ్వరు, ప్రతిపక్షాలను ఉండనివ్వన్నారు. తెలంగాణలో ఎమర్జెన్సీ విదించాలని, రాష్ట్రపతి పాలన పెట్టాలన్నారు.

## బండి సంజయ్.. నోరు అదుపులో పెట్టుకో!

### చేతనైతే ఢిల్లీలో నిరుద్యోగ మార్చ్ చెయ్
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తన నోరు అదుపులో పెట్టుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఆయన నోటిని యాసిడ్‌తో కాకుండా నిప్పులతో కడిగినా బాగుపడదని అన్నారు. బీజేపీ వంటి పార్టీలు సమాజానికి పట్టిన చీడ అయితే దానికి పట్టిన పీడ బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు.
రాజకీయ సంస్కారం లేకుండా సంజయ్ మాట్లా డుతున్నారని కూనంనేని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు రాగానే పూనకం వచ్చినట్టు మాట్లాడటం తగదని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీలు ఓట్లు, సీట్ల కోసం ఏనాడు తహతహలాడదని స్పష్టం చేశారు. సీట్లకు కోసం బీజేపీ లాగా అడ్డమైన పనులకు పాల్పడమని స్పష్టం చేశారు. ఉద్యోగాల కోసం ఖమ్మంకు వచ్చి నిరుద్యోగ మార్చ్ చేయడం కాదని.. చేతనైతే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని .. ఇవ్వకుండా విఫలమైనందుకు ఢిల్లీలోని ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద నిరుద్యోగ మార్చ్ చేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు, ప్రత్యేకించి ఖమ్మం ప్రజలు బీజేపీకి అధికారమేమోగాని కనీస స్థానాలను కూడా గెలవనివ్వరని అన్నారు.

# సురవరం జీవితం స్ఫూర్తిదాయకం

### సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
### ప్రముఖ సాహితీవేత్త కసిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రతాపరెడ్డి సాహిత్య పురస్కారం ప్రదానం



సురవరం ప్రతాపరెడ్డి సాహితీ పురస్కారంతో కసిరెడ్డి వెంకటరెడ్డిని సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శివారెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, పుష్పలత, చెన్నయ్య తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 28, ప్రభాతవార్త :** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర తరతరాలకు స్ఫూర్తిదాయకమని, నేటి సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆయన అడుగుజాడల్లో పయనిస్తే మహోన్నత వ్యక్తులుగా మారడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడా, యువజన సర్వీసులశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జూన్ 2 నుండి 22వరకు వైభవోపేతంగా నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో సురవరం ప్రతాపరెడ్డి నాటకాన్ని ప్రదర్శిస్తామని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను, ముఖ్యులను కూడా ఆహ్వానిస్తామని, ప్రతీఒక్కరూ విచ్చేసి ఆస్వాదించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డి 127వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్, తెలంగాణ సారస్వత పరిషత్తుల అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపరంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ హాజరవ్వగా విశిష్ట అతిథులుగా ట్రస్ట్, సారస్వత పరిషత్తుల ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కార్యదర్శి సురవరం పుష్పలతరెడ్డి, కోశాధికారి డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు సురవరం విష్ణువర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కపిల్, చరిత్ర పరిశోధకుడు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొని ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. ప్రతాపరెడ్డి రాజకీయాల్లో కొనసాగి ఉంటే సమాజంలో పెనుమార్పులు వచ్చేవని, గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టి ఉండేవారని శ్రీనివాస్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. డా. బి.ఆర్.అంబేద్కర్, సురవరం ప్రతాపరెడ్డి, చాకలి ఐలమ్మ, పుచ్చలపల్లి సుందరయ్య, జ్యోతిబాపూలే వంటి మహనీయులను కొన్నివర్గాలకే పరిమితం చేయడం బాధాకరమని, వారు అందరి వారని స్పష్టం చేశారు. అనంతరం ప్రతీయేటా ట్రస్ట్ ఎంతో అందిస్తున్న ప్రతిష్టాత్మక సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి సాహిత్య పురస్కారాన్ని ఈ సంవత్సరం ప్రముఖ తెలుగు సాహితీవేత్త కసిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితర అతిథుల చేతులమీదుగా ఘనంగా సన్మానించి బహూకరించారు. పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం, లక్షరూపాయల నగదు బహుమతిని అందజేశారు. సభకు జె.చెన్నయ్య స్వాగతం పలుకగా, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో సురవరం ప్రతాపరెడ్డి గొప్ప పండితుడని, ఆయన వ్రాసిన ఆంధ్రుల సాంఘీక చరిత్రకు మించిన గ్రంథం మరొకటి లేదని కొనియాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆరు గంటలు ఇంట్లోనే ఉండి రూ.10లక్షలతో ఉడాయించాడు

## వీడిన దోపిడీ గుట్టు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ లోని ఈ నెల 11న చోటు చేసుకున్న దోపిడి కేసులో నిందితుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-52లో నివసించే వ్యాపారి ఎస్ఎస్ఎన్ రాజు ఇంట్లోకి ఆగంతకుడు ప్రవేశించి గర్భిణి అయిన ఆయన కుమార్తె నవ్య మెడపై కత్తిపెట్టి నగదు దోచుకెళ్లిన సంగతి తెలిసిందే. అర్ధరాత్రి దాటాక ఇంట్లోకి ప్రవేశించి ఆరు గంటలకుపైగా అక్కడే ఉండి మద్యం తాగి, నగదు తీసుకొని జారుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు 15రోజులుగా నిందితుడి కోసం వెతుకు న్నారు. సీసీ ఫుటేజీని పరిశీలించడంతోపాటు వేలిముద్రలు సేకరించారు. వేలి ముద్రలు లభ్యం కాకపోవడంతో సాంకేతికత ఆధారంగా నిందితుడు సికిందరాబాద్ ప్రాంతానికి చెందిన మోతీరాం రాజేష్‌యాదవ్‌గా గుర్తించారు. శామీర్‌పేట సమీపం లోని ఒక రిసార్ట్‌లో స్నేహితులకు విందు ఇస్తున్న సమయంలో పోలీసులు పట్టుకు న్నట్లు సమాచారం. నిందితుడు రూ.2.50లక్షలతో రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. వాహనంతోపాటు కొంత నగదును స్వాధీనం చేస్తున్నట్లు సమాచారం.

**అప్పుల బాధ ఎక్కువై..**

రాజేష్‌యాదవ్‌కు అప్పులబాధ ఎక్కువ కావడంతో దొంగతనం చేసి తీర్చాల నుకున్నాడు. జూబ్లీహిల్స్ లోని పలు ఇళ్లను పరిశీలించాడు. అన్నింటికి గోడలు ఎత్తుగా ఉండి కాపలాదారులు సైతం ఉండటాన్ని గుర్తించాడు. ఈ క్రమంలో ఎస్ఎస్ఎన్ రాజు ఇంటి గోడలు ఎత్తు తక్కువగా ఉండటంతో లక్ష్యంగా చేసుకున్నాడు. నిచ్చెన సాయంతో లోపలికి ప్రవేశించాడు. రాజు కుమార్తె మెడపై కత్తి పెట్టి నగదు కావాలంటూ డిమాండ్ చేశాడు. ఆభరణాలు ఇచ్చినా తిరస్కరించాడు. తొలుత పాతిక లక్షలు డిమాండ్ చేసి..చివరకు ఇంట్లో ఉన్న రూ.2లక్షలతోపాటు బయటి నుంచి అల్లుడు పంపించిన రూ.8లక్షలు కలిపి మొత్తం రూ.10లక్షలతో ఉడా యించాడు.

**ముందే ప్రణాళిక..**

చోరీ చేయడం తొలిసారి కావడంతో ముందుగా దానిపై అవగాహన పెంచుకు న్నాడు. తన సెల్‌ఫోన్ నుంచి ఫోన్‌చేస్తే తెలుస్తుందని.. నవ్య సెల్‌ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసుకొని షాద్‌నగర్ వెళ్లాడు. అక్కడ షాపింగ్ చేస్తూ సీసీ కెమెరాల్లో చిక్కి.. తాను వేరే ప్రాంతానికి వెళ్లడానికి అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసిన ట్లుగా పోలీసులకు పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అక్కడి నుంచి మరో క్యాబ్‌లో రాంగోపాల్‌పేట్‌లోని తన నివాసానికి వెళ్లాడు. నిందితుడి కదలికల ఆధా రంగా వేరే రాష్ట్రానికి పారిపోయి ఉంటాడని భావించి అటువైపు దృష్టి సారిం చాడు. ఈ కేసులో దాదాపు 30 మంది పోలీసు అధికారులు నిందితుడిని గుర్తించేందుకు శ్రమించారు.



చాకలి ఎస్సీ సాధన సమితిలో పాల్గొన్న నేతలు

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి శాసనసభలో తీర్మానం చేయాలి

### చాకలి ఎస్సీ సాధన సమితి సమావేశం తీర్మానం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 28, ప్రభాతవార్త:** చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మహాసభ, చలో హైదరాబాద్ జరిగింది. ముఖ్యఅతిథులుగా తెలంగాణ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అక్కినపల్లి పున్నయ్య హాజరవగా సభకు సమితి నగర అధ్యక్షుడు బాసాటి కృష్ణ అధ్యక్షత వహించగా సభలో అధికారప్రతినిధి నల్లగంటి నర్సయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ముదిగొండ వెంకటప్పయ్య, కంచర్ల పరుశురామ్, సట్టు నాగయ్య, ప్రచార కార్యదర్శి రాయల శ్రీను, అధికా ప్రతినిధులు నోముల రవి, ఏదునూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి తెలంగాణ శాసనసభలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపాలని, వచ్చే సాధరణ ఎన్నికల్లో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ రిజర్వేషన్ అంశం చేర్చాలని, వాషర్‌మెన్ ఫెడరేషన్ పునరుద్ధరించి పాలకవర్గం నియమించాలని డిమాండ్ చేసింది. చాకలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు ఇవ్వాలని, హైదరాబాద్‌లో 5 ఎకరాల స్థలంలో చాకలి ఐలమ్మ భవనం విద్యార్థిని, విద్యార్థులకు వేరు హాస్టల్ భవనాలు రూ.10కోట్లతో నిర్మాణం చేపట్టి 2022-23 విద్యాసంవత్సరానికి అందుబాటులోకి తేవాలని, చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నిర్మించాలని, ఆమె పేరును జనగాం జిల్లాకు, మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేయాలని, విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలని, ప్రతి జిల్లాల్లో ఐలమ్మ భవనం నిర్మించి, చాకలి విద్యార్థినీ విద్యార్థులకు వేరు వేరు హాస్టల్ వసతి కల్పించాలని తదితర డిమాండ్లను సమావేశం ఆమోదించింది.




ప్రసంగిస్తున్న డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య హిమాగ్నరాజ్ భట్టాచార్య

# మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు

### డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.ఎ.రహీం,

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 28, ప్రభాతవార్త:** దేశంలో అన్ని రాష్ట్రాల్లో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో 'దేశవ్యాప్త జాతాలు' నిర్వహించబోతున్నట్లు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య తెలిపారు. డివైఎఫ్ఐ కేంద్ర కమిటీ రెండు రోజుల పాటు జాతీయకమిటీ సమావేశాలు ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు సంబంధించిన వివరాలను మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎ.ఎ.రహీం, హిమాగ్నరాజ్ భట్టాచార్య వివరించారు.
ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లు ఏప్రిల్ 17నుంచి నిరసనలు చేస్తున్నారని, బిజెపి ఎంపిలు బ్రిజ్‌భూషణ్ సింగ్, సందీప్‌సింగ్‌లను తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేస్తున్నారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లపై పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, ఈ రోజు బ్లాక్‌డే అని అన్నారు. పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ రాష్ట్రపతి లేకుండా చేయడం దారుణమని, మూఢత్వాన్ని పెంపొందించే విధంగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారని అన్నారు. నేడు దేశంలో 30లక్షల ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆ పోస్టులను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచార హక్కుచట్టం ద్వారా అందిన సమాచారం అని అన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ అఖిలభారత కార్యదర్శివర్గసభ్యుడు జెక్ థామస్, అనగంటి వెంకటేశ్, సంజీవ్‌కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు ఇర్ఫాన్ గుల్, కోట రమేశ్, అనీల్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జావెద్ తదితరులు పాల్గొన్నారు.

## వానకాలానికి 26 లక్షల టన్నుల ఎరువులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం పంటల సీజనులో దాదాపు 26 లక్షల టన్నుల మేర ఎరువులు అవసరం ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఇందులో 11 లక్షల టన్నుల యూరియా, 10 లక్షల టన్నుల కాంప్లెక్స్, 3 లక్షల టన్నుల డై అమ్మోనియం ఫాస్ఫేట్, 2.75 లక్షల టన్నుల మ్యూరో ఆఫ్ పొటాష్, ఎన్ఎస్పీ ఎరువులు వినియోగం అవుతాయని భావిస్తోంది. ఈ మేరకు తెలంగాణకు సకాలంలో సరఫరా చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తోంది. మరోపక్క జూన్ మొదటి వారం నాటికి 5 లక్షల టన్నుల యూరియా, జూన్ 15 నాటికి కాంప్లెక్స్ ఎరువులను సిద్ధం చేయనున్నారు. మిగిలిన రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణలో వానాకాలం సీజన్ ముందే ప్రారంభమవుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎరువులను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే వివిధ పోర్టుల్లో అందుబాటులో ఉన్న ఎరువులను తెలంగాణకు పంపించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు వెల్లడించారు.

## త్వరలో ఆల్ ఇన్ వన్ ఇన్సూరెన్స్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** త్వరలో ఆల్ ఇన్ ఒన్ బీమా పాలసీ రాబోతోంది. దీనికి సంబంధించి భారత బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి కసరత్తు చేస్తోంది. జీవిత, ఆరోగ్య, ప్రమాదంతో పాటు, ఆస్తుల బీమాను ఒకే గొడుగు కిందకు తీసుకురానుంది. ఈ పథకం కింద ప్రతీ రిస్క్ కేటగిరీకి నిర్దేశిత ప్రయోజనాలను లేదా కవరేజీని అందుబాటులోకి తీసుకువస్తుంది.

అంతేకాకుండా బీమా పాలసీ కొనుగోలు సమయంలో జిమ్ లేదా యోగా మెంబర్ షిప్ వంటి వేల్యూ యాడెడ్ సర్వీసులను కూడా ప్రవేశపెట్టేందుకు ఆలోచన చేస్తోంది. అదేవిధంగా బీమాకు సంబంధించిన క్లెమ్‌లను గంటల్లో పరిష్కరించేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నట్లు బీమా వర్గాలు వెల్లడించాయి. ఏదైనా నష్టం, ప్రమాదం జరిగినప్పుడు పాలసీదారులు బీమా కవరేజ్ సొమ్ము కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా నిర్దేశిత ప్రయోజనం నేరుగా సంబంధిత నామినీ లేదా, బీమాదారుని బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది.

## వట్టెం రిజర్వాయర్ భూసేకరణ నిబంధనలకు విరుద్ధం

### సిఎం కెసిఆర్‌కు భట్టి బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమవుతున్న ప్రాజెక్టులు పైపులు-పంపుల పేరిట దోచుకోవడం కోసమేనని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. 72వ రోజు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా వట్టెం వెంకటాద్రి ప్రాజెక్టును సందర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వట్టెం రిజర్వాయర్ భూసేకరణ నిబంధనలకు విరుద్ధంగా సేకరించారన్న విషయంపై ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖను పంపించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడుతూ ముంపు నిర్వాసితులకు ఇంటికి ఓ ఉద్యోగం ఇస్తాను అన్న మాట తప్పితే తలనరుక్కుంటాను అన్న సిఎం మాట ఏమైందని ప్రశ్నించారు. తెలంగాణ సమాజాన్ని మోసం సిఎం కెసిఆర్ మోసం చేసుక్తన్నారని దుయ్యబట్టారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కుర్చీ వేసుకుని కూర్చొని మూడేళ్లలో పూర్తి చేస్తా అన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు. వట్టెం రిజర్వాయర్ కింద నాలుగు తండాలకు ఒక గ్రామం ముంపునకు గురైన సరైన పరిహారం అందలేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావస్తున్నా కృష్ణా నదిలో తెలంగాణ వాటా ఎంతో తేల్చకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. ఢిల్లీకి వందలసార్లు వెళ్లినప్పటికీ కేంద్రంతో కానీ ట్రిబ్యునల్‌తో మాట్లాడి మన వాటా ఎంతో తేల్చలేని పనికిమాలిన ప్రభుత్వమని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ విభజనలో రాష్ట్రానికి జాతీయ ప్రాజెక్టు ఇవ్వాలని పార్లమెంట్ ద్వారా తెచ్చుకున్న చట్టాన్ని సైతం సాధించకుండా పదేళ్లుగా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా తెలంగాణ ప్రభుత్వం కూర్చున్నదని విమర్శలు గుప్పించారు.







ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో నాగలిపట్టిన చంద్రబాబు, సభకు హాజరైన అశేష అభిమానులు

# రాజకీయ రౌడీలు ఖబడ్దార్

**కురుక్షేత్ర యుద్ధం ప్రారంభం**

**రాజమహేంద్రవరం దద్దరిల్లే విధంగా మహానాడు ప్రభంజనం**

**భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మేనిఫెస్టో: చంద్రబాబు**

**ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు**

**రాజమహేంద్రవరం బ్యూరో, మే28,(ప్రభాతవార్త):** రాజకీయ రౌడీలు ఖబడ్దార్...మీ ఆటలు సాగవు... కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమైంది అంటూ తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగ, ఎన్టీఆర్ శత జయంతి వేడుకలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమర శంఖం పూరించారు. తూర్పుగోదావరి జిల్లా వేమగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎన్టీఆర్ తనయుడు సినీ నటుడు నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా సుమారు 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత ఉన్నా లెక్కచేయకుండా సాయంత్రం హోరుగాలి వర్షంలో సైతం పట్టించుకోకుండా తెలుగుజాతి గర్వపడే విధంగా యుగ పురుషుని శత జయంతి వేడుకలకు లక్షలాదిగా తరలి రావడం రాజమహేంద్రవరం దద్దరిల్లే విధంగా మహానాడు, యుగపురుషుడు శత జయంతి వేడుకల ప్రభంజనమని చంద్రబాబు అన్నారు. నాడు క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం అని చెప్పుకునే వారని, నేడు ఎన్టీఆర్ పుట్టక ముందు.. ఎన్టీఆర్ పుట్టిన తర్వాత అని చెప్పుకునే విధంగా సినీ జీవితంలో ఆయన చేసిన నటన వేషాలు ఎవరికీ సాధ్యం కాకుండా ఉన్నాయని, అదేవిధంగా తక్కువ కాలంలో రాజకీయంలో చరిత్ర సృష్టించారని నేడు గల్లి నుండి ప్రపంచ దేశాలలో సుమారు వందకు పైగా దేశాలలో ఆయన శత జయంతి వేడుకలు నిర్వహించారంటే ఏ విధంగా గుర్తింపు తెచ్చుకున్నారో అర్థం చేసుకోవాలన్నారు.

ఆయన ఆశయాల సాధన కోసం తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలు, మహిళలు, రైతులు, యువతకు సముచిత స్థానం కల్పిస్తూ పాలన చేయడం జరుగుతుందన్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో ఆర్థికంగా, రాజకీయంగా మానసికంగా ఇబ్బంది పెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీని దెబ్బ తీద్దామనుకున్న వాళ్లు కాలగర్భంలో కలిసి పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయ రౌడీలు ఖబడ్దార్ మీరు నాలుగేళ్లలో దోచుకున్న దాచుకున్న సొమ్మును తప్పనిసరిగా కట్టిస్తాను.. మీరు ఎక్కడ దాక్కున్నా ఊరుకునేది సహించేది లేదు అంటూ చంద్రబాబు జగన్ ప్రభుత్వాన్ని పరోక్షంగా హెచ్చరించారు. ఎంతో పండుగ వాతావరణంలో మహానాడు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు పండుగ నిర్వహించుకుంటూ ఉంటే అడ్డంకులు తగులుకుంటూ ఇబ్బందులు పెడతారా ఇటువంటి తప్పుడు రాజకీయాలు పనికిమాలిన రాజకీయాలు చూస్తూ ఊరుకునేది లేదంటూ సైకిల్ స్పీడుతో తొక్కించుకుపోతాం అంటూ హెచ్చరించారు.

ప్రతీ ఒక్కరిని ఆదుకునేది కాపాడేది తెలుగుదేశం ప్రభుత్వమేనంటూ ముద్దులకు డబ్బులకు మరోసారి మోసపోయి తప్పు చేయవద్దు అంటూ చంద్రబాబు సూచించారు. అనంతరం భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ మేనిఫెస్టో విడుదల చేశారు. మహిళలకు ఆడబిడ్డ నిధి 18 నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి నెల ఆడబిడ్డ అకౌంట్లో 1500 రూపాయలు చెల్లిస్తానన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న ప్రతి పిల్లవాడికి ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15వేల రూపాయలు చెల్లిస్తామన్నారు. పిల్లలు ఎంతమంది ఉన్నా స్థానిక సంస్థలలో పోటీచేసే అర్హత కల్పిస్తామన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఆడపిల్లలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. యువగళం పేరుతో యువతకు ఐదేళ్లలో 25లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగం రాని పక్షంలో ప్రతినెల రూ.3వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బతికే విధంగా చేస్తామని అన్నదాతకు ఏడాదికి రూ.20వేల రూపాయలు అందజేస్తామన్నారు. ఇంటింటికి మంచి నీరు పథకం పేరుతో కుళాయి కనెక్షన్ ఇప్పిస్తామన్నారు. పూర్..రిచ్.. పథకం ద్వారా పేదవారిని ధనికులు చేయడమే సంకల్పంతో పని చేస్తామన్నారు.

2029కి రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలలోనే అగ్రగామిగా చేయాలనుకునే సంకల్పంతో నాడు పాలన చేస్తుంటే మీరు ముద్దులకు మోసపోయి ఒక్కసారి అంటూ అవకాశం కల్పించి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా చేశారన్నారు. నమ్మకంతో సమర్థమైన పాలన అందిస్తామని.. ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని రూపకల్పన చేసి ఆర్థిక అసమానతలను తొలగిస్తామని.. కురుక్షేత్ర యుద్ధం మొదలైందంటూ చంద్రబాబు సమర శంఖం పూరించారు. దీంతో సభా ప్రాంగణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లేచి నిలుచుని కరతాళ ధ్వనులతో బాణా సంచాల మధ్య తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్రాల సిఎంలతో ప్రధాని మోడీ సమావేశం

### సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా క్షేత్రస్థాయి నుంచి కార్యాచరణ

**న్యూఢిల్లీ, మే 28:** భారతీయ జనతాపార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులతో ప్రధానిమోడీ సమావేశం అయ్యారు. ఆదివారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పాల్గొన్న ప్రధాని ఆ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆరాతీసారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ఎలా సమాయత్తం అవ్వాలన్న దానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మరింతగాప్రజల మద్దతు సంపాదించడంకోసం ఏఏ కార్యక్రమాలుచేపట్టాలనేదానిపైనా చర్చించారు. బిజెపి ప్రభుత్వం లేనిచోట తమ స్థానం ఎలా బలోపేతంచేయాలన్న అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి.



బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర డిప్యూటిసిఎం దేవేంద్రఫడ్నవిస్, గోవా సిఎం ప్రమోద్‌సావంత్, హర్యానా సిఎం మనోహర్‌లాల్‌కట్టర్, అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ, యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్‌సిఎం పుష్కర్‌సింగ్‌ధామి, గుజరాత్‌సిఎం భూపేంద్ర పటేల్, నాగాలాండ్ డిప్యూటిసిఎం యంతుంగో పట్టన్, మధ్యప్రదేశ్‌ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, త్రిపుర సిఎం మాణిక్‌షామా తదితరులు హాజరయ్యారు. సెంట్రల్ విస్టా రీడెవలప్ మెంట్‌ప్రాజెక్టులోభాగంగా కొత్త పార్లమెంటుభవనాన్ని మోడీ ప్రనారంభించిన తర్వాత వెంటనే ఈ సమావేశంజరిగింది. వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచే బిజెపి క్షేత్రస్థాయిలో సన్నాహాలు ప్రారంభించింది. మరో వైపు ఈ అమృతకాలం భారత దేశ అభివృద్ధికి సరికొత్తమార్గం చూపిస్తుందనిమోడీ అన్నారు. పార్లమెంట్ నూతనభవనం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, 140 కోట్లమంది భారతప్రజల ఆకాంక్షల, కలల ప్రతిబింబమని మోడీ స్పష్టంచేసారు.

## నష్టాలను అధిగమించిన టిఎస్ ఆగ్రోస్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఆగ్రోస్ సంస్థ నష్టాల నుండి నెమ్మదిగా గట్టెక్కుతోంది. నాలుగేళ్లకు పైగా సిబ్బంది వేతనాలకే గగనమైన సంస్థ పరిస్థితులు ఇప్పుడు వాటిని అధికమిస్తోంది. సంస్థను కాపాడుకునేందుకు సిబ్బంది చేస్తున్న కృషితోనే ఇది సాధ్యమైందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. 2014లో తెలంగాణ వ్యాప్తంగా 120 ఆగ్రోస్ సేవా కేంద్రాలు ఉండగా, రైతుల ఆసక్తి, శ్రద్ధ వల్ల వాటి సంఖ్య ఇప్పుడు 11 వందలకు పైగా పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో బిఎస్సీ, అగ్రికల్చర్ బీఎస్సీ వంటి పట్టభద్రులకు ఆగ్రోస్ సేవా కేంద్రాల నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, రసాయన ఎరువులు, క్రిమిసంహారిక పురుగుమందులతోపాటు వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల లభ్యతను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ కనపరచారు. దీంతో 6 కోట్ల రూపాయల మేర లావాదేవీలు ఉన్న ఆగ్రోస్ సేవా కేంద్రం దాదాపు 200 కోట్ల రూపాయలకు చేరుకుంది. ప్రధానంగా హైదరాబాద్‌లో వ్యర్థాలను సేంద్రీయ ఎరువుగా మార్చి తెలంగాణ సిరి బ్రాండ్ పేరిట మార్కెట్ చేశారు. అలాగే మామిడి కాయల పక్వానికి ఇథిలిన్‌కు బదులు సురక్షిత ఎన్ రైప్ అనే ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటితోపాటు ప్లాస్టిక్‌కు ప్రత్యమ్నాయంగా బయో డీగ్రేడబుల్ బ్యాగుల తయారీని ప్రారంభించిన ఆగ్రోస్ తిరుమలలో ఒక స్టాల్‌ను కూడా నెలకొల్పింది. ఈ విధంగా ఆగ్రోస్ సంస్థ వ్యాపార విస్తరణపై దృష్టిసారించింది.

## టిడిపికి పూర్వవైభవం ఖాయం

### మహానాడు సభలో బాలకృష్ణ



**రాజమహేంద్రవరం బ్యూరో, మే28, (ప్రభాత వార్త):** అన్ని వర్గాల ప్రజలను అవస్థలపాలు చేసి, అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ప్రస్తుత పాలన పోయి, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం వేమగిరి లోని మహానాడు సభలో ఆయన ప్రసంగించారు. ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చాక ఎన్నో సంస్కరణలు తెచ్చారని, పేదవాడి ఆకలి తీర్చారని, అందరిలో రాజకీయ చైతన్యం తెచ్చారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారని ఆయన వివరించారు. అందుకే ఆయన మహానుభావుడు అయ్యాడని, మహాను భావుడు అవ్వాలంటే మహోన్నత వ్యక్తిత్వం, ఆదర్శం వంటి మంచి లక్షణాలు ఉండాలన్నారు. మళ్లీ తెలుగుదేశం పూర్వవైభవం సంతరించు కుని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని బాలకృష్ణ చెబుతూ అందుకు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## అహ్మదాబాద్‌లో భారీ వర్షం.. ఫైనల్ రిజర్వుడే

≫ ఎడతెరపిలేనివర్షం కారణంగా కనీసం టాస్‌కూడా సాధ్యం కాలేదు. రాత్రి ఏడునుంచి 11 గంటలవరకూ ప్లేయర్లతోపాటు అభిమానులుకూడా స్టేడియంలోనే నిరీక్షించారు. కానీ ఎంతకూ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను సోమవారానికి వాయిదావేసారు. దీనినే రిజర్వుడే అంటారు. ఒక్కబంతికూడా పడేందుకు ఛాన్స్‌లేకుంటే రిజర్వుడేను అంటే మరుసటిరోజుకు వాయిదావేస్తారు. అయితే సోమవారంకూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలుజారీచేసింది. దీనితో ఫైనల్ జరుగుతుందా లేక నిరవధిక వాయిదా పడుతుందా అన్న ఉత్కంఠ బయలుదేరింది. వర్షం కారణంగా ఫైనల్‌ను నిర్వహించలేకపోతే సోమవారం నిర్వహిస్తారు. అందుకు కారణం ఫైనల్‌కు రిజర్వ్‌డేను కేటాయించడమే. ప్లేఆఫ్స్‌లోని మొదటిమూడు మ్యాచ్‌లు అంటే క్వాలిఫయర్‌వన్, ఎలిమినేటర్, క్వాలిఫయర్2లకు ఈ వెసులుబాటులేదు. ఒక్క ఫైనల్‌మ్యాచ్‌కు మాత్రమే ఉంది. దీనివల్ల మ్యాచ్ ఎక్కడైతే ఆగిందో అక్కడినుంచే మరుసటిరోజు నిర్వహిస్తారు. టాస్ పడకుండానే ఆటరద్దయితే టాస్‌నుంచే మళ్లీ మ్యాచ్‌ను ప్రారంభిస్తారు. అలా కాకుండా తొలి ఇన్నింగ్స్ 15ఓవర్ల తర్వాత వర్షం వచ్చి సాధ్యంకాకపోతే మరుసటిరోజు 16వ ఓవర్‌నుంచి ఆటను కొనసాగిస్తారు. ఇప్పటికిప్పుడు ఈరోజే ఫైనల్‌ను నిర్వహించేందుకు అంపైర్లు ప్రయత్నిస్తున్నా వర్షం మాత్రం జోరు తగ్గలేదు. రిజర్వుడేరోజు కూడా సాధ్యంకాకపోతే విజేతను ఎలా నిర్ణయిస్తారన్నది కూడా ఐపిఎల్ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. అలాంటి సందర్భంలో లీగ్ టేబుల్లో మెరుగైన స్థానంలో నిలిచిన జట్టును విజేతగాప్రకటిస్తారు. చెన్నై గుజరాత్‌జట్లమధ్య జరగాల్సిన ఫైనల్‌పోరు వర్షం కారణంగా రిజర్వ్‌డేకూడా నిర్వహించలేకపోతే అప్పుడు లీగ్‌టేబుల్‌లో టాపర్‌గా నిలిచిన గుజరాత్‌జట్టునే తిరిగి ఛాంపియన్‌గా ప్రకటించాల్సి ఉంటుంది. దీనితో చెన్నైఫ్యాన్స ఈ మ్యాచ్ ఎలాగైనా జరగాలని వరుణదేవుడిని మొక్కుకుంటున్నారు.

# కృష్ణపై మూడు ఆనకట్టలు

**నది నీరు సముద్రంలో కలిసిపోకుండా ఒడిసి పట్టేందుకే ఈ చర్యలు: ఎపి సిఎం జగన్**

**విజయవాడ,మే28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇప్పటికే ఆ దిశలో కార్యచరణను అమలు చేస్తు న్నట్లు పేర్కొన్నారు. ఈ దిశలో నిర్దిష్ట వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే ప్రతిపాదిత సాగునీటి పథకా లన్నింటిని సకాలంలోపూర్తిచేయాలని ఆదేశించారు. ఉత్తరాంధ్ర,రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యా మలంచేసేదిశలో సాగునీటి పథకాలను ప్రకటించా మన్నారు.సాగునీటి పథకాలు సత్వరం నిర్మాణం పూర్తి చేసుకునే దిశలో చర్యలుండాలన్నారు. సాగు నీటి ప్రయోజనాలను అనుసరించి కొత్త చేపట్టిన ప్రాజెక్టులు నిర్మాణ దశకు చేరుకోవాలన్నారు. కృష్ణా నదిపై 1,323 కి.మీ వద్ద అంటే ప్రకాశం బ్యారేజికి 12 కి.మీ.ల దిగువన 2.70 టిఎంసిల సామర్థ్యంతో బ్యారేజీని నిర్మించనున్నామన్నారు. బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన సర్వే, ఇన్వెస్టిగేషన్ పనులు, భూసేకరణ కోసం రూ.102.17 కోట్లను ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసింది. సముద్రంలో కలుస్తున్న కృష్ణా వరద జలాలను ఒడిసి పట్టేందుకు ప్రకాశం బ్యారేజి ఎగువన.. పులిచింతలకు దిగువన పది టిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజి నిర్మించేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రూపొందించాలని జలవనరుల శాఖను ప్రభుత్వం ఆదేశించింది.

ప్రకాశం బ్యారేజికి దిగువన చోడవరం - రామచంద్రాపురం మధ్య రూ.1,215 కోట్లతో, బండి కొల్లంక - రావి అనంత వరం మధ్య రూ.1,350 కోట్లతో బ్యారేజీల నిర్మా ణానికి ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కృష్ణా నదిపై 1,373 కి.మీ వద్ద అంటే ప్రకాశం బ్యారేజికి 62 కి.మీ దిగువన 3.25 టిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజి నిర్మించనున్నారు. సర్వే, ఇన్వెస్టిగేషన్ తదితర పనులు, భూసేకరణ కోసం రూ.102.20 కోట్లను ఇప్పటికే సర్కార్ మంజూరు చేసింది. కృష్ణానదిపై మూడు బ్యారేజీల నిర్మాణం అంతర్గత జలరవాణా, ఉపరితల రవాణా లకు ఊతం ఇస్తుందని నిపుణులు విశ్లేషి స్తున్నారు.

ప్రకాశం బ్యారేజి ఎగువన, దిగువన బ్యారేజీలను నిర్మించడం వల్ల పులిచింతల నుంచి హంసలదీవి వరకు నదిలో నీరు నిల్వ ఉంటుందని.. ఇది జలరవాణాకు ఊతమిస్తుందన్నారు. పారిశ్రామీకరణ దిశలో రాష్ట్రాని న్ని అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యాన్ని అధికంగా తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో పరిశ్రమల పరంగా ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం అనేక రాయితీలను అందిస్తోందన్నారు.రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు,కీలకంగా రవాణా వ్యవస్థపట్ల ఆకర్షతీతమై అనేక విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నట్లు సీఎం జగన్ చెప్పారు.రాష్ట్రంలో ఉన్న మానవ వనరుల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధి,ఉద్యోగరంగాలను వృద్ధి చేసే దిశలో భాగంగానే పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఆయా పరిశ్రమలో ఉద్యోగ అవకాశాల్లో 75శాతం స్థానికులకే కల్పించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.

విశాలమైప కోస్టల్ తీరం ఉన్న మన రాష్ట్రంలో జలరవాణా వ్యవస్థతో పాటు రోడ్డు రవాణా వ్యవస్థతను, విమానరంగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకుకొత్తగా పలు మెగా ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలన సీఎం జగన్ ఇప్పటికే ఆమోదించారు.పరి శ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తోంది,ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి మండలం ఇనగలూరులో ఇంటలిజెంట్ సెజ్ లిమిటెడ్ (ఫుట్‌వేర్ మ్యానుఫ్యాక్చరింగ్) రెండు దశల్లో రూ.700 కోట్ల పెట్టుబడికి సిద్ధమైన ఆ కంపెనీ ద్వారా 10వేల మందికి ఉపాధి లభించనుంది.

రాష్ట్రంలో మెగా ప్రాజెక్టులపై రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపిబి) ప్రతిపాదనలు చేసిందన్నారు..విశాఖ జిల్లా అచ్యుతాపురం సెజ్‌లె ఎటిసి ఎపి ప్రైవేట్ లిమిటెడ్ (ఆఫ్-హైవే టైర్స్) మొత్తం ర.980 కోట్లు పెట్టుబడి పెట్టనున్న ఆ సంస్థ ద్వారా మొత్తం 2వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడుతుందన్నారు.. రాయలసీమ ప్రాంతంలో నిర్మించతలపెట్టిన ప్రాజెక్టులన్ని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు.ఇందులో భాగంగానే పేరూరు డ్యాంకు కృష్ణా జలాలను అందించామన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నేరుగా పేరూరు డ్యాంకు నీరు మళ్లించేలా రూ.264.54 కోట్లతో 53.45 కిలోమీటర్ల మేర కాలువ పనులు చేపట్టినట్లు తెలిపారు.పేరూరు డ్యాం దిగువన ఉన్న 10వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. డ్యాంకు సమీపంలో ఉన్న రామగిరి, కనగానపల్లి, చెన్నే కొత్తపల్లి మండలాల్లో భూగర్భ జలాలు పెరిగి పరోక్షంగా మరో 25వేల ఎకరాలు సాగులోకి రానున్నాయన్నారు.. 'హంద్రీనీవా' నుంచి ప్రత్యేక కాలువ ద్వారా పేరూరు డ్యాంకు నీరు తరలించే మార్గంలోనే మరో నాలుగు సాగునీటి రిజర్వాయర్ల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఈ పథకం కెపాసిటీ కుడా పెంచి అదనంగా మరో రెండు రిజర్వాయర్లు అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.దీనివలన అదనంగా మరో3.3టీఎంసీల కెపాసిటీని యాడ్ అవుతుందనా న్నరు. ఈ ప్రాజెక్టుకు రూ.830కోట్లుతోనే నిర్మిస్తున్నామన్నారు. హ ంద్రీనీవా జీడిపలి జలాశయం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా 5.40 టీఎంసీల సామర్థ్యంతో ఎగువపెన్నా జలశయానికి సంబంధించిన ప్రధాన కాల్వ,ముట్టాల, తోపుదుర్తి,దేవరకొండ,సోమరాండ్లపల్లి జలశయాలు నిర్మించడం జరుగుతుందన్నారు.,తద్వారా 75వేల ఎకరాలకు సాగునీటితో పాటుగా,పలు ప్రాంతాలకు మంచినీరు అందుతుందనా న్నరు.రూ.803.96కోట్లు వ్యయంతో పనులు చేపట్టే విధంగా గత ప్రభుత్వం హయంలో 2018 జనవరి24న జీవో జారీ చేసినా పనులు కాలేదన్నారు.మన ప్రభుత్వం అదే సొమ్ముతోనే అదనంగా రెండు రిజర్వాయర్లు పెంచి అదనంగా నిల్వ సామర్థ్యం పెంచుతున్నామనా న్నరు.ఈ పథకం ద్వారా 90రోజుల్లో అయిదు జలశయాలల్లో 7.216 టీఎంసీల నీరు నింపి బెలుగుప్ప,కూడేరు,ఆత్మకూరు,కంబదూరు, కనగాన పల్లి,చెన్నే కొత్తపల్లి,రాప్తాడు,రామగిరి మండలాల్లో 75వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు ప్రాజెక్టు కోసం 5,171 ఎకరాల భూమి సేకరించాల్సి వుందన్నారు. ప్రాజెక్టు పనుల్లో భాగంగా జీడిపల్లి జలాశయం నుంచి పెన్నా జలాశయం వరకు 53.45కిలోమీటర్లు ప్రధాన కాలువ,అందులో భాగంగా నాలుగు ఎత్తిపోతల పథకాలు 110 కాం క్రీట్ కట్టడాల నిర్మాణం జరుగుతుందన్నారు.కొత్తపల్లి,ఆత్మకూరు,బాలవెంకటాపురం ,మద్దల చెరువు వద్ద నాలుగు ఎత్తిపోతల పథకాలు రాబోతున్నాయన్నారు, ప్రస్తుతం ఉన్న 181 టీఎంసీ ఎగువ పెన్నా జలాశయానికి అదనంగా ముట్టాల జలాశయాన్ని 2.024 టీఎంసీలు,తోపుదుర్తి జలాశయాన్ని 0.992 టీఎంసీలు, దేవరకొండ జలశయాన్ని 0.89 టీఎంసీలు, సోమరవాండ్లపల్లి జలాశయాన్ని 1.50 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్నారన్నారు. ఎగువ పెన్నా జలశయం ద్వారా 10వేల ఎకరాలు,ముట్టాల జలశయం ద్వార 18,700 ఎకరాలు,తోపుదుర్తి జలాశయం ద్వారా 18వేల ఎకరాలు,దేవరకొండ జలశయం ద్వారా 19,500 ఎకరాలకు ప్రయోజనం లభిస్తుందన్నారు. సోమరివాండ్లపల్లి జలశయం ద్వారా 8,800 ఎకరాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు.కృష్ణా డెల్టాకు అదనపు సాగునీరు అందించేందుకు వీలుగా .ఆయకట్టు పరిధిలోని 13.08 లక్షల ఎకరాలకు తగినరీతిలో నీరందించేందుకు చర్యలు చేపట్టినట్లు ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు.మొదట రెండు ఆనకట్టలు నిర్మించాలని భావించినా డెల్టా అవసరాలరీత్యా మరో ఆనకట్ట నిరా్మణానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు..అందుకు వీలుగా మూడు ఆనకట్టలకు సంబంధించిన ప్రణాళికను రూపొందించినట్లు సీఎం జగన్ తెలిపారు..

కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజిపై ఎగువన ఒకటి, దిగువన రెండు బ్యారేజీలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.కృష్ణాడెల్టాలో సకాలంలో ఖరీఫ్ పంటల సాగుకు నీరందించేందుకు దివంగత సిఎం వైఎస్సార్ 45.77 టిఎంసిల సామర్థ్యంతో పులిచింతల ప్రాజెక్టును నిర్మించిన సంగతిని గుర్తుపెట్టుకోవాలన్నారు.డెల్టాకు మరింత సమర్థంగా నీరందించేందుకు ప్రకాశం బ్యారేజ్‌కి ఎగువన. పులిచింతలకు దిగువన పది టిఎంసిల సామధ్యంతో మరో బ్యారేజీ నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి ఈ ఏడాది ఇప్పటివరకు 1,235.27 టిఎంసిల కృష్ణాజలాలు సముద్రంలో కలిశాయి.

# సూపర్‌స్టార్ కృష్ణకు 'మళ్లీ పెళ్లి' మూవీ అంకితం: నరేష్

డాక్టర్ నరేష్ వి.కె గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహిచార.. ఈ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్‌గా నటించింది.. విజయకృష్ణ మూవీస్ పతాకంపై నరేష్ స్వయంగా నిర్మించారు.. మే 26న ఈచిత్రం విడుదలైన బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. చిత్రసీమలో 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సెలబ్రిటీ వరల్డ్ రికార్డు నిర్వాహకులు డాక్టర్ నరేష్‌ను



సెలబ్రిటీ వరల్డ్ రికార్డుతో సత్కరించారు.. ఈసందర్భంగా నటుడు నరేష్ మాట్లాడారు.. ఒక సినీ కుటుంబంలో పుట్టటం , సినిమాల్లోకి రావటం , 50 ఏళ్లు పూర్తిచేసుకోవటం సంతోషంగా ఉందన్నారు.. తన భార్య ఆలోచనలను ప్రజల్లోకి తీసుకు రావటానికి సూపర్‌స్టార్ కృష్ణగారు విజయకృష్ణ మూవీస్‌ను ప్రారంభించారని తెలిపారు.. ఇది ప్రపంచంలో చాలా అరుదు అన్నారు..రియల్ బోల్డెస్ట్ కపుల్ అంటే కృష్ణ, విజయనిర్మల గార్లే అన్నారు. వాళ్ళ రథం మళ్లీ ముందుకు వెళ్లాలని విజయ కృష్ణమూవీస్‌ను మళ్లీ ప్రారంభించినట్టు తెలిపారు. చాలా సంతోషంగా గర్వంగా ఉందన్నారు. ఈ చిత్రం విజయంతో కృష్ణ, విజయనిర్మల గార్ల ఆశీస్సులు అందుకున్నామని అన్నారు.. సూపర్‌స్టార్ కృష్ణగారి 81 జయంతి సందర్భంగా సగర్వంగా మళ్లీ పెళ్లి చిత్రాన్ని కృష్ణగారికి అంకితం చేస్తున్నానని అన్నారు.. పవిత్ర లోకేష్ మాట్లాడుతూ, జీవితానికి సంబంధించిన సీక్రెట్స్‌ను ఎవరూ బయటికి చెప్పరని, కానీ కొన్నిసార్లు చెప్పాల్సిన అవశ్యకత ఉంటుందన్నారు. ఇది సమాజంలోని కథ అనుకుంటే మేం గెలిచినట్టే అన్నారు. ఎమ్మెస్ రాజుగారు చాలా అందమైన చిత్రం తీశారన్నారు. ఆయన అనుభవం అంతా ఈసినిమాలోకన్పిస్తుందన్నారు. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి, రవివర్మ, అన్నపూర్ణ, వరప్రసాద్‌తోపాటు యూనిట్‌సభ్యులు పాల్గొన్నారు.

# అభిరామ్‌ను ఆదరిస్తారని కోరుకుంటున్నా: రానా దగ్గుబాటి

వెండితెరపై వైవిధ్యమైన ప్రేమ కథలను ఆవిష్కరించి ఘన విజయాలను అందుకున్న క్రియేటివ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ అహింస తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతికా తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది.. జూన్ 2న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరోరానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. చీరాలకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇవాళ మేం ఎంత ఏంచేసినా, ఎంత దూరం వెళ్లినా అది మా తాతగారు వేసిన ఫ్లాట్‌ఫామ్ అన్నారు.. తేజగారు ఆయనకు నచ్చిన వ్యక్తులతోనే సినిమా చేస్తారన్నారు. నాకు,



ఆయనకు ఉన్న సింక్ ఏ డైరెక్టర్,యాక్టర్‌కు ఉండదన్నారు.. ఆయనతో ఎన్నో సినిమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. నన్ను నేనే రాజు నేనేమంత్రి సినిమాతోఓ రీజనబుల్ గుడ్ లుకింగ్ ఫెలో నుంచి యాక్టర్‌గా చేసింది తేజగారే అన్నారు. అలాంటి దర్శకుడితో మా తమ్ముడు లాంచ్ అవటం చాలా ఆనందంగా ఉందన్నారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. అభిరామ్ మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి తాతగారితో చాలాసెట్స్ తిరిగానని అన్నారు. నాకు సినిమా అంటే చాలా ఇష్టమన్నారు. నన్ను హీరోగా చూడాలనేది తాతగారి కోరిక అన్నారు. ఎక్కడున్నా ఆయన ఆశీస్సులు ఉంటాయని అన్నారు.. తేజగారు నాకు కూడ ఒక లైఫ్ ఇచ్చారని, దాని ఫుల్‌ఫిల్ చేసుకుంటానని అన్నారు.. నాన్న, అమ్మ, బాబాయ్ అన్న నాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారన్నారు.. జూన్6న తాతగారి బర్త్‌డే అని, జూన్ 2న అహింసతో మళ్లీ నేనుపుడుతున్నానని అన్నారు.. దర్శకుడు తేజ మాట్లాడుతూ, రామానాయుడుగారు ఉన్నపుడు మా మనుమడితో సినిమా చేయాలని అడిగారని, చేస్తానని చెప్పానని అన్నారు. తర్వాత ఆయన ఫోన్ చేస్తే నేను లిఫ్ట్ చేయలేదని, కొన్ని తర్వాత ఆయన వెళ్లిపోయారని, అక్కడి నుంచి నాకు గిల్ట్ పట్టుకుందన్నారు. అంత పెద్దమనిషి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకుండా మాట తప్పాననే గిల్ట్ పట్టుకుందన్నారు..ఈసినిమా రామానాయుడుగారి గురించి తీశానని అన్నారు. కార్యక్రమంలో గీతికా, ఎమ్మెల్యే కరణం బలరామ్,సురేష్‌బాబు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఆర్పీ పట్నాయక్, అనూప్‌రూబెన్స్, మనోజ్ టైగర్, రజిత్ బేడీ, కమల్ కామరాజు మాట్లాడారు.

# యాక్షన్ లవ్‌స్టోరీ 'సీతన్నపేట గేట్'

ఆర్ఎస్‌ప్రొడక్షన్స్ గతంలోఎన్టీఆర్‌తో సుబ్బు చిత్రాన్ని, అలాగే సుమంత్‌తో మహానంది చిత్రాన్ని నిర్మించింది. తర్వాత కన్నడలో వరుసగా సినిమాలు చేస్తూ వచ్చారు. కథ,కథనాలు నచ్చటంతో ఆర్ఎస్ ప్రొడక్షన్ నిర్మాత ఆర్‌శ్రీనివాస్ తెలుగులో సీతన్నపేట గేట్ సినిమాను నిర్మించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులముందుకు రాబోతున్న ఈచిత్రం యూత్‌కు కనెక్ట్ అయ్యే లవ్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి.. వేణుగోపాల్, యశ్వన్, సురభి తివారి ప్రధాన పాత్రల్లో నటించారు.. ఈసినిమాకు వై.రాజ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. పర్సు సంగీతం అందించారు.. ఈచిత్రం ఆడియో విడుదలకార్యక్రమం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా జరిగింది.. దర్శకుడు సముద్రతో



పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. సముద్ర మాట్లాడుతూ, మంచి టేస్ట్ ఉన్న నిర్మాత ఆర్ శ్రీనివాస్ గారని అన్నారు.. తెలుగు, కన్నడలో మంచి సినిమాలుచేస్తూ అగ్రనిర్మాతగా పేరు తెచ్చుకున్నారని అభినందించారు.. ఇపుడు తెలుగులో వరుసగా ప్రాజెక్టులు ప్లాన్ చేస్తున్నారని తెలిపారు.. ఈచిత్రం ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయని అన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని నమ్మి చేశామన్నారు. ఒక మంచి కథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపారు. తప్పకుండా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. టీం అంతా బాగా సపోర్ట్ చేసిందని తెలిపారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు. నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని చూశానని, నాకు నచ్చిందని, విడుదల తర్వాత ప్రేక్షకులు కూడ ఇదే మాట చెబుతారని ఆశిస్తున్నానని అన్నారు. మంచి సినిమాలు ఎపుడూ సక్సెస్ అవుతాయని తెలిపారు. ఈచిత్రం మా అందరికీ మంచి పేరు తెచ్చిపెడుతుందని అన్నారు.

# 'ది ఇండియా హౌస్' పవర్‌ప్యాక్డ్ మోషన్ వీడియో

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తన ప్రొడక్షన్ బ్యానర్ వి.మెగా పిక్చర్స్‌ను ప్రారంచటం ద్వారా తన కెరీర్‌లోఒక కీలకమైన అడుగువేశారు. వినూత్నకథలను రూపొందించటంతోపాటు చిత్రపరిశ్రమలో కొత్త ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంగా యూవీ క్రియేషన్స్‌కు చెందిన తన స్నేహితుడు విక్రమ్‌రెడ్డితో కలిసి విమెగా పిక్చర్స్‌కు శ్రీకారం చుట్టారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, తమ మొదటి ప్రాజెక్టు ది ఇండియా హౌస్'ను అనౌన్స్‌చేశారు.. ఈ అసోసియేషన్ తొలి ప్రాజెక్టులో ప్రతిభావంతులైన నటులు భాగమయ్యారు.. ఈచిత్రానికి నూతన దర్శకుడు రామ్ వంశీకృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. డైనమిక్ హీరో నిఖిల్ సిద్ధార్థ్, ప్రముఖ నటులు అనుపమ్ ఖేర్ స్టార్ లైన్ అప్...కాగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ జయంతి సందర్భంగా రామ్‌చరణ్ , వి మెగా పిక్చర్స్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సోషల్‌మీడియా అకౌంట్స్ ద్వారా పవర్‌ప్యాక్డ్ వీడియోను విడుదలచేశారు.. ప్రేక్షకులను ఒక కాలానికి తీసుకెళ్లి వారి హృదయాలను హత్తుకునే కథలో లీనమయ్యేలా ఇండియా హౌస్ సిద్ధమైంది.. లండన్‌లో స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన నేపథ్యంలో టీమ్ టీజర్‌ను విడుదల చేసింది... ఈచిత్రం ది ఇండియా హౌస్ చుట్టూ రాజకీయ అలజడి సమయలో ఒక ప్రేమకథను చూపిస్తుంది.. రాబోయే డ్రామాను సూచిస్తూ ఇండియా హౌస్ కాలిపోతున్న దృశ్యాలతో టీజర్ ముగుస్తుంది.. భారతీయ సినిమానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించే ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని విశేషాలను త్వరలోనేతెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.






రాశీఖన్నా.. టాలీవుడ్‌లో స్టార్‌హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతంచేసుకుంది.. 'ఊహలు గుసగుసలాడే' చిత్రంలో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. తర్వాత తిరుగులేని ఇమేజతో వరుస సినిమాలతో దూసుకుపోతోంది.. చిన్న హీరోలు మొదలుకొని స్టార్ హీరోల సరసన చాన్సులు అందిపుచ్చుకుని తన టాలెంట్‌ను నిరూపించుకుంది.. తాజాగా గోపీచంద్ సరసన పక్కా కమర్షియల్ మూవీలో అలరించింది.. తమిల్‌లోసర్దార్ మూవీతో కార్తీకి జోడీగా నటించింది.. కాగా ఈ భామప్రస్తుతం తన దృష్టంతా బాలీవుడ్‌పై పెట్టిందని తెలుస్తోంది.. అక్కడ రుద్రా ఫర్జీ వెబ్‌సిరీస్‌లతో అక్కడి ప్రేక్షకులకు చేరువైంది..ప్రస్తుతం యోదా మూవీలో హీరోయిన్‌గా నటిసోత ంది.. బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాక అమ్మడు అందం డోసు పెంచిందని అంటున్నారు.. రెగ్యులర్‌గా హాట్ ఫొటో షూట్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో సెగలు పుట్టించే ఈ భామ అందాల ప్రదర్శనలోఎలాంటి హద్దులు లేకుండా రెచ్చిపోతుందనే టాక్ విన్పిస్తోంది.. తాజాగా బాలీవుడ్‌లో ఫిల్మ్ ఫెస్టివల్స్ ఫ్యాషన్ ఈవెంట్స్‌లో కూడ ఈభామ పాల్గొంది.. ఐఐఎఫ్ఏ అవార్డుల వేడుకలో రాశిఖన్నా వేసి కాస్ట్యూమ్స్ ఇపుడు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది.. లాంగ్ ఫ్రాక్‌తో అందాల విందు వడ్డిస్తూ మెస్మరైజ్ చేసే లుక్స్‌తో చూపరులను ఇట్టే ఆకట్టుకుంది.

# సరికొత్త సత్యదేవ్‌ను చూస్తారు...

విలక్షణమైన సినిమాలు, పాత్రలతో మెప్పిస్తున్న సత్యదేవ్ హీరోగా రామాంజనేయులు జవ్వాజి, ఎస్‌డి కంపెనీ చినబాబు నిర్మాణంలో రూపొందుతున్న ఫన్ రైడర్ ఫుల్‌బాటిల్... శరణ్ కొప్పిశెట్టి ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈసినిమా టీజర్‌ను విజయ్ దేవరకొండ విడుదల చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమలో చిత్ర నిర్మాత రామాంజనేయులు మాట్లాడారు.. హీరో సత్యదేవ్, దర్శకుడు శరణ్ కాంబినేషన్లఓ ఇప్పటికే తిమ్మరుసు వంటి హిట్ మూవీ వచ్చిందని అన్నారు. ఇపుడు మరోసారి ఫుల్‌బాటిల్ సినిమాతో అలరించబోతున్నారని తెలిపారు. ఈ టీజర్‌ను చూస్తుంటే ఎంత కిక్‌తో ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. జ్యోతి లక్ష్మి సినిమా నుంచి నేను



సత్యదేవ్‌గారిని గమనిస్తున్నా నని, ఆయన ప్రతి సినిమాకు తన మార్కెట్ పెంచుకుంటూ వస్తున్నారని అన్నారు. స్టార్‌గా ఎదుగు తున్నారని అన్నారు. ఇదే బ్యానర్‌లో భవిష్యత్‌లో ఓ సినిమాను చేస్తానని తెలిపారు. దర్శకుడు శరణ్ మాట్లాడుతూ, డార్క్ కామెడీగా రూపొందుతోందని అన్నారు. సాయికుమార్‌గారి గెటప్ కొత్తగా ఉంటుందన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, టీజర్‌కు మంచి స్పందన రావటం చాలా సంతో షంగా ఉందన్నారు.. రామాం జనేయులుగారి వల్లే ఈసినిమా ఈ స్టేజ్‌కు వచ్చిందన్నారు.. మరో నిర్మాత చిన్న బాపన్నకు థాంక్స్ అన్నారు. మనిషి జీవితం కూడ ఓ ఫుల్ బాటిల్ లాంటిదని, ఈసినిమాకు ఫుల్‌బాటిల్ అని టైటిల్ పెట్టటం జరిగిందన్నారు. కార్యక్రమంలో బ్రహ్మాజీ, కోనవెంకట్, చందు మొండేటి, కార్తీక్ దండు, సాయి రాజేష్, లక్ష్మీభూపాల్, హేమంత్ మధుకర్, రాహుల్ సంక్రిత్యాన్ తదితరులు మాట్లాడారు.

# అతి త్వరలోనే బిచ్చగాడు-3: విజయ్ అంటోనీ

విజయ్ అంటోనీ స్వీయ దర్శకత్వంలో రూపొందిన సినిమా బిచ్చగాడు2, రీసెంట్‌గా రిలీజ్ అయిన ఈచిత్రానికి భారీ ఓపెనింగ్స్‌తో బ్లాక్‌బస్టర్ టాక్ వచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ నగరాల్లో బిచ్చగాడు2 థియేటర్స్‌కు వెళ్లి యూనిట్ సందడి చేసింది.. అలాగే రాజమండ్రిలో నిజమైన బిచ్చగాళ్లకు ఓస్టార్ హోటల్‌లో విందు కూడ ఏర్పాటుచేసింది.. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇంతప పెద్ద విజయాన్ని అందించిన సందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. హీరో విజయ్ అంటోనీ మాట్లాడుతూ, అందరికీ బిచ్చగాడు నచ్చిందని, చాలా సపోర్ట్‌చేశారని అన్నారు.



ఇపుడు బిచ్చగాడు 2 వచ్చిందని అన్నారు. మంచి విజయం అందించారని అన్నారు. ప్రస్తుతం తెలుగు భాష నేర్చుకుంటున్నానని, బిజీషెడ్యూల్ కారణంగా కుదరటం లేదన్నారు. నెక్స్ట్‌టైమ్ కచ్చితంగా తెలుగులోనే మాట్లాడతానని అన్నారు. త్వరలోనే బిచ్చగాడు3 చేయబోతున్నానని తెలిపారు. బిచ్చగాడు 3 మూవీ 2025లేదా 2026 బిగినింగ్‌లో విడుదల అవుతుందన్నారు. ఈ విజయం నా ఒక్కడిదే కాదని, టీం మొత్తం సపోర్ట్ చేసిందన్నారు. నా భార్య ఫాతిమా సపోర్ట్ మరువలేనిదన్నారు. ఉషా పిక్చర్స్ వీరనారాయణగారు ప్రతి విషయంలో సపోర్ట్‌గా నిలిచారని, వారితోపాటు సురేష , విజయ్‌బాబు, అండగా ఉన్నారన్నారు. కార్యక్రమలో నిర్మాత ఫాతిమా విజయ్ అంటోనీ, తెలుగు అనువాద రచయిత భాషాశ్రీ, డిస్ట్రిబ్యూటర్లు సత్యనారాయణ, సురేష్, వీరనారాయణ, వైజాగ్ ఎమ్మెల్సీ వంశీ కృష్ణయాదవ్, నటుడు చందు సాయి తదితరులు మాట్లాడారు.

# 'హను-మాన్' విజువల్ ట్రీట్: ప్రశాంత్‌వర్మ


క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచివస్తున్న తొలి చిత్రం హను-మాన్.. టాలెంటెడ్ హీరో తేజ సజ్జాహీరోగా నటించిన ఈచిత్రాఈన్ని శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికేవిడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ భారీ అంచనాలు పెంచాయి.. ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా దర్శకుడు ప్రశాంత్‌వర్మ మీడియాతో మాట్లాడారు.. విఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని అన్నారు. జూన్ చివరికి పూర్తవు తాయని ప్రామిస్ చేశారు..చివర్లో చూసి క్వాలిటీ పరంగా రెడీ అనుకున్నపుడు జూలై ఫస్ట్ వీక్‌లో రిలీజ్ డేట్ అనౌన్స్‌చేద్దామని భావిస్తున్నామని అన్నారు.. విఎఫ్ ఎక్స్ వర్క్ మన చేతిలో ఉండదన్నారు.. అమెరికా, చైనా రెండర్స్ వాడతున్నప్పటికీ చాలా సమయంల తీసుకుంటుందన్నారు. టీజర్ విడుదల చేసిన తర్వాత అంచనాలు పెరిగాయన్నారు.. ఆ అంచాలను అందుకోవటానికి ఇంకొంత యాడ్ చేశామన్నారు. కథ పరంగా ఒక క్యారెక్టర్‌నుయాడ్ చేశామని అన్నారు. సినిమా అంతా చూసుకున్న తర్వాత 95శాతం రీచ్ అయినట్టు అన్పించిం దన్నారు.. ఐదుశాతం ఏదో మిస అవుతుందని చర్చించిన తర్వాత ఒక పాత్ర యాడ్ చేస్తే 100 శాతం అవుతుందన్పించిందన్నారు. ఆ పాత్ర షూట్ చేసి యాడ్ చేసి చూసుకున్నాక 200 శాతం అయ్యిందన్నారు. మొదట తెలుగు అనుకున్నామని,



టైటిల్ అనౌన్స్ చేసిన తర్వాత హిందీ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు.. తేజ ఫస్ట్‌లుక్ రిలీజ్ చేసిన తర్వాత తమిళ, కన్నడ, మలయాళ మంచి స్పందన వచ్చిందన్నారు.. మేం క్రియేట్ చేసిన ప్రొడక్ట్‌కు డిమాండ్ వచ్చిందన్నారు.. వాళ్లు అడగక పోయిఉంటే తెలుగు వరకేఫిక్స్‌అయ్యేవాళ్లమన్నారు. కొత్త ప్రాజెక్టు విషయాలకొస్తే ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ ని నా బర్త్‌డే రోజున అనౌన్స్‌చేస్తానని అన్నారు. రాబోయే పదేళ్లలో ఒక పెద్ద ఫ్రాంచైజీ క్రియేట్ చేయటంపా దృష్టిపెట్టామన్నారు. దాదాపు8 సూపర్ హీరోఫిలిమ్స్ వస్తాయన్నారు. ఇది నా ఒక్కడి వలన కాదని, యువ ప్రతిభను ఇన్‌వైట్ చేస్తున్నానని అన్నారు. సుమారు వందమంది టీంతో ఒక హాలీవుడ్ స్టూడియోలా నడపాలనేదినా ఆలోచన అని అన్నారు. దీనికోసం గత కొన్నాళ్లుగా పనిచేస్తున్నానని, బర్త్‌డే రోజున అనౌన్స్‌మెంట్ ఉంటుందన్నారు.

# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కోసం ధనుష్ పాట

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్వీటీ బ్యూటీ అనుష్కశెట్టి నటించిన కొత్తచిత్రం 'మిస్ శెట్టి మిసెస్ పోలిశెట్టి'... ఈచిత్రంలోని ఓ పాట పాడేందుకు హంగామా చేశారు నవీన్ పోలిశెట్టి.. ఈ మధ్య హీరోలే తమ చిత్రాల్లో పాటలు పాడుతు న్నారు.. అటు నిర్మాత, మ్యూజిక్ డైరెక్టర్, లిరిసిస్టల వద్ద ఓ రేంజ్‌లో ఫోజు ఇచ్చారు.. సరే అని మైక్ ఇచ్చారు. తీరా అతను పాడుతుంటే పాన్‌ఇండియా స్టార్ ధనుష్ వాయిస్ విన్పిస్తోంది. మరి ఇదెలా సాధ్యం అంటే సింపుల్ ఈ మూవీస్ కోసం నిజంగానే ధనుష్ పాట



పాడారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో, నవీన్ తన దర్శకుడిని , నిర్మాతను తాను పాట పాడతాను అని ఒప్పించే ప్రయత్నం చూశాం.. కానీ వారు అతని తమాషా ప్రయత్నాలను తిరస్కరించారు.. ఆ పాట కోసం ధనుష్‌ను దాని కోసం తీసుకొచ్చారు. హతవిధీ,.. ఏందిదీ ఊహలో లేనిదీ.. అంటూ సాగే పాట.. ఆకట్టుకునేలా ఉంది.. మే 31న ఫుల్‌సాంగ్‌ను రిలీజ్ చేయబోతున్నారు.. అదేరోజున ధనుష్ పాడుతున్న లిరికల్ వీడియోను కూడ విడుదల చేయనున్నారు. ఈచిత్రంలో నవీన్ పోలిశెట్టి స్టాండప్ కమెడియన్‌గా, అనుష్క చెఫ్‌గా చూపించారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు.పి, డైరెక్టు చేసిన చిత్రమిది.. తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయబోతున్నారు.

# ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన 'విఎస్11' టీం

హీరో విశ్వక్‌సేన్ ఓ వైవిధ్యమైన చిత్రం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో చేతులు కలిపారు. ఇది నైతికత లేని సమాజంలో ఓ గ్రే మ్యాన్ ప్రయాణాన్ని వర్ణించే చిత్రంగా ఉండబోతోందని తెలిసింది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథలను ఎంచుకుంటుందనే సంగతి తెలిసిందే. అలాగే విఎస్11 మరోమైలురాయి లాంటి చిత్రమ వుతుందని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.. విఎస్11 చిత్రం చీకటి , క్రూరమైన ప్రపంచంలో అట్టడుగు నుంచి ధనవంతుడిగా ఎదిగిన వ్యక్తి కథను వివరిస్తుంది.. ఈ ప్రపంచానికి నైతికత లేదు, దేన్నీ పట్టించుకోదు.,. అలాంటి ప్రపంచంలో మనిషి మనుగడ సాగించాలంటే తన మార్గాన్ని నిర్ణయించుకోవటానికి అతనికి ప్రేరణ, స్ఫూర్తి అవసరం అనేది తెలిసిందే. కాగా తెలుగువారి ఆత్మ గౌరవం లెజెండ్ ఆఫ్ లెజెండ్స్‌గా పేరొందిన ఎన్టీఆర్ 100వ జయంతి సందర్భంగా విఎస్11 నుంచి ది రాగ్స్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ మహనీయుడిపై వారికున్నప్రేమను చాటకుంది యూనిట్.. ఈచిత్రానికి యువన్‌రాజా సంగీతం అందిస్తున్నారు.. కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తు న్నారు.. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# కీటకాలకు దూరంగా..



పెరట్లో ఎంతో ఆసక్తిగా పెంచుకొన్న. టొమాటో,. వంకాయ మొక్కలకు పూత మొదలైతే చాలు. కాయలెప్పుడు కాస్తాయో అని ఆశగా ఎదురుచూస్తాం. అదే సమయానికి పురుగుపట్టిందంటే చాలు. మనసంతా ఆందోళనతో నిండిపోతుంది. రసాయనాలతో కాకుండా, ఇంట్లోని సేంద్రియ పదార్థాలతోనే ఈ కీటకాలను పోగొట్టొచ్చు. సహజపద్ధతిలో పోషకాలను అందించి కాయలెక్కువగా కాసేలానూ చేయొచ్చు. టొమాటో ఆకులకు కింది భాగాన ఎక్కువగా తామర పురుగు పడుతుంది. దీన్ని వెంటనే దూరం చేయకపతే మొక్క మొత్తం మీద పట్టినట్లు మారుతుంది. ముందుగా టొమాటో ఆకులను కొన్నింటిని తీసుకొని రెండు కప్పులొచ్చేలా చిన్నముక్కలుగా తరగాలి వీటిని రెండు కప్పుల నీటిలో రాత్రంతా నానబెట్టి, వడకట్టి, కప్పు నీటినికలిపి స్ప్రే సీసాలో నింపాలి. దీన్ని పురుగున్న చోటంతా స్ప్రే చేస్తే చాలు. టొమాటో ఆకుల్లో పుష్కలంగా ఉండే ఆల్కలాయిడ్స్ ఈ కీటకాన్ని నశింపజేస్తాయి. అలాగే నాలుగు వెల్లుల్లి రేకలను చిన్న ముక్కలుగా కట్‌చేసి గురుకుగా ఉండేలా చితక్కొట్టాలి. వీటికి ఒక టేబుల్‌స్పూన్ మినరల్ ఆయిల్ కలిపి రోజంతా నాననిచ్చి వడకట్టాలి. ఈ మిశ్రమంలోని సల్ఫర్ పురుగులు దూరం చేస్తుంది.

**పోషకాలను...** టొమాటో, వంకాయ మొక్క ఆకులు పసుపుగా కావడం లేదా వడలినట్లు చుట్టుకుపోవడం జరుగుతుంటుంది. పోషకాలు అందనప్పుడు ఈ సమస్య ఎదురవుతుంది. రెండు కప్పుల క్యారెట్ ముక్కలు లేదా అరటి పండు తొక్కలను లీటన్నర నీళ్లలో 24 గంటలు నాన నిచ్చి వడకట్టాలి. ఇలా ఈ నీటిని రెండు వారాల కొకసారి మొక్కలకు అందించాలి. దీంతో ఐరన్ నైట్రోజన్, పొటాషియం సహా విటమిన్లు సేంద్రియ ఎరువు కూడా మంచి ఫలితాన్నిస్తుంది. అలాగే రెండు కప్పుల కాఫీ పొడిని కలిపిన నీటిని మొక్కలకు చెంచా చొప్పున పోయడం మంచిది. ఎరువులా పనిచేసి పిందెలు ఆరోగ్యంగా వస్తాయి. ❑

# వ్యాపారాభివృద్ధికి సలహాలు కావాలా..



'ఓటమి గెలుపుకి నాంది' అన్నారు పెద్దలు. కొచ్చికి చెందిన అనూజా బషీర్ కూడా అదే సూత్రాన్ని నమ్మింది. కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకొని.. వ్యాపారం లోకి అడుగుపెట్టిన ఆమె వరుసగా రెండు సార్లు విఫలమైంది. అయినా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా.. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని.. ముచ్చటగా మూడోసారి విజయం చవిచూసింది. ప్రస్తుతం వ్యాపారాలు/ స్టార్టప్‌లు ప్రారంభించానుకునే వారికి.. వారి వ్యాపారాభివృద్ధికి సంబంధించి అన్ని కోణాల్లో సలహా లిస్తోందామె. 'అసలు వ్యాపారంలోకి రావాలన్న ఆశ, ఆశయం.. రెండూ లేకపోయినా.. అనుకోకుండా ఇదే నా పూర్తి స్థాయి కెరీర్‌గా మారిపోయిందం' టోన్న బషీర్ వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం..

బషీర్ కుటుంబంలో అందరూ ప్రభుత్వాధికారులే. దీంతో ఒక రకమైన క్రమశిక్షణతో కూడిన కుటుంబ వాతావరణం లో పెరిగిన ఆమె కూడా ప్రభుత్వ అధికారి కావాలనుకుంది. ఈ ఆశయంతోనే సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసింది. అయితే పెళ్లయ్యాక దుబాయ్ వెళ్లిపోయిన ఆమె.. దశాబ్దం పాటు అక్కడే సివిల్ ఇంజినీర్‌గా పనిచేసింది. ఆపై భారత్‌కు తిరిగొచ్చిన ఆమె.. కొచ్చిలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరింది.

**వరుస వైఫల్యాలు....** టీచింగ్ నా ప్రవృత్తి. అందుకే దుబాయ్ నుంచి తిరిగి రాగానే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో చేరాను. ఓవైపు ఉద్యోగాన్ని ఆస్వాది స్తూనే.. మరోవైపు బోలెడన్ని విషయాలు నేర్చుకున్నా. విద్యార్థులకు పాఠాలు బోధించడంతోనే సరిపెట్టుకోకుండా. కెరీర్ పరంగానూ వారికి మార్గనిర్దేశనం చేయాలన్న ఆలోచన వచ్చింది. ఈ క్రమంలోనే విద్యార్థుల్లో కెరీర్ నైపుణ్యాల్ని పెంచే ఓ వేదికను ప్రారంభించాలను కున్నా. ఈ ఆసక్తే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభించేందుకు దోహదం చేసింది. ఉద్యోగం వదులుకొని, రూ.10 లక్షల పెట్టుబడితో ప్రారంభించిన ఈ వ్యాపారం లో సక్సెస్ కాలేకపోయా. దాంతో కొన్నాళ్ల పాటు కెరీర్‌కు విరామమిచ్చి ఇంటి బాధ్యతలు నిర్వర్తించా. ఇక 2017లో ఓ మార్కెటింగ్ కంపెనీని ప్రారంభించా. ఈ వేదికగా పలు సంస్థలకు మార్కెటింగ్ వ్యూహాలకు సంబంధించిన సలహాలిచ్చాను. అయితే దురదృష్టవశాత్తూ ఇందులోనూ విఫలమయ్యా. అయినా నిరాశపడ లేదు.ఎలాగైనా వ్యాపారంలో నిలదొక్కుకోవాలని సంకల్పించుకున్నా. అంటూ తన వరుస వైఫల్యాల గురించి చెప్పుకొచ్చింది బషీర్.

**వ్యాపారాభివృద్ధి పాఠాలు......** వరుసగా తన ప్రణాళికలు విఫలమవుతున్నా నిరాశ చెందని బషీర్.. 2019లో మరో సంస్థను ప్రారంభించింది. ఇన్నాల్లూ తాను ఏ వ్యాపారాభివృద్ధికి సంబంధించిన నైపుణ్యాలపై పట్టు లేక విఫలమవుతూ వచ్చిందో. ఆ మెలకువలనే ఔత్సాహిక వ్యాపారవేత్తలకు/స్టార్టప్‌లు ప్రారంభించే వారికి, కార్పొరేట్ సంస్థలకు అందించాలనుకుంది. 300 డిగ్రీల బిజినెస్ మోడల్‌గా ప్రారంభించిన తన కంపెనీని మరింత అభివృద్ధి చేయడానికి ఏటికేడు కొత్త లక్ష్యాల్ని నిర్దేశించుకొని దాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తోందామె. ourea ఎలాగైతే సవాళ్లను దాటుంతూ పర్వతారోహణ చేస్తామో. అదే విధంగా వైఫల్యాలను ఎదుర్కొని, దృఢ సంకల్పంతో వ్యాపారంలో సక్సెస్ కావాలన్న ఆకాంక్షతోనే నా సంస్థకు ఈ పేరు పెట్టుకున్నా. కొత్తగా వ్యాపారాలు/ స్టార్టప్‌లు ప్రారంభించాలనుకునే ఔత్సాహికులకు, కార్పొరేట్ సంస్థలకు.. వారి వ్యాపారాభివృద్ధికి కావాల్సిన నైపుణ్యాలు నేర్పించడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ప్రస్తుతం ఆయా సంస్థల అవసరాల్ని బట్టి.. బ్రాండింగ్, డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, స్ట్రాటజిక్ మార్కెటింగ్, ఎస్ఇఓ సేవలు, వెబ్ డిజైన్ డెవలప్‌మెంట్, అప్లికేషన్ డెవలప్‌మెంట్, వెబ్ మెయింటెనెన్స్, హెచ్ఆర్ మేనేజ్‌మెంట్.. వంటి సేవలంది స్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది బషీర్.

ఆ పట్టుదల కావాలి! .ఇలా మూడేళ్లలో వెయ్యికి పైగా స్టార్టప్‌లు/కార్పొరేట్ సంస్థలకు తమ వ్యాపారభివృద్ధిలో మార్గనిర్దేశనం చేసిన బషీర్.. 'ఫ్లెక్సీ క్లౌడ్' అనే మరో సంస్థకు సిఎంవోగా కొనసాగుతోంది. ఒకప్పుడు వ్యాపారంలో వరుస వైఫల్యాలు చవి చూసిన ఆమె.. ఇప్పుడు అదే వ్యాపారంలో నలుగురికీ సలహాలిస్తూ.. వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోన్న బషీర్..'40 అండర్ 40 ఇండియన్ అఛీవర్స్ క్లబ్‌లో చోటు దక్కించుకుంది. మరోవైపు ఫోర్బ్స్, ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసిన జాబితాల్లోనూ స్థానం సంపాదించింది. బషీర్ మంచి వక్త కూడా! ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసిన జాబితాల్లోనూ స్థానం సంపాదించింది. బషీర్ మంచి వక్త కూడా ! టెడెక్స్ వంటి వేదికలపై స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేయడంతో పాటు.. వ్యాపార మెలకువలకు సంబంధించిన అంశాలపై మాట్లాడుతూ ఎంతోమంది మహిళల్లో ప్రేరణ కలిగిస్తుంటారామె. ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళలు తమ ఆశయాల్ని విడిచిపెట్టకూడ దం'టూ స్వీయానుభవంతోనే తనను తాను నిరూ పించుకున్నా రామె. ❑

## చెలి చిట్కా



నల్లగా ఉన్న వెండి వస్తువులని కొద్ది శానిటైజర్ వేసి తుడవండి. కొత్తవాటిలా మెరుస్తాయి.

# మామిడి పిందెల పచ్చడి



**తెలుగువాళ్లు అవకాయ అంటే ప్రాణం పెడతారు. మరి తమిళ ప్రజలు? వాళ్లకి మామిడి పిందెలతో పెట్టే వడు మాంగాయ్ అంటే మహా ఇష్టం.**

కాయలతో కాకుండా లేత పిందెలతో పెట్టే వడుమాంగాయ్‌కి లేదా పిందెల ఊరగాయకి అక్కడ చాలా డిమాండ్ ఉంది. అందుకే వేసవి రాగానే మైలాపూర్, మాదవరం కూరగాయల మార్కెట్లు ఈ మామిడి పిందెలతో నిండిపోతాయి. ఈ పిందెల్లో కూడా రెండు రకాలుంటాయి. 'కాంబు వడు' ఇది మొదటిరకం. కాడలతో జాగ్రత్తగా కోసి దెబ్బ తగలకుండా సేకరించిన కాయలు. రెండో రకం ఏదైనా గాలివాన వస్తే రాలిపోతాయి. వాటిని ఏరుకొచ్చిన కాయలన్నమాట. వడుమాగాయ్ రుచి తెలిసిన వాల్లు మొదటిరకాన్నే తింటారు. చాలా ఇళ్లలో ఈ ఊరగాయ పెట్టడం ఓ పెద్ద యజ్ఞంలా చేస్తారు. ఆడపిల్లకు సారెలో ఇవ్వడం. కొత్త అల్లుడికి వడ్డించడం చేస్తారు కాబట్టి మనం ఆవకాయ పెట్టినంత నిష్టగా పెడతారు. ఈ కాయల్ని మళ్లీ కొయ్యరు. అలానే కాయపళంగా పెట్టేస్తారు. రుచి చాలా బాగుంటుంది. పెట్టుకోవడం కష్టం అనుకొనేవారికి మార్కెట్లో ఈ పచ్చడి రెడీమేడ్‌గా దొరుకు తోంది. పెరగన్నంలోకి చాలా బాగుం టుందట. ❑



# జుట్టు ఒత్తుగా పెరిగేందుకు..

**పోషకాహార లోపం, కాలుష్యం, ఒత్తిడి.. వీటన్నింటి ప్రభావం జుట్టుపై పడుతుంది. ఫలితంగా చుండ్రు, జుట్టు పొడిబారడం, రాలడం, నెరవడం, లాంటి సమస్యలు వస్తాయి. వీటిని నియంత్రించాలంటే ఈ ప్రత్యేక మైన పూతలను ప్రయత్నించండి.**



**ఒత్తుగా పెరిగేందుకు..** గోరింటాకు పొడి (హెన్నా) లో కొద్దిగా ఆలవ్‌నూనె కలిపి రాత్రంతా నానబె ట్టాలి. మర్నాడు కాస్తంత చక్కెరవేసి తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత కడిగేయాలి. చుండ్రు పోయేందుకు హెన్నాలో కాస్తంత టీపొడి, నీళ్ల పోసి ఏడెనిమిది గంటల పాటు ఉంచాలి. ఆ తర్వాత తలకు రాయాలి. ఇలా చేసే ముందు కొబ్బరినూనె రాసుకుంటే మంచిది.

**నెరపు తగ్గేందుకు..** ఈ సమస్య తగ్గాలంటే.. కాస్తంత గోరింటాకు పొడిలో కొద్దిగా మెంతిపొడి వేసి, కొన్ని నీళ్ల పోసి బాగా కలిపి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత జుట్టుకు పట్టించి గోరింటాకు కడిగేయాల. దీన్ని క్రమం తప్పకుండా వేసు కోవడం వల్ల నెరుపు క్రమంగా తగ్గ తుంది. ❑

# చిన్నారికి వేసవిలో అందమైన టోపీ






















ఎండలకు బయట అడుగు పెట్టాలంటే భయమేస్తుంది. కానీ సెలవులు కదా.. ఇంట్లోనే ఉండటం పిల్లలకు నచ్చదు. అలాంటప్పుడు తప్పనిసరిగా ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే.. తల, కళ్లు, ముఖంలో చాలా భాగాన్ని కప్పి ఉంచే టోపీలను పెడితే సరి. రకరకాల రంగుల్లో.. వివిధ ఆకారాల్లో చూడచక్కగా ఉన్న ఈ నయాతరం టోపీలు.. చిన్నారులకు ఎండ నుంచి రక్షణతోపాటు చక్కటి లుక్‌నూ ఇస్తాయి.

# గౌతమ బుద్ధుడు



**భారతదేశాన అలుముకొన్న** అజ్ఞానాంధకార పొరలను తొలగించుటకు అవతరించిన దివ్య పురుషుడు గౌతమబుద్ధుడు. గొప్ప హేతు వాదియైన కపిలుని పేర వెలసిన కపిల వస్తులో క్రీ.పూ 563వ ఏట వైశాఖ పౌర్ణమి రోజున శుద్ధోధన, మహామాయల పుత్ర రత్నంగా జన్మించాడు గౌతముడు. ఇరవై తొమ్మిదేండ్ల వయస్సులో పరివ్రాజం స్వీకరించి సత్యాన్ని అన్వేషించాడు. నాలుగు వారాల ధ్యానానంతరం గౌతమునికి జ్ఞానోదయమైంది. ఎన్నో కష్టాల నెదొర్కొని, కుల, మత, ప్రాంత, లింగ భేదాలను ఏ మాత్రం పాటించక అందరికీ ప్రేమనుపంచి, జ్ఞాన బోధ చేసి, 40 సంవత్సరాలు శ్రమించి తన 80వ ఏట కుసీనగర ప్రాంతంలో తనువుచాలించాడు. నాలుగు పరమసత్యాలు, అష్టాంగమార్గం ఆయన బోధనలో అత్యంత ముఖ్యమనవి. వాటిని అవగతం చేసుకొని, ఆచరించిన వారికి నిర్వాణం సిద్ధిస్తుంది. ఖడ్గాన్ని చూపి బెదిరింపక, ప్రలోభాతో లొంగదీసుకోక ప్రపంచ ప్రజలను ఆకర్షించిన వ్యక్తి గౌతమబుద్ధుడు, ఆయన బోధ, ఆయన ప్రేమ. భరద్వాజుడు ఒక పండితుడు. ధనంజాని అతని భార్య. ఆమెకు గౌతముడంటే ఎనలేని గౌరవం భక్తి ఉండేవి. ఒకరోజు భరద్వాజుని ఆహ్వానంపై వారి ఇంటికి ఎందరో బంధు, మిత్రులు వచ్చారు. భోజన సమయంలో ధనంజాని బుద్ధునిగూర్చి పొగడుతూ నాలుగు మాటలు చెప్పింది. అందరికీ కోపంచ్చి భోజనాన్ని ఉమ్మేసి, పీటలపై నుంచి లేచి వెళ్లిపోయారు. భరద్వాజునికి ఆమెపై కోపం వచ్చింది. అంతకు మించిన కోపం బుద్ధునిపై కలిగింది. అతని అంతుతేలుస్తానని సరాసరి ఆయన వద్దకు వెళ్ళి తిట్ల వర్షం, ప్రశ్నల వర్షం కురిపించాడు. గౌతమ బుద్ధుడు ప్రేమ దృక్కులతో, కరుణాపూరిత సమాధానాలతో అతన్ని ఎదుర్కొని అతని హృదయాన్ని గెలుచుకున్నాడు. భరద్వాజుడు, ధనంజాని పరోపకారమే పరమార్థమై వారి శేషజీవితాన్ని జీవించి తరించారు, ప్రేమసుంధాన్ని వ్యాపింపచేశారు. దుర్మార్గులను సహృదయులుగా, రాతిని రత్నంగా మార్చగల్గినది,మూఢులను జ్ఞానులుగా చేయగల్గినది గౌతమబుద్ధునిబోధ, దాన్ని మించిన ప్రేమ. ఆయన ప్రేమామృతాన్ని, జ్ఞానామృతాన్ని సేవించిన మహాకస్యపుడు, అశ్వఘోషుడు, నాగార్జునుడు, అసంగుడు, వసుబంధుడు, బుద్ధఘోషుడు, ధర్మకీర్తి ఈ జాతికి చేసిన మహోపకారం మరువలేనిది మరువరానిది. శ్రీ రామకృష్ణపరమహంస,న వివికానందస్వామి, గాంధీమహాత్ముడు, జిడ్డు కృష్ణమూర్తి, ఓషో, సద్గురు జగ్గీవాసుదేవ్ లాంటి మహనీయులందరూ గౌతమ బుద్ధుని గొప్ప తనాన్ని గూర్చి చెప్పేవారే. ఆది శంకరును ప్రచ్ఛన్న బౌద్ధుడు అని అన్నారంటే బుద్ధుని ప్రభావం ఆయనపై ఎంత ఉందో ఊహించవచ్చు. గౌతమబుద్ధుడు దశావతారాల్లో ఒకరై ప్రజల స్మృతి పథంలో శాశ్వతంగానిలచిపోయాడు.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# వంట గట్టు మెరిసేలా..

ఇంట్లో అన్ని ప్రాంతాల్లాగే వంటగట్టు కూడా అతి ముఖ్యమైన ప్రదేశంమే. అది శుభ్రంగా లేకపోతే పని కూడా చేయాలనిపించదు. దానికి తోడు చీమలు, ఈగలు వచ్చి చేరతాయి. దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శుభ్రం చేసుకోవాలి కదా.. దాని కోసం కొన్ని చిట్కాలు తెలుసుకుందాం..

◆ వంట పూర్తవగానే పొయ్యి గట్టుని శుభ్రం చేస్తే చూడటానికి చక్కగా ఉంటుంది. చిందుర్లు, నూనె మరకలు పడితే వంట అవ్వగానే తుడిచేయాలి. దానికోసం వెనిగర్ కలిపిన నీళ్లతే మంచిది వెంటనే అయితే పనీ తేలిక అవుతుంది. దాంట్లో న్యాప్‌కిన్ ముంచి తుడిస్తే చీమలు దోమలను కూడా దరి చేరనివ్వదు.

◆ కూరగాయలు తరిగిన తర్వాత వాటి చెత్త అంతా గట్టుపైన పేరుకుంటుంది. ఇప్పుడు కాదు వంట అంతా అయ్యాక పడేద్దామని అలాగే పెట్టఊడదు. వాటి తేమ, మరకలు క్యాబినెట్‌ని పాడుచేస్తాయి. తరిగేటప్పుడే వాటికోసం పక్కన ఓ డబ్బా పెట్టుకొని దాంట్లో వేసి తర్వాత చెత్తడబ్బాలో పడేస్తే పని సులువవుతుంది.

2. బాగా మరకలు పేరుకుపోయిన గట్టు పైన బేకింగ్ సోడా చేసిన నీళ్లతో తుడిస్తే ఫలితం ఉంటుంది. దుర్వాసనా ఉండదు. దీన్ని శుభ్రం చేసేందుకు బ్లీచింగ్ అమోనియా లాంటివి అస్సలు వాడకూడదు. ఇవి ఉపయోగిస్తే క్యాబినెట్‌కున్న రంగులు, టైల్స్ దెబ్బతింటాయి.



◆ కిచెన్ గట్టుని తేమగా ఉంచకూడదు. వీలైతే చిమ్నీ లేదా వేడి బయటకు వెళ్లేందుకు తడి ఆరిపోయేందుకు కిటికీకి ఎగ్జాస్ట్‌ఫ్యాన్‌ను బిగిస్తే మంచిది. ❑

# ముందు మనమే మారాలి..

దేశంలో ప్రతి 100 మంది వ్యాపారవేత్తల్లో ఏడుగురే మహిళలు. యూనికార్న్ క్లబ్‌కి చేరిన 136 మందిలో అయిదుగురే ఆడవాళ్లు ఎంత వ్యత్యాసం? ఉద్యోగినులుగా ఎంతోమంది రాణిస్తున్నా.. వ్యాపార



రంగంలోకి రావడానికి భయపడే వారే ఎక్కువ ఓడిపోతే అన్న భయంతోనే సగం ఆలోచన చేయం. మహిళలు.. ఏం చేయగలుగుతారు అన్న సందేహంతో పెట్టుబడిదారులూ ముందురారు. ఏదైనా సాధిద్దామని ఎవరైనా కాస్త ఉత్సాహంగా ఉన్నా అమ్మాయివి. అంత దూకుడొద్దు అంటూ సలహాలు, అలాగని ఆగిపోదామా? ప్రోత్సాహం ఇంటి నుంచి మొదలై తర్వాత టీచర్లు, మెంటార్లు, సమాజం ఇలా కొనసాగాలన్నది నిజమే. అఇతే మన వంతు ప్రయత్నమూ కావాలి. డిజిటల్ కంటెంట్.. ఇప్పుడీ మాట సాధారణమే! దాదాపు దశాబ్దం క్రితం దీన్నే వ్యాపార సూత్రంగా మార్చుకొని రైట్ నాలెడ్జ్ ల్యాబ్స్ ప్రారంభించాం. కొత్త, ఎవరూ ప్రారంభించని దారిలో పయనమంటే ఒడుదొడుకులు సాధారణమే. అయినానిలదొక్కుకున్నానంటే ఆత్మవిశ్వాసమే కారణం. ముందు మనపై మనకి, ఎంచుకున్న మార్గంపై నమ్మకం ఉండాలి. దానికి కష్టపడేతత్వం, అంకితభావం తోడైతే ఎవరైనా సాధించగలరు. ముందు చేయగలనా అంటూ కూర్చోనక మీరు మారండి. నెట్‌వర్క్‌ని పెంచుకోండి. నేరుగానే కలవాలనేముంది? ఆన్‌లైన్ సాయం తీసుకోండి. అవకాశాలు తెలుస్తాయి. వాటిని ఉపయోగించుకోవడమిక మీ వంతు.❑

# కంటి నిండా నిద్ర పట్టాలంటే..

**నిద్ర లేకపోతే రకరకాల అనారోగ్య సమస్యలు వచ్చిపడతాయి. అందుకే కంటినిండా నిద్రపోవాలని నిపుణులు సూచిస్తుంటారు.**

● ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం అలవాటు చేసుకోవాలి. ● పగటిపూట నిద్రపోకూడదు. ఒకవేళ ఆ అలవాటు ఉంటే మానుకోవడం మంచింది. ఎందుకంటే మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల రాత్రినిద్ర ఆలస్యంగా పడుతుంది. దాంతో రోజువారీ టైమ్ టేబుల్ తప్పినిద్రలేమితో రకరకాల ఇబ్బందులు తలెత్తు తాయి. ●రాత్రి సమయంలో కాఫీ, టీలు మానే యాలి. ఇవి తాగితే తొందరగా నిద్ర పట్టదు. పడుకోబో యేముందు గోరు వెచ్చటి పాలు తాగితే త్వరగా నిద్రవస్తుంది. ● పడుకునేముందు ఇతర పనులు గురించి ఆలోచించకూడదు. దానవ్ల నిద్ర పట్టక ఉదయాన సమయానికి లేవలేరు. పనులు కూడా ఓపిగ్గా, హుషారుగా చేసుకోలేరు. ●పడుకునే ముందు మనసుకు నచ్చిన విషయాలు ఆలోచించుకుంటే పీడకలలు రావు. నిద్రాభంగం కాదు. నిచ్చన పాటలు వినడం, నచ్చిన పుస్తకాలు చదవడం వల్ల రాత్రి ప్రశాంతంగా నిద్ర పడుతుంది. ❑

# ఒక్కమ్యాచ్‌లోనూ ఆడని ఆటగాళ్లు

## కోట్లుపెట్టి కొన్నా బెంచ్‌కే పరిమితం



న్యూఢిల్లీ: ఐపిఎల్ 2023 సీజన్‌లో కొందరు ఆటగాళ్లు బెంచ్‌కేపరిమితం అయ్యారు. ఫ్రాంచైజీలు జూనియర్ ప్లేయర్లను బేస్‌ధరకే కొనుగోలుచేసి బెంచ్‌కేపరిమితంచేయడం సహజం. కానీ కోట్లాది రూపాయలు కొనుగోలుచేసి ఫ్రాంచైజీలు ఈసీజన్‌లో కొందరిని ఒక్కమ్యాచ్‌లో కూడా ఆడే ఛాన్స్ ఇవ్వలేదు. టీమ్ కాంబినేషన్లతో పాటు నలుగురికంటే ఎక్కువమంది విదేశీ ప్లేయర్లను ఆడించలేకపోవడం లాంటి నిబంధనలవల్ల కొందరు ఆటగాళ్లు ఈ సీజన్‌లో ఒక్కమ్యాచ్‌లోనూ ఆడలేకపోయారు. తోటి ఆటగాళ్లు మైదానంలో సత్తా చాటుతుంటే వీళ్లు వెనుకనుంచి ఉత్తేజపరచడానికే పరిమితం అయ్యారు. ఒక్క మ్యాచ్ ఆడకపోయినా ఫ్రాంచైజీలు వీరికి వేలం ధరలప్రకారం చెల్లించాల్సి ఉంటుంది. కానీ వచ్చే సీజన్‌లో వీరిని రిటైన్‌చేసుకోవడం మిగతా ఫ్రాంచైజీలు కొనుగోలుచేయడం కష్టం అవుతుంది. ఈ సీజన్‌లో ఒక్కమ్యాచ్‌కూడా ఆడని ముఖ్య ఆటగాళ్లలో శివమ్‌మావి ఒకడు. గుజరాత్ టైటాన్స్ ఆరుకోట్లతోకొనుగోలుచేసింది ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడించలేదు. ఆస్ట్రేలియా క్రికెటర్ మాథ్యూవేడ్‌ను కూడా టైటాన్స్ 2.40 కోట్లకు కొనుగోలుచేసింది. గతసీజన్‌లో పది మ్యాచ్‌లు ఆడిన వేడ్ ఈసీజన్‌లో కేవలం బెంచ్‌కేపరిమితంచేసింది. డేవిడ్ మిల్లర్‌కే పాండ్యా ఛాన్స్ఇచ్చాడు. ఇక గుజరాత్‌ఖ జట్టు సాయికిషోర్‌ను మూడుకోట్లకు కొనుగోలుచేసినా ఒక్కమ్యాచ్‌లోనూ ఆడించలేదు. గత ఏడాది ఐదు మ్యాచ్‌లు ఆడి ఆరువికెట్లు తీసాడు. తుదిజట్టులో సాయికిశోర్‌కు చోటు ఇవ్వలేదు. ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఆడిస్తారని భావించినా పాండ్యా ఛాన్స్ ఇవ్వలేదు. డెవాల్డ్‌బ్రేవిస్‌ను ముంబయి ఇండియన్స్ గత ఏడాది మూడు కోట్లకు కొనుగోలుచేసింది. గత ఏడాది ఏడుమ్యాచ్‌లు ఆడినబ్రేవిస్ 161 పరుగులుమాత్రమేచేసాడు. ముంబయి ఇండియన్స్ ఈసారి ఆతడిని రిటైన్‌చేసుకుంది. కానీ తిలక్‌వర్మ వధేరా రాణించడం కామెరాన్‌గ్రీన్ టిమ్‌డేవిడ్‌రూపంలో హిట్టర్లు జట్టులో ఉండటంతో బ్రేవిస్‌కు ముంబయి ఒక్కమ్యాచ్ ఛాన్స్‌కూడా ఇవ్వలేదు. అలాగే 1.2 కోట్లకు వేలంలో కెఎస్‌భరత్‌ను కొనుగోలుచేసిన గుజరాత్ ఫ్రాంచైజీ భరత్‌ను ఆడించలేదు. గతసీజన్‌లో ఆర్సీబీ తరపున 8 మ్యాచ్‌లు ఆడినభరత్ తర్వాత ఢిల్లీకేపిటల్స్‌లో ఆడాడు. కానీ ఆసీజన్‌లో రెండుమ్యాచ్‌లుమాత్రమే ఆడాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం జట్టులో భరత్ వికెట్‌కీపర్‌గా ఉన్నాడు. అలాగే న్యూజిలాండ్ పవర్ హిట్టర్ ఫిన్ అలెన్ ఐపిఎల్ 2021నుంచి ఆర్సీబీలోనే ఉన్నాడు. కానీ ఆతడికి ఒక్కమ్యాచ్‌లో కూడా ఛాన్స్‌రాలేదు. జట్టులో డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌రూపంలో ఇద్దరు విదేశీ బ్యాటర్లు ఉండటంతో అలెన్‌కు తుదిజట్టులో చోటుదక్కలేదు. మిగిలిన రెండుస్థానాల్లో బౌలర్లకే ఆర్సీబీ మొగ్గు చూపించింది. దీనితో న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అలెన్ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేకపోయాడు.



## గైక్వాడ్‌స్థానంలో యశస్విజైస్వాల్

న్యూఢిల్లీ: ఐపిఎల్ ముగిసిన కొద్దిరోజులకే డబ్ల్యుటిసి ఫైనల్‌ప్రారంభం అవుతోంది. వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌చేరిన భారత్ ఈసారి ఎలాగైనా గెలిచే పట్టుదలతో ఉంది. ఇప్పటికే కోహ్లీసహా ఐపిఎల్ ప్లేఆఫ్స్ చేరని జట్లకు చెందిన ఆటగాళ్లకు లండన్‌చేరుకుని ప్రాక్టీస్‌ప్రారంభించారు. ఐపిఎల్‌ముగిసాక మిగిలినవారు కూడా లండన్ బయలుదేరి వెళుతున్నారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కోసం చెన్నై సూపర్‌కింగ్స్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌ను స్టాండ్‌బై ఓపెనర్‌గాప్రకటించిన సెలక్టర్లు ఇపుడు ఆతని స్థానంలో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌ను ఎంపికచేసారు. 26 ఏళ్ల గైక్వాడ్ వచ్చేనెల మూడునాలుగు తేదీల్లో వివాహంచేసుకుంటున్నాడు. అందుకే ఫైనల్‌కు ఐదో తేదీలోగా హాజరుకాలేడు. జూన్ ఏడోతేదీనే ఆసీస్‌తో ఫైనల్‌మ్యాచ్‌మొదలవుతుంది. ఆతడిస్థానంలో రాయల్స్ బ్యాటర్ జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపికచేసారు. పెళ్లికారణంగా రాలేకపోవచ్చున అంశాన్ని బిసిసిఐకి గైక్వాడ్ తెలిపాడు. దీనితో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ ప్రత్యామ్నాయం కోరాడు. జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా జట్టులోకి తీసుకున్నారు. ఐపిఎల్ 2023లో జైస్వాల్ బ్యాటింగ్‌తో చెలరేగాడు. 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. ఐదు అర్ధసెంచరీలు, ఒక సెంచరీ చేసాడు. రంజీట్రోఫీలో ఐదు మ్యాచ్‌లు ఆడిన జైస్వాల్ 45 సగటుతో 404 పరుగులుచేసాడు. వీటిలో ఒక అర్ధసెంచరీకూడా ఉంది. జైస్వాల్‌కు ఇప్పటికే యుకే విసా ఉంది. లండన్‌కు ముందే రెడ్‌బాల్‌తో ప్రాక్టీస్‌చేసాడు. ఆదివారం ముంబైలోని జింఖానామైదానంలో రాయల్స్ డైరెక్టర్ జుబిన్ బరూచాతో కలిసి జైస్వాల్ రెండ్‌బాల్‌తోప్రాక్టీస్‌చేసాడు. ఆదివారం రాత్రికే లండన్ వెళతాడని సమాచారం.

## పృథ్వీషా ఒక సూపర్‌స్టార్ అనుకుంటాడు!

### గిల్ చిన్ననాటికోచ్ కార్సాన్ గర్వి



ముంబయి: ఫామ్‌కోల్పోయి తిరిగి ఫామ్‌కోసం తాపత్రయ పడుతున్న పృథ్వీషాపై శుభ్‌మన్‌గిల్ చిననాటికోచ్ కార్సాన్‌గర్వి సంచలన వ్యాఖ్యలుచేసాడు. పృథ్వీషా వైఖరి సక్రమంగా ఉండదని, తానొక సూపర్‌స్టార్ అని ఊహించుకుంటూ ఉంటాడని అన్నాడు. ఎవరూ తనను టచ్‌చేయలేరని భావించేవాడని ఆయన అన్నాడు. ఐసిసి అండర్19 జట్టులో ఆడుతూ ప్రపంచకప్ గెలిచిన జట్టులో శుభ్‌మన్‌గిల్‌తోపాటు పృథ్వీషా ఇద్దరూ ఆడాడు. ఇద్దరు ఆటగాళ్లు ఒకరు ఢిల్లీకేపిటల్స్ మరొకరు గుజరాత్ టైటాన్స్‌లోను ఉన్నారు. ఓపెనర్‌గా గిల్‌మూడు పార్మాట్లలోనూ రాణిస్తున్నాడు. పృథ్వీషా మాత్రం జట్టులోస్థానంకోసం తీవ్రప్రయత్నాలుచేస్తున్నాడు. ఈక్రమంలో గిల్‌చిన్ననాటికోచ్ షాపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 2018 అండర్19 ప్రపంచకప్‌ను గెలిచిన జట్టులో ఇద్దరూ ఉన్నారు. ఇపుడు పృథ్వీషాపరిస్థితి ఏమిటి? శుభ్‌మన్‌గిల్ ఎక్కడ ఉన్నాడు. ఇద్దరు వేర్వేరు కేటగిరీ ప్లేయర్లుగా మారిపోయారు. పృథ్వీషా ఎప్పుడూ స్టార్‌గా ఫీలవుతూ ఉంటాడు. ఎవరూ తనని అందుకోలేరని భావిస్తాడు. అయితే ఆతడు అర్ధంచేసుకోవాల్సిన కీలక విషయం ఒకటుంది. అంతర్జాతీయ క్రికెట్‌లోకానీ రంజీట్రోఫీలోనైనా సరే బ్యాటర్ ఔట్‌కావడానికి ఒకే ఒక్కబంతి చాలు. దూకుడుగా ఆడితే సరిపోదు. క్రమశిక్షణ చాలాముఖ్యం. బ్యాటింగ్‌పై నిరంతరసాధనచేస్తూ ఉండాలి. క్రీజులో పాతుకుపోతే పరుగులు ఆటోమేటిక్‌గా వచ్చేస్తాయి. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. పృథ్వీషా కష్టపడితే మళ్లీఫామ్ అందుకోవచ్చు గిల్, పృథ్వీషా ఒకే వయసు కలిగినవాళ్లు. గిల్‌కష్టపడ్డాడు. ఇపుడు ఫలితం ఆస్వాదిస్తున్నాడు. షా మాత్రం చేయలేకపోయాడు. ఇప్పటికీ జట్టులోస్థానం కోసం పోరాడాల్సిన పరిస్థితిలో ఉన్నాడని గర్వి అన్నాడు.

## మలేసియా మాస్టర్స్ టోర్నీ విజేత ప్రణయ్!

కౌలాలంపూర్: మలేసియా మాస్టర్స్ 2023 టోర్నీలో భారతస్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ విజేతగా నిలిచాడు. ఆదివారం జరిగినపురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ప్రణయ్ 21:19, 13:21, 21:18తేడాతో చైనా షట్లర్ వెంగ్‌హాంగ్ యాంగ్‌ను ఓడించాడు. గంటా 31 నిమిషాలపాటు హోరాహోరీగాసాగిన ఈమ్యాచ్‌లో విజయం కోసం ప్రణయ్ తీవ్రంగా శ్రమించాడు. డ్రాప్‌షాట్లు, సుదీర్ఘర్యాలీలు, స్మాష్‌లతో తొలిగేమ్‌నుంచే ప్రతి పాయింట్‌కోసం ఇద్దరూ షట్లర్లు పోటాపోటీగా ఆడారు. ప్రణయ్ అసాధారణ ఆటతో ఆధిపత్యంచెలాయించి తొలతి గేమ్‌లో గెలుపొందాడు. రెండోగేమ్‌లో చైనా షట్లర్ ధీటుగా బదులివ్వడమేకాకుండాప్రణయ్‌పై పూర్తి ఆధిపత్యంచెలాయించాడు. భారత్ షట్లర్ తప్పిదాలను యాంగ్ తనకు అనుకూలంగా మలుచుకుని గేమ్‌సొంతంచేసుకున్నాడు. ఇపుడు డిసైడర్ మ్యాచ్‌పై ఆధారపడింది. ప్రణయ్ తప్పులు సరిచేసుకుంటూ చెలరేగిపోయాడు. ప్రత్యర్థిజోరు చూపించినా చాకచక్యంగా ఆడిగేమ్ సొంతంచేసుకున్నాడు.



## చెన్నైటీమ్‌ను కలిసిన సురేష్‌రైనా

అహ్మదాబాద్: ఐపిఎల్ 2023 సీజన్ ఫైనల్‌మ్యాచ్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌మధ్య జరుగుతోంది. మరికొద్దిసేపట్లోనే ఈమ్యాచ్‌ముగిసి సీజన్‌కు ముగింపు పలకనున్నారు. ఈఫైనల్‌మ్యాచ్‌కి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సురేష్‌రైనా చెన్నైసూపర్‌కింగ్స్ ఆటగాళ్లను కలిసికాసేపు మాట్లాడాడు. ఐపిఎల్ తొలిసీజన్‌నుంచి రిటైర్మెంట్ వరకూ చెన్నై టీమ్‌కే రైనా ఆడినసంగతి తెలిసిందే. మధ్యలో రెండేళ్లపాటు చెన్నై టీమ్‌పై నిషేధం పడటంతో గుజరాత్ లయన్స్‌జట్టుకి రైనా ఆడాడు. ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ కోసం మైదానంలో చెన్నైటీమ్‌లోని పాతమిత్రలతో కాసేపు ముచ్చటించినరైనా ఫైనలిస్టు గుజరాత్‌టైటాన్స్ హెడ్‌కోచ్ ఆశిష్‌నెహ్రాతోనూ జోక్‌లు వేస్తూ కనిపించాడు. ఈ మేరకు చెన్నై సూపర్‌కింగ్స్ ఓ విడియోను సోషల్‌మీడియాలోషేర్‌చేసింది. సురేష్‌రైనా రాకని నమ్మలేనట్లు కళ్లుతుడుచుకని మరీచూస్తూ దీపక్‌చాహర్ ఆటపట్టించాడు. కానీ ఆటైమ్‌లో ధోనీ ప్రాక్టీస్‌సెషన్‌లో లేదు. దాంతో ఇద్దరూ కలవలేకపోయారు.

## ఐపిఎల్‌కు అంబటిరాయుడు గుడ్‌బై



చెన్నై: చెన్నైసూపర్‌కింగ్స్ ఆటగాడు అంబటిరాయుడు ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగే ఐపిఎల్ ఫైనల్‌మ్యాచ్ తన కెరీర్‌లో చివరిదని వివరించాడు. ఈమేరకు ట్వీట్‌చేసాడు. 2010లో ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన రాయుడు ముంబయి ఇండియన్స్ చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకూ 203 మ్యాచ్‌లు ఆడి 28.29 సగటుతో 4329 పరుగులుచేసాడు. ఆతడి ఖాతాలో ఒక సెంచరీకూడా ఉంది. 2010:2017వరకూ ముంబయి ఇండియనన్స్‌కుప్రాతినిధ్యం వహించిన రాయుడు నిలకడగా ఆడుతూ జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. ఎన్నో మ్యాచ్‌ల్లో ముంబయిని ఇంటిచేత్తో గెలిపించాడు. ఇప్పటివరకూ ఐదు టైటిల్స్ గెలిచిన అంబటిరాయుడు గుజరాత్‌పై చెన్నై గెలిస్తే ఆరోటైటిల్ గెలిచిన జట్టులో కూడా గెలిచిన ఆటగాడిగా నిలుస్తాడు. ముంబయి ఇండియన్స్ తరపున 2013, 2015, 2017, చెన్నై సూపర్‌కింగ్స్ తరపున 2018, 2021లో టైటిల్‌ను అందుకున్నాడు. 2018లతో సిఎస్కే ఛాంపియన్‌గా రావడంలో రాయుడితే కీలకపాత్ర. ఆసీజన్లట 16 మ్యాచ్లఉ ఆడి 43 సగటుతో 602 పరుగులుచేసాడు. అదేసీజన్‌లో ఐపిఎల్‌లో శతకం కూడా నమోదుచేసాడు.

# ఎస్‌బిఐ కార్డ్స్‌కు రూ.2లక్షల పెనాల్టీ

ముంబై, మే 28: ఎస్‌బిఐకి షాకిచ్చిన వినియోగదారుల ఫోరమ్. తప్పుడు క్రెడిట్‌కార్డు బిల్లు పంపినందుకు కస్టమర్‌కు రూ.2 లక్షల పెనాల్టీ చెల్లించాలని ఆదేశం మీరు క్రెడిట్‌కార్డును ఉపయోగిస్తే, మీరు కొన్ని ముఖ్యమైన విషయాలను




జాగ్రత్తగా చూసుకోవాలి. లేదంటే ఇబ్బందుల్లో పడవచ్చు. మీ అవగాహనలో కొంత భాగం మిమ్మల్ని ఈ ఇబ్బందుల నుంచి బయట పడేయగలదు. ఎందుకంటే క్రెడిట్ కార్డు చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత బిల్లును కస్టమర్‌కు పంపినందుకు ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్ రూ.2 లక్షల జరిమానా విధించినటువంటి ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్, విచారణ తర్వాత సేవలో లోపం కారణంగా కస్టమర్‌కు రూ.2 లక్షలు చెల్లించాలని కంపెనీని ఆదేశించింది. కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వ్యతిరేకంగా కస్టమర్ తన క్రెడిట్ కార్డు గడువు ముగిసిందని, నా వద్ద ఎలాంటి బిల్లు బకాయి లేదని కార్డు కోసం అతని దరఖాస్తు తిరస్కరించబడింది. అక్కడ అతను దాదాపు రెండు దశాబ్దాలుగా ఉన్నారు. రెగ్యులర్ ఖాతా నిర్వహించాడు. ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫిర్యాదు దారుకు సేవలను అందించడంలో విఫలమైందని, క్రెడిట్ రేటింగ్ పరంగా ఫిర్యాదు దారుకు జరిగిన నష్టాన్ని ఇంకా ద్రవ్యపరంగా వినియోగదారు ఫోరమ్‌కు ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ కంపెనీ నాకు బిల్లును పంపింది. బిల్లు డిపాజిట్ చేయాలని పదే పదే వేధించారు. ఆ తర్వాత బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. అయితే ఉద్దేశపూర్వక ఎగవేతదారుల కోసం సిబిల్ సిస్టమ్‌లోని కస్టమర్‌ను కంపెనీ బ్లాక్‌లిస్ట్ చేసిందని ఫోరమ్ తన దర్యాప్తులో గుర్తించింది. దీని కారణంగా క్రెడిట్ కొలవలేదని కమిషన్ అభిప్రాయపడింది. కంపెనీకి వ్యతిరేకంగా శిక్షార్హమైన నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించాలని, అందువల్ల రెండు నెలల్లోగా కంపెనీకి 2 లక్షల రూపాయల మొత్తాన్ని పరిహారంగా చెల్లించడం ద్వారా ఫిర్యాదుదారుడికి పరిహారం ఇవ్వాలని, లేని పక్షంలో 3 లక్షల రూపాయల వరకు జరిమానా విధించాలని పేర్కొంది. ఏప్రిల్ 2016లో గడువు ముగిసేలోపు తన కార్డును రద్దుచేయమని, పునరుద్ధరించవద్దని కంపెనీని అభ్యర్థించామని, పరిహారం కోరుతూ ఒక కస్టమర్ చేసిన ఫిర్యాదుపై ఫోరమ్ మే 20న ఆర్డర్ ఇచ్చింది.

## గడువు ముగుస్తున్న పాన్-ఆధార్ లింక్!

న్యూఢిల్లీ, మే 28: కొన్ని ఆర్థిక సాధనాలు, గుర్తింపు పత్రాలకు సంబంధించి ఇచ్చిన గడువు జూన్ 30తో ముగిసిపోనుంది. ఇందులో పాన్ ఆధార్ లింక్ కూడా ఒకటి. ఇలాంటి ముఖ్యమైన వాటిని కుండా లింక్ చేసుకోవడమే బెట్టర్. ఒకవేళ లింక్ చేసుకోకపోతే, గడువు పొడిగించకపోతే, జూన్30 తర్వాత పాన్ పనిచేయదు. పాన్ పని చేయకపోతే పెట్టుబడి సాధనాలతో లింక్ తెగిపోతుందని అనుకోవాలి. బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ల పరంగా కూడా సమస్య ఎదురుకావచ్చు. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థలో సభ్యులైన వారు తమకు అధిక పింఛను కోరుకుంటే జూన్ 26వరకు ఆప్షన్ కరణ పత్రాలను అప్‌లోడ్ చేయడం ద్వారాతమ డెమోగ్రాఫిక్ సమాచారాన్ని తిరిగి చెల్లుబాటు అయ్యేలా చేసుకోవచ్చుని యుఐడిఎఐ సూచించింది. లాకర్ ఒప్పందాల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. కనుక లాకర్ వెంటనే పూర్తి చేసుకోవడం వల్ల తర్వాత కంగారు పడాల్సిన అవసరం ఏర్పడదు. పాన్‌ను ఆధార్‌తో అనుసంధానించుకోవడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. పాన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఆదాయ పన్ను శాఖ వెబ్‌సైట్‌కు వెళ్లి ఆధార్ నంబర్‌తో అనుసంధానించుకోవాలి. ఇప్పటికే పలు విడతలుగా ఈ గడువును పొడిగిస్తూ వచ్చారు. మరో విడత గడువు ఇస్తారన్నది ఇప్పుడే చెప్పలేం. గడువు కోసం చూడ



నమోదు చేసుకోవచ్చు. మే 3 వరకు ఉన్న గడువును పొడిగించారు. ఆధార్‌కార్డు దారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకునే అవకాశాన్నియుఐడిఎఐ ఆఫర్ చేస్తోంది. మార్చి 15 నుంచి జూన్ 14 వరకు ఈ అవకాశం కల్పించింది. ఆధార్‌లో చిరునామా మార్చుకోవాలంటే ఉచితంగా చేసుకోవచ్చు. మైఆధార్ పోర్టల్ నుంచి ఉచితంగా చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఆధార్ కేంద్రానికి వెళ్లి చేసుకుంటే రూ.50 ఫీజు చెల్లించాల్సిందే. గుర్తింపు ధృవీకరణ, చిరునామా ధృవీ కలిగిన ఖాతాదారులతో తిరిగి తాజా ఒప్పందాలు చేసుకోవాలని బ్యాంకులకు ఆదేశాలు వెళ్లాయి. 2023 డిసెంబరు 31నాటికి దశలవారీగా దీన్ని పూర్తి చేయాలని కోరింది. ముఖ్యంగా 50శాతం లాకర్ల ఒప్పందాలను జూన్ 30 నాటికి తాజాగా కుదుర్చుకోవాలని ఆదేశించింది. కనుక లాకర్ ఉన్న వారు కొత్త ఒప్పందంపై సంతకం చేయాల్సి ఉంటుంది.

## వాణిజ్యం

## ప్రజ్ ఇండస్ట్రీస్ షేర్లకు భారీ రిటర్నులు

ముంబై, మే 28: పెన్నీ స్టాక్స్ చాలా రిస్క్‌తో కూడుకున్నవి. అయితే కొన్ని సార్లు ఇవి లక్షలను లక్షలు, కోట్లుగా మార్చి ఇన్వెస్టర్ల తలరాతను మార్చేస్తుంటాయి. అదేవిధంగా ప్రజ్ ఇండస్ట్రీస్ షేరు కూడా ఒకప్పుడు కేవలం 20 పైసల ధర కలిగిన ఈ కంపెనీ స్టాక్ ప్రస్తుతం తన ఇన్వెస్టర్ల తలరాతలు మార్చి మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. దాదాపు 22యేళ్ల కిందట ఈ కంపెనీ స్టాక్ ధర 20 పైసలు మాత్రమే ఉన్నప్పటికీ ప్రస్తుతం దాని ధర రూ.386కి చేరుకుంది. జులై 14, 1995లో ఈ స్టాక్ ధర రూ.10.10 వద్ద ఉండగా, ఆ తర్వాత 2001 సెప్టెంబరు 17 నాటికి 20 పైసలకు తగ్గింది. తాజాగా మార్చి త్రైమాసికంలో బలమైన రాబడులను అందించడంతో స్టాక్ ధర 4.90 శాతానికిపైగా పెరిగింది. దీంతో స్టాక్ శుక్రవారం మార్కెట్లో తన ప్రయాణాన్ని రూ.374.40 వద్ద కొనసాగించింది. అక్టోబరు 11, 2022న స్టాక్ తన యేడాది గరిష్ట ధర రూ.461.60కి చేరింది. నాలుగోత్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.88.12 కోట్లుగా ఉంది. అలాగే కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.1003.98 కోట్లుగా నమోదైంది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు 2023 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.4.50 తుది డివిడెండ్ ప్రకటించింది. తాము స్థిరంగా ముందుకు సాగుతున్నామని, వాటాదారుల అంచనాలను అందుకోగలమని విశ్వసిస్తున్నట్లు ప్రజ్ ఇండస్ట్రీస్ సిఇఒ అండ్ ఎండి శిశిర్ జోషిపురా అన్నారు. వివిధ రకాల జీవ ఇంధనాల ఉత్పత్తి కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో కంపెనీ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ఎంవోయూ చేసుకున్నారు.




## కొత్త బిజినెస్‌లోకి రిలయన్స్

న్యూఢిల్లీ, మే 28: ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ గత కొన్ని త్రైమాసికాలుగా విస్తరణపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా అనేక కంపెనీల్లో వాటాల కొనుగోళ్లు, కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, సొంత బ్రాండ్ ఉత్పత్తులను దేశీయ మార్కెట్లోకి తీసుకొస్తోంది. ఈ క్రమంలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌కు చెందిన ఎఫ్‌ఎంసిజి విభాగం, దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ దేశంలోకి ప్రసిద్ధ కార్న్ చిప్స్ స్నాక్స్ అలన్స్ బగ్ల్స్‌ను తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ స్నాక్స్ ఇప్పటికే యుకే, మిడిల్ ఈస్ట్ దేశాల్లో మంచి ఆదరణ కలిగి ఉంది. తాజా నిర్ణయంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ విదేశీ స్నాక్స్ విభాగంలోకి ప్రవేశిస్తోంది. అలన్స్ బగ్ల్స్ బ్రాండ్ మార్కెట్లో 50యేళ్లకుపైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. జనరల్ మిల్స్ యాజమాన్యంలో పోర్ట్‌ఫోలియోలో ఈ కంపెనీతో పాటు పిల్స్‌బరీ, బెట్టీ క్రోకర్, నేచర్ వ్యాలీ, హాగెన్-డాజ్, చీరియోస్, ఓల్డ్ పాల్ పాసో, అన్నీస్, వాంచై ఫెర్రీ వంటి మరిన్ని ప్రముఖ బ్రాండ్లు ఉన్నాయి. ఆకాంక్షగల భారతీయులు ప్రీమియం ఆఫర్‌లను రుచి చూడాలని, ఆస్వాదించాలని కోరుకుంటున్నట్లు రిలయన్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. తమ ఎఫ్‌ఎమ్‌సిజి పాదముద్రను విస్తరించాలని అంబానీ కంపెనీ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. భారత వినియోగదారుల కోసం ఈ చిప్స్ కేవలం రూ.10 ప్యాకేజీ నుంచి అందుబాటులో ఉంటాయని కంపెనీ వెల్లడించింది. ఒరిజినల్, టొమాటో అండ్ చీజ్ వంటి ఫ్లేవర్స్ అందుబాటులో ఉంటాయని తెలిపింది. జనరల్ మిల్స్ భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్లలో ఒకటైన బగ్ల్స్‌ను కలిగి ఉన్నందుకు థ్రిల్‌గా ఉందని ఫైనాన్స్ డైరెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ చిప్‌ల విడుదల ముందుగా కేరళ నుంచి మొదలై క్రమంగా దేశమంతటా విస్తరించనుంది.





## ఇకపై అన్ని అవసరాలకూ ఒకే బీమా!

ముంబై, మే 28: దేశంలో ఇన్సూరెన్స్ వ్యాపారం ఇప్పుడిప్పుడే వేగంగా ముందుకెళుతోంది. అయితే ఒక్కో అవసరానికి ప్రత్యేకంగా పాలసీలను తీసుకోవాల్సి ఉంది. కానీ త్వరలో వీటికి చెక్‌పడే అవకాశం కనిపిస్తోంది. ఆల్ ఇన్ వన్ పాలసీని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో ఇన్సూరెన్స్‌వ్యాప్తి చాలా పేలవంగా ఉంది. అయితే దీన్ని విస్తృతం చేసేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలపర్‌మెంట్ ఆథారిటీ పౌరులకు బహుళ ప్రమాదాల నుంచి రక్షణ కల్పించడానికి కొత్త సరసమైన ఉత్పత్తిని రూపొందిస్తోంది. ఈ ప్రణాళికలు ఫలవంతమైన దేశవ్యాప్తంగా ఉన్న కుటుంబాలు హెల్త్, లైఫ్, ప్రాపర్టీ, యాక్సిడెంట్స్ కవరేజ్ వంటి అవసరాలను కవర్ చేసే సరసమైన ఒకే పాలసీని పొందుతారు. పైగా పాలసీ క్లెయిమ్‌లను గంటల వ్యవధిలోనే పరిష్కరించవచ్చు. గ్రామ స్థాయికి బీమాను అందుబాటులోకి తీసుకెళ్లాలని దృష్టిపెట్టింది. ఈ రంగం ద్వారా రానున్న కాలంలో ఉద్యోగాల సంఖ్య 1.2 కోట్లకు చేరవచ్చుని అంచనా వేస్తున్నారు. ఇందుకోసం కొత్త బీమా సుగమ్ ప్లాట్‌ఫారమ్ బీమా సంస్థలు, పంపిణీదారులను ఒక ప్లాట్‌ఫారమ్‌లో ఏకీకృతం చేస్తుంది. ఇది కస్టమర్‌ల కోసం ఒక స్టాప్ షాప్‌గా చేస్తుంది. రెగ్యులేటర్ ఏకకాలంలో సాధ్యమయ్యే లించ్‌పిన్ ఉత్పత్తి బీమా విస్తార్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇది ప్రాణం, ఆరోగ్యం, ఆస్తి, ప్రాణనష్టం లేదా ప్రమాదాల కోసం ఒక బండిల్ రిస్క్ కవర్ అందిస్తోంది. నష్టాన్ని అంచనా వేయడానికి సర్వేయర్ అవసరం లేని పారామెట్రిక్ ట్రిగ్గర్‌లు ఉండేలా మేము దీన్ని ఒక పద్ధతిలో రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2047 నాటికి అందరికీ బీమా సదుపాయం కల్పించే లక్ష్యాన్ని చేరుకోవడానికి, రాష్ట్రస్థాయి బీమా కమిటీలను ఏర్పాటు చేయాలని, జిల్లా స్థాయి ప్రణాళికలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలను కలుపుకోవాలని ఐఆర్‌డిఎ చూస్తోంది.

## బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేట్ల పెంపు

న్యూఢిల్లీ, మే 28: ప్రభుత్వరంగ బ్యాంకు ఆఫ్ ఇండియా యేడాది కాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై రేట్లను పెంచింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లు చేసే రిటైల్ ఇన్వెస్టర్లకు యేడాది కాల డిపాజిట్‌పై 7శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇది ఇంతకుముందు 6శాతం ఉండేది. అంటే 100 బేసిస్ పాయింట్లను బ్యాంకు ఆఫ్ ఇండియా పెంచింది. అదే 60 యేళ్లు నిండిన వృద్ధులకు యేడాది కల ఎఫ్‌డిపై 7.50శాతం, 80యేళ్లు నిండిన వారికి 7.65శాతం ఇస్తున్నట్లు బ్యాంకు ప్రకటించింది. తాజా రేట్ల సవరణ తర్వాత ఏడు రోజుల నుంచి పదేళ్ల కాలం వరకు డిపాజిట్లపై రేట్లు 3-7శాతం మధ్య ఉన్నాయి. కొత్త వడ్డీరేట్లు దేశీయ, ఎన్‌ఆర్‌ఒ, ఎన్‌ఆర్‌ఇ డిపాజిట్లకు వర్తిస్తాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.